నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 112

శుక్రవారం | 16 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : పాడ్యమి తె.3.14, ధనిష్ఠ ఉ.9.27, వర్జ్యం సా.4.59 నుంచి 6.40 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.46 గం; సూర్యాస్తమయం: సా. 6.14 గం.

నోటిఫై తరువాతే నీటి కేటాయింపు

కొత్త మెలిక పెట్టిన కృష్ణా, గోదావరి బోర్డు

- నోటిఫై తరువాతే నీటి కేటాయింపులు
- కృష్ణా, గోదావరి బోర్డు సమీక్షలో కొత్త మెలిక
- ఎఫ్.ఆర్.బి.ఎం. పరిధిలోకి రాకుండా నిధులు
- దేవాదులకు 450 కోట్లు, బీమాకు 35 కోట్లు విడుదల చేయాలి
- పట్టిసీమలో తెలంగాణ హక్కు 45 టి.ఎం.సి.లు
- బ్రిజేష్ ట్రిబ్యునల్ తుది తీర్పు తరువాత కృష్ణా బోర్డు పరిధి ఖరారు
- కాళేశ్వరానికి త్వరలో గడ్కరీ, హర్షవర్ధన్
- అసంపూర్తిగా ముగిసిన జల వనరుల సమావేశం
- మరోసారి సమావేశం కావాలని నిర్ణయం
- పాల్గొన్న తెలుగు రాష్ట్రాల మంత్రులు దేవినేని, హరీష్ రావు
- గోదావరి, కృష్ణా నీటి లభ్యతపై చర్చలు సాగించిన తెలుగు మంత్రులు



కృష్ణా, గోదావరి నదీ పర్యవేక్షణ బోర్డు సమీక్ష ఢిల్లీలో ముగిసింది. కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యు.పి.సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, హరీశ్‌రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండు బోర్డుల పరిధిని నోటిఫై చేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. నోటిఫై చేసేందుకు నదీ పర్యవేక్షణ బోర్డు సుముఖత వ్యక్తంచేసింది. నోటిఫై చేసేందుకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించగా తెలంగాణ విముఖత వ్యక్తంచేసింది. తొలుత నీటి కేటాయింపులు జరిపిన తర్వాత నోటిఫై చేయాలని తెలంగాణ మెలిక పెట్టింది.



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బోర్డు పరిధిని నోటిఫై చేయాలని తాము ఎప్పటి నుంచో కోరుతున్నామని ఏపీ మంత్రి దేవినేని తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విభజనచట్టంలో పేర్కొన్న ప్రకారమే తాము బోర్డు పరిధిని నోటిఫై చేయాలని కోరామన్నారు. త్వరలో అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి పిలవాలని ఆలోచిస్తున్నారని అన్నారు. బోర్డు పరిధి నోటిఫై చేస్తే ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉంటుందని, ఆయకట్టులోని చివరి ఎకరానికి సైతం నీళ్లు అందుతాయన్నారు. విభజన చట్టంలో చెప్పిన అంశాన్ని అమలు చేయాలని వాదించామన్నారు. కొత్త డీపీఆర్‌లను కేఆర్ఎంబీ, జీఆర్ ఎంబీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని దేవినేని స్పష్టంచేశారు. డిసెంబర్ నాటికి ఎనిమిది ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.

ట్రిబ్యునల్ అవార్డు తరువాతనే హరీష్‌రావు

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు తర్వాతనే కే.ఆర్.ఎం.బీ పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకురావాలని టి.ఎస్. ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు కోరారు. అప్పుడే రాష్ట్రాలకు కేటాయించిన నీటిని విజయవంతంగా వినియోగించుకోవచ్చునని ఆయన మిగతా 6లో

నేపాల్ కొత్త ప్రధానిగా కేపీ ఓలి



- రాజీనామా చేసిన దూబా
- షేర్ బహదూర్ స్థానంలో ఖడ్గ ప్రసాద్ ఓలి
- బలప్రదర్శన కోసం అధ్యక్షుడి వద్దకు కూటమి

వివరాలు 6లో

దక్షిణాఫ్రికా అధ్యక్షుడి రాజీనామా



- రాజీనామా చేసిన జాకబ్
- సొంతపార్టీ నుంచే డిమాండ్
- పెడచెవిన పెట్టడంతో అభిశంసన ద్వారా తొలగించేందుకు నిర్ణయం
- దిగివచ్చిన జాకోబ్

వివరాలు 6లో

నీరవ్ మోడీ దెబ్బకు ఆవిరైన రూ. 7 వేల కోట్లు



- భారీగా నష్టపోయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఈక్విటీ
- నీరవ్ మోడీపై ప్రియాంక చోప్రా దావా
- ఇండియాలో కనిపించని నీరవ్

వివరాలు 5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అమెరికాలో దారుణాతి దారుణం

తోటి విద్యార్థులపై తుపాకీతో కాల్పులు

- కాల్పుల్లో 17 మంది విద్యార్థుల మృతి
- తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నందుకు రెచ్చిపోయిన పూర్వ విద్యార్థి
- స్కూల్‌కు చేరుకుని విచక్షణ రహితంగా కాల్పులు
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఫ్లోరిడా : అమెరికాలో మరో మారు తుపాకి రెచ్చిపోయింది. విచక్షణరహితంగా గర్జించింది. ఫలితంగా అభంశుభం తెలియని విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. ఫ్లోరిడా పార్క్‌ల్యాండ్‌లోని స్కూల్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడాన్ని జీర్ణించుకోలేని పూర్వ విద్యార్థి నికోలస్ క్రజ్ (19) ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తుపాకితో స్కూల్‌కు చేరుకున్న క్రజ్ విచక్షణరహితంగా కాల్పులు జరిపాడు. ఏమి జరుగుతోందో తెలిసే లోపే 17 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మరి 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో విద్యార్థులు భయంతో పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎదురు కాల్పులు ప్రారంభించి క్రజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. 19ఏళ్లు.. పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన ప్రాయం.. స్నేహితులతో సరదాగా ఆడిపాడే వయసు.. కానీ అతడు అలా చేయలేదు. పుస్తకాలు వదిలి తుపాకీ పట్టుకున్నాడు. తోటి స్నేహితులనే అతి దారుణంగా చంపేశాడు. అమెరికాలోని ఫ్లోరిడా పాఠశాలలో చోటుచేసుకున్న భీకర కాల్పుల వెనుక ఉన్నది అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థి అని తెలియగానే యావత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది. క్రమశిక్షణగా ఉండటం లేదని స్కూల్ నుంచి సస్పెండ్ చేయడంతోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిసి అందరూ షాక్‌కు గురవుతున్నారు. అమెరికాలో తుపాకీ సంస్కృతి ఎంతటి తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందో మరోసారి తేటతెల్లం చేసింది. ఫ్లోరిడాలోని పార్క్‌ల్యాండ్‌లో గల మర్జోరీ స్టోన్‌మన్ డగ్లస్ స్కూల్‌లో భీకర కాల్పులు చోటుచేసుకున్నాయి. అదే పాఠశాలలో మిగతా 6లో

పోరాటానికి సిద్ధంకండి

- పార్టీ కేడర్‌కు సంకేతాలు పంపండి
- వైసీపీ కుయుక్తులను ఎండగట్టాలి
- మనది క్రమశిక్షణ కలిగిన పార్టీ
- నేతలు ఎవరిపైనా నోరు జారకూడదు
- 29 సార్లు ఢిల్లీకి వెళ్లినా అన్యాయమే చేశారు
- పవన్ జేఏసీతో ఎలాంటి ఇబ్బందీ లేదు
- రాష్ట్రానికి మేలు జరగాలన్నదే ఆయన కోరిక
- టీడీపీ సమన్వయ సమావేశంలో చంద్రబాబు

కేంద్రంపై పోరాటానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏపీకి అన్యాయం జరిగితే కేంద్రంపై దశలవారీగా పోరాటం చేయడం మినహా మరో మార్గం లేదని గురువారం సమన్వయ కమిటీ భేటీలో చంద్రబాబు స్పష్టం చేశారు. కేడర్‌కు కూడా దీనిపై సంకేతాలు పంపాలని, నాయకులకు కూడా ఈ విషయంలో స్పష్టత ఉండాలని సీఎం సూచించారు. వచ్చే ఎన్నికల తర్వాత మద్దతు ఇచ్చేలా బీజేపీ, వైసీపీ మధ్య ఒప్పందం కుదిరినట్లు ఆంగ్ల పత్రికలో వచ్చిన వర్తను చంద్రబాబు సమావేశంలో చదివి వినిపించారు. వైసీపీ ఎత్తుగడలను తిప్పి కొట్టాలని పార్టీ నేతలకు ఆయన స్పష్టం చేశారు.



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : హైకోర్టు విభజనపై స్పష్టంగా ఉన్నామని, భవనాలు కూడా చూపించామని బాబు వివరించారు. రాష్ట్ర హక్కులు, ఆత్మగౌరవం కోసం రాజీపడేది లేదని స్పష్టం చేశారు. న్యాయం కోసం ఎందాకైనా వెళదామని అన్నారు. ఇకపై రోజూ పార్టీకి కొంత సమయం కేటాయిస్తానని, త్వరలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాల మాదిరిగానే ఏపీకి కేటాయింపులు జరిపారు తప్ప ప్రత్యేకంగా చేసిందేమీ లేదని సీఎం స్పష్టం చేశారు. 29సార్లు ఢిల్లీ వెళ్లినా బడ్జెట్లో మనకు మళ్లీ అన్యాయం చేశారని, హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగించాల్సిందేనని తేల్చి చెప్పారు. తెలుగుదేశం క్రమశిక్షణ కలిగిన పార్టీ అని గుర్తు చేసిన చంద్రబాబు అనవసరంగా ఎప్పుడూ ఒకరిని నిందించబోమన్నారు. అందుబాటులో ఉన్న పార్టీ నేతలు, మంత్రులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబుఏ మాట్లాడుతూ నోట్ల రద్దు, ఇతర్రతా సమస్యలు తలెత్తినపుడు కేంద్రానికి అండగా నిలిచామన్నారు. రాష్ట్ర విభజన వల్ల చాలా నష్టపోయామని, అందుకు తగ్గ న్యాయం జరగాల్సిందేనన్నారు. పార్లమెంట్ సమావేశంలో పార్టీ ఎంపీలు బాగా పనిచేసి ఏపీ సమస్యను మిగతా 6లో

హైదరాబాద్‌లో ఇరాన్ అధ్యక్షుడు రౌహాని



- స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ
- నేడు చార్మినార్, మక్కామసీద్ సందర్శన

6లో

భూ రికార్డుల డిజిటలైజేషన్

- టాంపరింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు
- రైతులకు తక్కువ సమయంలో టైటిల్ ఇన్సూరెన్స్
- ఏపీలో ఫస్ట్ అమెరికా కంపెనీ ఏర్పాటుకు ఆహ్వానం
- ఐటి, పంచాయతీ రాజ్ మంత్రి నారా లోకేష్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ల్యాండ్ రికార్డ్స్ అన్నీ డిజిటలైజ్ చేస్తున్నామని, టాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ల్యాండ్ రికార్టులు అన్నీ బ్లాక్ చైన్ టెక్నాలజీ వేదిక పైకి తీసుకువస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఫస్ట్ అమెరికా (ఇండియా) వైస్ ప్రెసిడెంట్ రఘు, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌తో గురువారం వెలగపూడి సచివాలయంలో భేటీ అయ్యారు. టైటిల్, ఇన్సూరెన్స్ సర్వీసెస్, మోర్టేజ్ హోమ్ వారంటీ సర్వీసెస్ అందిస్తున్న ఫస్ట్ ఫస్ట్ అమెరికన్ కంపెనీ అందిస్తోంది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ దీని వలన రైతులు తక్కువ సమయంలో టైటిల్ ఇన్సూరెన్స్, రుణాలు పొందే అవకాశం వచ్చిందని, ప్రజలకు ఇంటర్నెట్ సదుపాయం ప్రాథమిక హక్కుగా మారబోతుందన్నారు. ఫైబర్‌గ్రిడ్ ఏర్పాటు చేశామని, 149 రూపాయిలకే వైఫై, ఇంటర్నెట్, టెలివిజన్ అందిస్తున్నామని, సర్టిఫికెట్ లెస్ గవర్నమెంట్ తీసుకువస్తున్నామన్నారు. ల్యాండ్ రికార్డులు డిజిటలైజేషన్ చేయడం ద్వారా 20 శాతం వృద్ధి సాధించే అవకాశాలు ఉంటాయన్నారు. ఫైబర్ గ్రిడ్‌ను వినియోగించుకుని గ్రామాల్లో యువతీ యువకులు వారి ఇంటి నుండే పని చేసుకునేలా ఒక మోడల్ అభివృద్ధి చేయాలని, దీని వల్ల మీకు ఆపరేషన్ ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ వారిని ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో కలిసి పనిచేస్తామని, ఫైబర్ గ్రిడ్ ని ఉపయోగించుకుని వర్క్ ఫ్రమ్ హోమ్ పైలెట్ ప్రాజెక్ట్ కొన్ని గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. దీని వల్ల గ్రామాల్లో మహిళలు, యువత ఇంటి నుండే పనిచేసుకుని ఆదాయం పొందవచ్చున్నారు. ఎపిటిఎస్‌తో భాగస్వామ్యం అయ్యి గన్నవరంలో చేపట్టిన ల్యాండ్ రికార్డుల డిజిటలైజేషన్ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. త్వరలోనే విజయవాడలో కంపెనీ ఏర్పాటు చేసి కార్యకలాపాలు విస్తరిస్తామన్నారు.

అంతా ఇంతే!



ఈ పరిస్థితిలో చేస్తే ప్రజలు నమ్మరేమో సార్.

హోదా కోసమే రాజీనామా

- టీడీపీ తమతో కలిసి రావాలి
- ప్రత్యేక ప్యాకేజీని పక్కనపెట్టాలి
- ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం
- 2024 నాటికి మద్యం అమ్మకాలు నిషేధం
- సీఎం యోజకవర్గంలో మహిళ బట్టలూడదీశారు
- మహిళా ఎమ్మార్వోపై దాడి చేసిన ఎమ్మెల్యేపై చర్యలేవి
- మహిళలకు రక్షణ లేకుండా పోయింది
- మహిళలపై దాడులను ప్రోత్సహిస్తున్న టీడీపీ
- ప్రజా సంకల్ప యాత్రలో మహిళల ముఖాముఖిలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించేందుకు తెదేపా తమతో కలిసి రావాలని ప్రతిపక్షనేత జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్యాకేజీని పక్కనబెట్టి పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా నెల్లూరు జిల్లాలో ప్రజలతో ఏర్పాటుచేసిన మిగతా 6లో

ఎన్ని సమస్యలు ఎదురైనా పోలవరం పూర్తిచేస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రతినిధి : ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి తీరుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. పోలవరంపై సుప్రీంకోర్టులో ఒడిశా దాఖలు చేసిన పిటిషన్‌పై పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో చంద్రబాబు స్పందించారు. దీనిపై మీడియాలో వచ్చిన తాజా వార్తలను నేతలకు చదివి వినిపించారు. పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడని, ఎన్ని సమస్యలు ఎదురైనా పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. తాజా సమస్యను పూర్తిగా అధ్యయనం చేసి తగు రీతిలో పరిష్కరించు కుందామని అన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం సకాలంలో పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత కేంద్రంపైనా ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

కాపు రిజర్వేషన్లపై కేంద్రాన్ని ఒప్పిస్తాం: కాపు రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ప్రస్తావించారు. కాపు రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రాన్ని ఒప్పిస్తా మన్నారు. కేంద్రం అనుమానాలకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివరణ ఇస్తారని స్పష్టం చేశారు. షెడ్యూల్-9లో కాపు రిజర్వేషన్ల బిల్లును పొందుపరచాలని సీఎం కోరారు.

జేఎఫ్‌సీ ఏర్పాటుపై చర్చించడానికి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ ను ఎందుకు పిలిచారు?

హైదరాబాద్,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం అందించిన సాయంపై సంయుక్త నిజ నిర్ధారణ కమిటీ వేసి నివేదిక రూపొందించి, అనంతరం పోరాటం చేస్తామని సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై టీడీపీ నేత వర్ల రామయ్య స్పందించి విమర్శలు చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ జేఎఫ్‌సీ ఏర్పాటుపై చర్చించడానికి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ పార్టీని పిలిచిన అంశాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు.


దేశంలో అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణ

- దేశంలోనే జీడీపీలో మొదటి స్థానంలో
- తెలంగాణ ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అత్యంత తక్కువ వయస్సున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో మాత్రం దేశంలోనే అత్యంత వేగంగా ముందుకెళ్తోందని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. 16.5 జీడీపీతో దేశంలో రికార్డు స్థాయిలో పరుగులెత్తుతోందన్నారు. మధ్యప్రదేశ్ లోని అమర్ కాంతక్ లో ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్శిటీని సందర్శించిన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గొప్ప హ్యాపెనింగ్ సిటీగా పేరొందిందని కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక విధానం టిఎస్ఐపాస్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తున్నారని చెప్పారు. పెద్ద, పెద్ద కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, చేపడుతున్న కార్యక్రమాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందన్నారు. అదేవిధంగా సంక్షేమంలో కూడా తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. దాదాపు 40వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. అత్యంత వినూత్నమైన పథకాలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, టి.హబ్ వంటివి దేశవ్యాప్తంగా చర్చానీయాంశ అంశాలుగా అందరి మన్ననలు పొందుతుందన్నారు. నీతిఆయోగ్ కూడా తెలంగాణ చేపడుతున్న పథకాలు మిగిలిన రాష్ట్రాలు ఆచరిస్తే మంచిదని సూచించే విధంగా ఉన్నాయన్నారు. విద్యారంగంలో కూడా విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొస్తున్నామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచిత విద్యతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు దేశంలో ఎక్కడా లేనన్ని గురుకులాలు తెలంగాణలో ఏర్పాటు చేశామన్నారు. గత మూడేళ్లలో 540 గురుకులాలు ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ యేనని ఆయన తెలిపారు. అదేవిధంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, కాలేజీలను కూడా పూర్తి స్థాయిలో పటిష్టం చేశామన్నారు. ఇంజనీరింగ్ విద్యలో నిబంధనలు కఠినతరం చేయడంతో నాణ్యత పెంపొందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. యూనివర్శిటీలను బలోపేతం చేసేందుకు 1551 పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం కేసిఆర్ అనుమతినిచ్చారని, త్వరలోనే పోస్టులు భర్తీ అవుతాయన్నారు. అదేవిధంగా 420 కోట్ల రూపాయలను యూనివర్శిటీలలో మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేశారన్నారు. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న ట్రైబల్ యూనివర్శిటీని కూడా అత్యంత అధునాతన వసతలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పాలన్న ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్శిటీ సహకారం కూడా తమకు కావాలని ఆయన కోరారు. గత పదేళ్లలో ఈ యూనివర్శిటీని చాలా గొప్పగా తీర్చిదిద్దారని, ఇక్కడి వనరులను ఉపయోగించుకుని విద్యార్థులు గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు. తెలంగాణ ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటులో అభివృద్ధిలో సహకరించాలని, అధికారులను కడియం కోరారు. ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ టీ.వి కట్టిమణి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీ సీతారాం నాయక్‌లకు సాధరంగా ఆహ్వానించి, యూనివర్శిటీలో కల్పించిన వసతులన్నింటిని వివరించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీ సీతారాం నాయక్ యూనివర్శిటీ సిబ్బంది, విద్యార్థులతో అక్కడి విద్య, వసతులపై చర్చించారు.

టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో టీఆర్ఎస్ 34 మాసాల పాలనలో అప్పులు రెట్టింపు అయ్యాయని కాంగ్రెస్ శాసనసభా పక్ష ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే మార్చి వరకు అప్పు రూ.2 లక్షల కోట్లకు చేరుతుందని జోస్యం చెప్పారు. ఆంధ్ర గుత్తేదార్ల కొమ్ముకాస్తూ మిషన్ భగీరథ పేరుతో రూ.45 వేల కోట్ల అప్పు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలోని ఒక్కొక్కరిపై రూ.20 వేలు వెచ్చిస్తున్నారని, మూడు వేల రూపాయలు ఖర్చు చేస్తే ప్రతి గ్రామానికి ప్యూరిఫైడ్ వాటర్ ఇవ్వవచ్చునని వివరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సాగు, తాగు నీటి కష్టాలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని ధ్వజమెత్తారు. నీటి సమస్య పరిష్కారానికి వెంటనే ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి నీటితో చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

సీఎం చిత్తశుద్ధిపై సందేహం వస్తోంది

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం



తూర్పుగోదావరి,సూర్యబ్యూరో: ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడికి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గురువారం లేఖ రాశారు. లేఖ సారాంశం పత్రికలలో వస్తున్న కథనాలతో కాపు రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు నాయుడి చిత్తశుద్ధిపై సందేహం వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. కాపు రిజర్వేషన్లను గవర్నర్ సంతకంతో రాష్ట్ర పరిధిలో అమలు చేయవచ్చని న్యాయకోవిదులు చెబుతున్నారని, అయితే తమరు రాష్ట్ర పరిధిలో అమలు చేయకుండా రాష్ట్రపతి అనుమతికి పంపించడంతో మీ(చంద్రబాబు) చిత్తశుద్ధిని, నిబద్ధతను అనుమానించే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలను నివృత్తి చేయాల్సిన పూర్తి బాధ్యత చంద్రబాబుదేనన్నారు. కాపు జాతిని మోసపుచ్చి మరింత నష్టపెట్టే చర్యలు చేపట్టవద్దని సీఎంను కోరారు. తమరు ప్రకటించిన రిజర్వేషన్లు తక్షణం అమలు చేయకుండా మమ్మల్ని మోసపుచ్చాలని చూస్తే తాము కూడా అదే విధంగా మోసం చేయడానికి వెనకాడమని హెచ్చరించారు.

జాతీయ రహదారుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: జాతీయ రహదారుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పనులల్లో జాప్యం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గురువారం ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయం లో జరిగిన సమీక్షా సమావేశంలో ఇ-ఇన్-సి అధికారి గణపతి రెడ్డితో పాటు ఇతర రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జాతీయ రహదారుల పనులు, ఇతర భవనముల నిర్మాణాల పనులన్నింటిని ఒక్కొక్క దానిని వివరం గా సమీక్షించారు. ప్రతిపాదించిన జాతీయ రహదారుల అభివృధి పనులకు సవివరణాత్మక ప్రాజెక్టు రిపోర్టులు తయారీ, ప్రస్తుతం నిర్మాణం లో ఉన్న జాతీయ రహదారుల ప్రస్తుత స్తితి, ఇప్పటి వరకు అయిన పురోగతి, ఆలస్యానికి కారణాలను మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు. సవివరణాత్మక ప్రాజెక్టు రిపోర్టులు తయారీ నెపంతో విలువైన పని కాలాన్ని కోల్పోతున్నందుకు తుమ్మల అసహనం చెందారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేంద్రం నుండి సాధించుకున్న రోడ్లు జాతీయ రహదారుల ప్రాధికర సంస్థ ద్వారా చేపట్టిన పనులను ఆయన సమీక్షించారు. అలాగే భూసేకరణ అడ్డంకులను అధిగమించేందుకు తగిన సూచనలను చేశారు.

ఉద్యమాల వల్లే ప్రభుత్వాల్లో కదలిక

- రాజకీయాల్లో ఏదో కొత్త మార్పు కనిపిస్తోంది
- సమరశీల పోరాటాలతో కొత్త రాజకీయాలకు నాంది
- ప్రైవేటు రుణాల నుంచి రైతులు విముక్తి కావాలి
- వర్తకులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ రాజకీయ జెఎసి చైర్మన్ ఆచార్య కోదండరాం



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : జాతీయ స్థాయిలో రైతాంగం ఉద్యమాల ఫలితంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం వస్తోందని తెలంగాణ రాజకీయ ఐకాస చైర్మన్ ఆచార్య కోదండరాం అన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత పార్లమెంట్‌లో వ్యవసాయ రంగం సమస్యలు, బడ్జెట్‌లో కేటాయింపులు, ఇతర అంశాల ప్రస్తావన రావడం శుభపరిణామమన్నారు. రాజకీయాలు అంటే కేవలం ఎన్నికలే కాదని, సేవాభావమే అనే భావనను పాలకుల్లో తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని తార్నాకలో అఖిల భారత రైతాంగ పోరాట సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కిసాన్ ముక్తి పేరిట రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య అభియాన్ వ్యవస్థాపకులు యోగేంద్ర యాదవ్, అఖిల భారత రైతాంగ పోరాట సమన్వయ కమిటీ నేత డాక్టర్ సునీలం, అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ విస్సా కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమరశీర పోరాటాల ద్వారా కొత్త రాజకీయాలకు నాంది పలకాలని, తాజా పరిణమాలు పరిశీలిస్తుంటే ఏదో ఒక కొత్త మార్పు జరగబోతుందని కోదండరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కీలక వ్యవసాయ రంగంలో ఆర్థిక, పర్యావరణ, అస్థిత్వ సంక్షోభం నెలకొందని యోగేంద్ర యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సహకార, ప్రైవేటు రుణాల నుంచి రైతాంగాన్ని విముక్తుల్ని చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో రైతుల నుంచి వ్యవసాయోత్పత్తులు కనీస మద్ధతు ధరలకు ఒక్క పైసా తక్కువకు కొనుగోలు చేసినా చట్టవిరుద్ధంగా పరిగణించి వర్తకులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మిషన్ కాకతీయ నాలుగవ దశలో 13 జీఓల విడుదల

- రూ.32.13 కోట్లతో 111చెరువులకు పరిపాలన అనుమతుల జారీ
- టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి హరీష్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పరిపాలనా అనుమతులు వచ్చిన చెరువు పనులకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలను మంత్రి హరీష్ రావు ఇంజనీర్లకు ఆదేశించినారు. గురువారం మిషన్ కాకతీయ నాల్గవ దశలో మొత్తం 13 జి ఓ లు జారీ అయినాయి. ఆదిలాబాద్ , నిర్మల్ , నిజామాబాద్ , వరంగల్ అర్బన్ , రూరల్ , భూపాలపల్లి , జనగామ సిద్దిపేట, భద్రాద్రి కోతగూడెం జిల్లాలకు సంబందించిన 111 చెరువులకు 32.13 కోట్లకు పరిపాలనా అనుమతులు జారి అయినాయి. ఇప్పటిదాకా మిషన్ కాకతీయ నాల్గవ దశలో 31 జిల్లాల్లో మొత్తం 3020 చేరుల పునరుద్దరణకు పరిపాలనా అనుమతులు ప్రభుత్వం జారీ చేసింది. వీటిల్లో 2695 చెరువుల పునరుద్ధరణకు టెండర్లు పిలవడం జరిగింది. 1569 చెరువు పనులకు కాంట్రాక్టర్ల తో అగ్రిమెంట్లు కుదుర్చుకొని పనులు ప్రారంభించినట్లు మినార్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు కుమార్, శ్యాం సుందర్ లు తెలిపినారు. నాల్గవ దశలో మొత్తం 6000 చెరువులను పునరుద్దరించాలని లక్ష్యం. వీటి ద్వారా సుమారు 4 లక్షల ఎకరాలను స్తిరీకరించాలని లక్ష్యం. వీటితో పాటు 147 పనులకు కూడా ప్రభుత్వం 2890 లక్షలకు పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఇవి కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులు కనుక వీటికి కూడా వెంటనే టెండరు పిలిచి పనులు ప్రారంభించాలని మంత్రి మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనేర్లను కోరారు.

ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో అసహనం

- తొలిసారి ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకత అధికం
- జాబితాలో 20 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు
- రిజర్వ్‌డ్ స్థానాల్లోని కొంతమంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి
- ప్రజావ్యతిరేకత ఎదుర్కొనే వారికి ప్రత్యామ్నాయం తప్పదా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రధానంగా తొలిసారిగా గెల్చిన ఎమ్మెల్యేల వ్యవహారశైలి పట్ల తరుచూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలోను, అధికారుల పట్ల వ్యవహరిస్తున్నతీరు ఏమా త్రం సరిగ్గా ఉండడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతిపక్ష ఎమ్మెల్యేలతో పోలిస్తే అధికారపార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపట్ల ప్రజలు తీవ్ర అసహనంగా ఉన్నారని అధికారపార్టీ నాయకత్వం గుర్తించింది. అధికారపార్టీ నాయకత్వ అంచనాల ప్రకారమే ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెరపకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నవారిలో దాదాపు 20 మంది వరకు ఎమ్మెల్యేల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల అధికారపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక సర్వే ప్రకారం మెజారిటీ నియోజకవర్గాల్లో పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నా, కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఎమ్మెల్యేల విషయానికి వచ్చే సరికి ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని రానున్నా ఎన్నికల్లో అభ్యర్ధులను మార్చాలని అధికారపార్టీ భావిస్తోంది. అలాగే వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలతోపాటు కొన్ని ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేల పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉన్నా విషయాన్ని గుర్తించిన గులాబీదళపతి, ఇప్పటికే ప్రత్యామ్నాయాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. దక్షిణ తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో కొన్ని జనరల్ స్థానాల నుంచి ప్రాతినిధ్య వహిస్తున్న ఎమ్మెల్యేల వైఖరి పట్ల స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుండడంతో, రానున్నా ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాడమా?, లేకపోతే సిట్టింగ్‌లు ఎన్నికల నాటి వరకు తన వైఖరిని మార్చుకునేందుకు అవకాశం కల్పించడమా? అన్నదానిపై పార్టీ సీనియర్లతో సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లందరికీ టిక్కెట్లు లభిస్తాయని గులాబీ దళపతి ఎంతగా హామీ ఇస్తున్నా కొన్ని నియోజకవర్గాల్లో మార్పులు తప్పనిసరిని పార్టీ వర్గాలంటున్నాయి. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ 63 సీట్లు గెల్చుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది. ఎన్నికల అనంతరం వివిధ పార్టీల నుంచి 25 మంది ఎమ్మెల్యేలు అధికారపార్టీలో చేరి గులాబీ కండువాలు భుజాన కప్పుకున్నారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య ప్రస్తుతానికి 88కి చేరుకుంది. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలున్నప్పటికీ, ఆయా నియోజకవరాలపై ఆశలు పెట్టుకుని వివిధ పార్టీల నుంచి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు అధికారపార్టీలో చేరారు. దీంతో సిటింగ్ ఎమ్మెల్యే ఉన్న స్థానాలకు సైతం విపరీతంగా పోటీ పెరగడంతో, రానున్నా ఎన్నికల్లో గెలుపు గుర్రాలనే బరిలోకి దించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. ఒక్కో స్థానం నుంచి సగటున నలుగురు, ఐదుగురు నేతలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశిస్తుండడంతో, ఏమాత్రం ప్రజావ్యతిరేకత ఎదుర్కొంటున్న టికెట్ దక్కే అవకాశాలెంతమాత్రం లేవని అధికారపార్టీ నేతలంటున్నారు.

వామపక్ష నేతలకు పవన్ కల్యాణ్ ఫోన్



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : విభజన హామీల సాధన విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. ఇప్పటికే లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు మేధావులు, విశ్లేషకుల అభిప్రాయాలు సేకరిస్తూ వారితో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్న పవన్ తాజాగా సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, పి.మధుకు ఫోన్ చేశారు. నిజనిర్ధారణ కమిటీ వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 16న హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరారు. పవన్ విజ్ఞప్తికి రామకృష్ణ, మధులు అంగీకరించినట్లు సమాచారం.


పవన్ జేఎఫ్‌సీ రెండు రోజుల మేధోమథనం

హైదరాబాద్, సూర్య ప్రతినిధి : జేఎఫ్‌సీ ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అధ్యక్షతన హైదరాబాద్‌లో మొదటిసారి జేఎఫ్‌సీ సమావేశం కానుంది. శుక్ర, శనివారాల్లో హోటల్ దస్‌పల్లాలో మేధోమథనం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి ఉండవల్లి అరుణ్‌కుమార్, లోక్‌సత్తా నేత జయప్రకాష్ నారాయణ, కాంగ్రెస్ నేత గౌతమ్, సీపీఐ, సీపీఎం నుంచి రామకృష్ణ, మధు హాజరుకానున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు అనధికారంగా జేఎఫ్‌సీతో పవన్ సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పూర్తి స్థాయి సమావేశం ప్రారంభంకానుంది. శనివారం ఉదయం 10 గంటలకు రెండో రోజు సమావేశం ప్రారంభంకానుంది. ఈ సమావేశంలో పత్యేకహోదా, ఏపీకి కేంద్రం చేసిన సాయం, రాష్ట్ర ఖర్చు చేసిన నిధులతో పాటు ఇంకా రావాల్సిన నిధులు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నారు. జేఎఫ్‌సీ ఆధ్వర్యంలో మార్చి 5 నుంచి పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఇరు ప్రభుత్వాలపై ఢిల్లీ స్థాయి ఒత్తిడి తేవాలని, అవసరమైతే ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు చేసే యోచనలో జేఎఫ్‌సీ ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజల సంతృప్తి స్థాయి పెంచేవిధంగా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. 2018-19 బడ్జెట్ ప్రతిపాదనలపై బీసీ, సాంఘిక, మహిళా, శిశు సంక్షేమ శాఖలతో పాటు రవాణా, ఆర్టీసీ, లేబర్ డిపార్టుమెంట్ అధికారులతో సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా మహిళా, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాబోయే బడ్జెట్ లో అన్న అమృతం పథకం అమలుకు నిధులు కేటాయించాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత కోరారు. అన్న అమృతపథకం అమలు తీరుతెన్నులను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అడిగి తెలుసుకున్నారు. హిజ్రాలకు పెన్షన్లు చెల్లించడానికి బడ్జెట్ లో నిధుల కేటాయించడానికి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు నిర్ణయించారు. ఒకే ఇంట్లో ఇద్దరు వికలాంగులకు పెన్షన్లు ఇచ్చేవిధంగా బడ్జెట్ కేటాయింపునకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పసుపు కుంకుమ కింద డ్వాకా మహిళలకు ఇప్పటి వరకూ రూ.6 వేల రూపాయాలు అందజేశామని, ఉగాదికి రూ.2 వేల రూపాయలు ఇవ్వనున్నామని మంత్రి పరిటాల సునీత తెలిపారు. మిగిలిన రూ.2 వేలు రాబోయే ఆర్థిక సంవత్సరంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుకు మంత్రి పరిటాల సునీత తెలిపారు. వచ్చే బడ్జెట్ లో చంద్రన్న బీమా పథకం నిధులు కేటాయించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ కోరారు. ఇందుకు ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అంగీకరించారు. రాష్ట్రంలో 79 ప్రభుత్వ ఐటీఐలు ఉన్నాయని, వాటిలో 29 ఐటీఐలకు సొంత భవనాలతో పాటు యంత్ర సామాగ్రి సమకూర్చాలని మంత్రి పితాని సత్యనారాయణ కోరారు. దీనికి కూడా మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకరిస్తూ, ఐటీఐ విద్యార్థులకు ఉద్యోగ భరోసా కల్పించాలని ఆదేశించారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ, ఐటీఐ విద్యార్థులకు వచ్చే మే నెలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని తెలిపారు. మార్చి నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు కందిపప్పు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. జనవరి నుంచి పంచదార అందజేస్తున్నామన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నా, ప్రజాసంక్షేమం దృష్టిలో పెట్టుకుని పంచదార, కందిపప్పు అందజేస్తున్నామని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్టేట్ ఫుడ్ కమిషన్ నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయింపునకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకారం తెలిపారు. కొత్త బస్సుల కొనుగోలుకు నిధులు కేటాయించాలన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు కోరిక మేరకు మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకారం తెలిపారు. ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలాలను లీజుకు ఇవ్వడం ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడుకు మంత్రి యనమల సూచించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రవాణా శాఖ నిర్దేశించిన లక్ష్యం కంటే 26 శాతానికి పైగా ఆదాయం ఆర్జించడంపై ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆ శాఖాధికారులను అభినందించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ ఫండ్ కు నిధులు కేటాయించాలని సమావేశంలో నిర్ణయించారు. రవాణా శాఖకు అవసరమైన యంత్ర సామాగ్రి సమకూర్చడానికి అవసరమైన నిధులు కేటాయింపునకు మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకరించారు. చంద్రన్న పెళ్లి కానుక, రెండో విడత ఆదరణ పథకం అమలు కోసం అవసరమైన నిధులు కేటాయించాలని, కాపు, బీసీ భవనాల నిర్మాణానికి అవసరమైన టెక్నికల్ విభాగం ఏర్పాటుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. చేనేత భవనాలు నిర్మాణానికి నిధులు కేటాయింపునకు మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకరించారు. కావు కార్పొరేషన్ కు నిధులు కేటాయింపుపైనా సమావేశంలో చర్చించారు. ఎస్సీ వెల్ఫేర్ కేటాయించిన నిధులను వంద శాతం మేర ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఖర్చు చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆదేశించారు. ఎస్సీలకు స్మశాన వాటికలు ఏర్పాటుకు రాబోయే బడ్జెట్ లో నిధుల కేటాయింపునకు మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకారం తెలిపారు. ఎస్సీలకు ఇళ్ల స్థలాల కోసం భూములు కొనుగోలుకు గతంలో కంటే అధికంగా నిధులను వచ్చే బడ్జెట్ లో కేటాయించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు కోరగా, అందుకు ఆర్థిక మంత్రి సరేనన్నారు. మెస్ ఛార్జీల కోసం అవసరమైన నిధుల కేటాయింపునకు సమావేశంలో నిర్ణయించారు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం చూపొద్దని, స్కాలర్ షిప్పులు సకాలంలో అందజేయాలని సంబంధిత శాఖాధికారులకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశాల్లో డీజీపీ ఎం.మాలకొండయ్య, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రవిచంద్ర ఇతర ముఖ్యకార్యదర్శులు సునీత, నీరభ్ కుమార్ ప్రసాద్, ఎస్.ఎస్.రావత్, రాజశేఖర్, సెర్ప్ సీఈవో కృష్ణమోహన్, అధికారులు పాల్గొన్నారు.



పాతబస్తీలో మెట్రోపనులు వెంటనే ప్రారంభించాలి

మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఓల్డ్ సిటీలో మెట్రో రైల్ పనులు వెంటనే ప్రారంభించాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ డిమాండ్ చేశారు. పాతబస్తీలో మెట్రోరైలు పనులపై రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. షబ్బీర్‌అలీ జన్మదినోత్సవాన్ని పాతబస్తీలోని చార్మినార్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ ప్రతి ముస్లింకు విద్యా, వైద్యం అందితేనే అభివృద్ధి సాధించినట్లని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లతో ఎంతోమంది పేద ముస్లిం యువత విద్యా, ఉపాధి అవకాశాలను పొందారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముస్లింలకు కేసీఆర్ 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి, ఇప్పటి వరకు ముస్లిం రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే, కేంద్రం ఎప్పటిలోగా పార్లమెంట్ లో బిల్లు పెడుతుందో ప్రధాని మోదీ తో చెప్పించాలన్నారు. మాజీమంత్రి దానం నాగేందర్ మాట్లాడుతూ నేను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. నేను కాంగ్రెస్ వీడే ప్రసక్తే లేదని చెప్పారు. టీఆర్ఎస్ కావాలనే నాలాంటి బలమైన నాయకులపై మైండ్ గేమ్ ఆడుతోందని విమర్శించారు. నేను ఎంపీ కి పోటీ చేయాలో, ఎమ్మెల్యే కు పోటీ చేయాలో పార్టీ నిర్ణయిస్తుందన్నారు.

కామారెడ్డిలో

కాంగ్రెస్ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ 61వ జన్మదినోత్సవాన్ని కామారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ చౌరాస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బతుకమ్మకుంట కాలనీలో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్నవారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు.

యథావిధిగానే టెట్ పరీక్ష

- 21 నుంచి మార్చి 3 వరకు నిర్వహణ
- మార్చి 4న ప్రాథమిక కీ విడుదల
- 18న ఫైనల్ కీ విడుదల
- సెంటర్లలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు
- ఏపీ టెట్ నిర్వహణపై మంత్రి గంటా శ్రీనివాస్ క్లారిటీ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉపాధ్యాయ అర్హత ప్రీక్ష (టెట్)ను య్థావిధిగానే నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పష్టంచేశారు. ఈ నెల 21నుంచి మార్చి3 వరకు పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు ఐచ్ఛికంగా సూచించిన సెంట్రు్లు కాకుండా ఇతర రాష్ట్రాల్లో కేటాయించడం, హాల్ టికెట్లలో త్పులు దొర్లడం తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో సెంటర్లు కేటాయించడంపై అధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. కొన్ని జిల్లాల్లో తక్కువ పరీక్షా కేంద్రాలు, తక్కువ ఆన్‌లైన్ కంప్యూటర్ సీటింగ్ కెపాసిటీ ఉండడం వల్లనే ఇలా జరిగిందని వివరించారు. మొత్తం 4,46,833మంది అభ్యర్థుల్లో ఇతర రాష్ట్రాల్లో సెంటర్లను కేటాయించిన అభ్యర్థులు 15,605 (3.5 శాతం) మంది ఉన్నారని, వీరికి ఇప్పటికే ఆప్షన్ ఇచ్చే సదుపాయం కల్పించామని అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే 9,518 (61 శాతం) అభ్యర్థులు తిరిగి ఆప్షన్స్ ఇచ్చారని, మరో 6,087మంది శుక్రవారం సాయంత్రం క్లా ఆప్షన్ ఇచ్చినట్లయితే వారికి కూడా మన రాష్ట్రంలోనే వారి ఆప్షన్స్ ప్రకారం సెంటర్లు కేటాయిస్తామని అధికారులు తెలిపారు. ఆప్షన్స్ తిరిగి ఇచ్చిన అభ్యర్థులకు మార్చి2న పరీక్ష నిర్వహిస్తారు. 805 మంది అభ్యర్థులకు వారు కోరిన ఆప్షన్స్ ప్రకారం కాకుండా వేరే పరీక్షా కేంద్రాలు కేటాయించడం జరిగింది. వీరికి కూడా తిరిగి ఆప్షన్ కోరుకునే అవకాశం ఇచ్చారు. ఇక నుంచి ఎలాంటి సమస్య రానీయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో సెంటర్ల పర్యవేక్షణపై దృష్టి సారించాలని సూచించారు. ఇంత పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తుండం ఇదే తొలిసారి. ఇది మంచి పరిణామమని, అయితే ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సెంటర్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లను, బ్యాక్ప్ పరిశీలించాలని, ట్రయల్‌రన్ నిర్వహించాలని స్పష్టం చేశారు. దీనిపై నివేదిక అంద్జేయాల్ని అధికారుల్ను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఏజెన్సీల్ సంయుక్త పర్యవేక్షణలో తనిఖీలు ఉంటాయని మంత్రి గంటా తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 4,46,833 ద్ర్ఖాస్తు చేసుకోగా 3,83, 204 (85.76శాతం)అభ్యర్థులు ఇప్పటి వరకు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని మంత్రి తెలిపారు. మొత్తం పరీక్షా కేంద్రాలు 183 కాగా ఇందులో 159ఏపీలోనూ, మిగతా 24కేంద్రాలు ఇతర రాష్ట్రాల్లో ప్రరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో హైదరాబాద్‌లో 7, బెంగుళూరులో 10, చెన్నైలో 7 ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో రోజుకు 52వేలమంది టెట్ పరీక్ష రాయనున్నారని, ప్రతి సెషన్‌కు 26వేల మంది అభ్యర్థులు పరీక్ష రాస్తారని మంత్రి గంటా తెలిపారు.

దిద్దుబాటు చర్యలు చేపట్టిన గంటా

టెట్ నిర్వహణలో లోపాలు తలెత్తడంపై ఏపీ విద్యాశాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అభ్యర్థులు వారుకున్న పరీక్షా కేంద్రాల్లో కాకుండా బయట కేంద్రాల్లో ఎగ్జామ్ పడిన 15,605మందికి మరో అవకాశం ఇస్తున్నామని మంత్రి గంటా చెప్పారు. పరీక్షా కేంద్రాన్ని మార్చుకునేందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నామన్నారు. ఈ నెల 21 నుంచి మార్చి 3 వరకు టెట్ పరీక్షలుంటాయన్నారు. మార్చి 4న ప్రాథమిక కీ, 18న ఫైనల్ కీ విడుదల చేస్తామని మంత్రి తెలిపారు.

రాజకీయ దురుద్దేశంతో మాట్లాడుతున్నారు

టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా



విజయవాడ, సూర్య ప్రతినిధి : బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు రాజకీయ దురుద్దేశంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోండా ఉమా ఆరోపించారు. రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో రాష్ట్ర బీజేపీ నేతలు విఫలమయ్యారని విమర్శించారు. ఇవ్వని డబ్బులు ఇచ్చామని బీజేపీ ప్రజలను మభ్యపెడుతోందని, కుంటి సాకులతో కాపు రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్నారని ఉమ దుయ్యబట్టారు. కాపులపై చిత్తశుద్ధి ఉంటే బీజేపీ నేతలు కేంద్రంపై పోరాడాలని బోండా ఉమ పేర్కొన్నారు.

వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు పరిధిని అమలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా వాటర్ మానేజ్మెంట్ బోర్డు పరిధిని నోటిఫై చేసి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మరొక సారి విజ్ఞప్తి చేసినట్లు ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు చెప్పారు. కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి సమక్షంలో ఆశాఖ కార్యదర్శి యు.పి. సింగ్ గురువారం ఢిల్లీలో వివిధ రాష్ట్రాల జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శులు, ఇంజనీర్-ఇన్-చీఫ్‌లతో నిర్వహించిన ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన సమీక్ష సమావేశంలో మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. సమావేశానంతరం మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు పాత్రికేయులతో మాట్లాడుతూ కృష్ణా రివర్ మానేజ్మెంట్ బోర్డు, గోదావరి రివర్ మానేజ్మెంట్ బోర్డులకు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. బచావత్ ట్రిబ్యునల్ తరువాత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ లో వచ్చిన తీర్పులపై సుప్రీమ్ కోర్ట్ లో నేటికి వాదనలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన విధంగా బోర్డు పరిధిని నిర్ణయించాలని, దీనివలన ఆయకట్టు చివరి భూములకు కూడా నీరును అందించే వెసలుబాటు కలుగుతుందని ఇరు రాష్ట్రాల అధికారులు దీనిపై చర్చిస్తున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించి అపెక్స్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం వున్నట్లు అధికారుల సమావేశంలో వెల్లడైనట్లు చెప్పారు. నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల క్రింద చివరి ఆయకట్టు భూములకు సాగు నీటి సరఫరాలో ఈ ఏడాది అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నట్లు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, ఇంజనీరింగ్ అధికారులు కేంద్ర అధికారులను కోరినట్లు చెప్పారు. గోదావరి నది నీటి లభ్యత, వినియోగ వివరాలను వచ్చే సమావేశంలో సమర్పించాలని కేంద్ర అధికారులు కోరినట్లు చెప్పారు. క్రొత్త ప్రాజెక్టులకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులను వెంటనే సమర్పించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కోరి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టిసీమ, పురుషోత్తపట్నం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి సమగ్ర నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే సమర్పించినందున ఇంకా విడుదల కావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. దశాబ్దకాల క్రితం 1858.67 కోట్ల రూపాయలతో చేపట్టిన 8 ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 498.90 కోట్ల రూపాయలను విడుదల చేసిందని, మిగిలిన మొత్తాన్ని సత్వరమే విడుదల చేయాలని, దీనివలన మిగిలిన ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసే అవకాశం ఉంటుందని కేంద్ర ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు మంత్రి ఉమా మహేశ్వర రావు వివరించారు. 8 ప్రాజెక్టులలో ఇప్పటికే ఒక ప్రాజెక్టు పూర్తికాగా మిగిలిన 7 ప్రాజెక్టులను డిసెంబర్ 2018 సంవత్సరం నాటికి పూర్తిచేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత ధరల సూచిక ప్రకారం ఈ ప్రాజెక్టుల అంచనాల విలువ 3600 కోట్ల రూపాయలుగా అంచనా వేసినట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళినట్లు తెలిపారు. కమాండ్ ఏరియా డెవలప్మెంట్ పనులకు సంబంధించి 1093.49 కోట్ల రూపాయల విలువ గల ప్రాజెక్టు రిపోర్టులను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించగా దీనిలో గుండ్లకమ్మ ప్రాజెక్టుకు సంబంధించి 102.79 కోట్ల రూపాయల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, మిగిలిన నిధులను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వ అధికారులను కోరినట్లు మంత్రి చెప్పారు. గుండ్లకమ్మ, తాడిపూడి, తారకరామ, పుష్కర ప్రాజెక్టులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటాను నాబార్డు నుంచి సమకూర్చాలని కోరినట్లు మంత్రి ఉమా మహేశ్వర రావు పాత్రికేయులకు వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజనీర్-ఇన్-చీఫ్, ఎం.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.



ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ఢిల్లీ అహంకారానికి పోరాటం

- ప్రత్యేక హోదానా లేక ప్యాకేజీనా? ఎన్నికల్లో ప్రజలే తేలుస్తారు
- టీడీపీలో చేరిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- వైసీపీ ఎంపీల రాజీనామాలు ఆమోదించేలా చేయండి
- వైఎస్ఆర్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి



హైదరాబాద్,మేజర్‌న్యూస్: ప్రత్యేక హోదా సాధన కోసం మా పార్టీ ఎంపీలం రాజీనామాలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో టీడీపీ రాద్ధాంతం చేయడం మంచిది కాదని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. గతంలో మమ్మల్ని రాజీనామాలు చేయలేదని అడిగారు ఇప్పుడు రాజీనామాలు చేస్తే ఎన్నికలు రావని వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. రాజీనామాలతో వచ్చే ఉప ఎన్నికలు ఢిల్లీ అహంకారానికి, తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య పోరాటంగా అభివర్ణించారు. ప్రత్యేక హోదానా ప్రత్యేక ప్యాకేజీనా అనేది ప్రజల్లోనే తేల్చుకుందాం రమ్మన్నారు. వివక్షతో కళ్లు మూసుకుపోతే వారికి ఏం ప్రయోజనాలు కనిపించవు. మమ్మల్ని విమర్శించే వాళ్లు జూన్ 4, 2019 వరకూ 15 నెలలపాటు ఎంపీలుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ఎన్నికల కమిషన్ పేర్కొన్న విషయాన్ని మిథున్ రెడ్డి గుర్తుచేశారు. అన్నీ తానే చేశానని చెప్పుకునే చంద్రబాబు మాకు మాత్రం ఓ సాయం చేయాలి. వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు చేయబోయే రాజీనామాలు అమలయ్యేలా చేయడంతో పాటు మా పార్టీ నుంచి గెలిచి టీడీపీలో చేరిన ముగ్గురు ఎంపీలు, 23 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వచ్చేలా చూడాలన్నారు. వైసీపీ ఎంపీల రాజీనామాల నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. కానీ, బీజేపీ-టీడీపీలు కలిసి ఆడుతున్న డ్రామాలవల్లే హోదా సాధ్యం కావడం లేదు. చంద్రబాబు తెలంగాణలో అలా ఏపీలో ఇలా సీఎం చంద్రబాబు మళ్లీ రెండు నాల్కల సిద్ధాంతంతో తెరపైకి వచ్చారు. తెలంగాణలో నా వల్లే రాష్ట్రం వచ్చిందని చెప్పారు. ఏపీకి వచ్చి మనకు చాలా అన్యాయం జరిగిందని చెప్పింది చంద్రబాబే. ఇప్పు మళ్లీ అలాగే చేయాలని యత్నిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ చాలా బాగుంది. మనమే ఎక్కువ సాధించాం. అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ నిధులు సాధించామని చంద్రబాబే స్వయంగా ప్రకటనలు చేసిన విషయాన్ని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు. సింగపూర్, జపాన్ లో దిగిన ఫొటోలు తప్ప చంద్రబాబు అమరావతిలో సాధించిందేమీ లేదు. విశాఖలో నిర్వహించిన సదస్సు కారణంగా రూ.15 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వచ్చాయన్నారు. డీఐపీపీ లెక్కల ప్రకారం కేవలంరూ.4.5 వేల కోట్ల పెట్టుబడులే వచ్చాయన్నది వాస్తవం. ప్రతి సీఎం హయాంలోనూ ఇలాగే పెట్టుబడులు ఏపీకి వచ్చాయి తప్ప. ఇందులో చంద్రబాబు ఘనతేం లేదన్నారు. ప్రభుత్వ భూమిలో నాణ్యత లేని తాత్కాలిక కట్టడాలకు ఇంత డబ్బు అవసరమా. బీజేపీ, టీడీపీ మధ్య పంపకాలు జరిగాయని మా అనుమానం. బడ్జెట్ ప్రవేశపెట్టి 15 రోజులు గడిచినా చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదు.. మీడియా ముందుకు రావడం లేదు.. వాళ్ల ఎమ్మెల్యే డబ్బులతో రెడ్ హ్యాండెడ్ గా దొరికితే చంద్రబాబు ఎవరి కాళ్లు పట్టుకొని కేసు మాఫీ చేసుకున్నారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు 18 సార్లు వచ్చింది, కానీ స్టేలు తెచ్చుకుని నడుస్తున్న బాబు కేసులే లేవనడం హాస్యాస్పదంగా ఉంది. వందల కోట్ల అవక తవకలు జరిగాయని కంప్ట్రోలర్ ఆడిటర్ అండ్ జనరల్ (కాగ్) నివేదిక ఇచ్చింది. పాదయాత్ర మహా యజ్ఞం. వైఎస్ జగన్ అది వదిలి రారు. పార్టీ సీనియర్ నేతలంతా ఢిల్లీలో ధర్నాలు చేసి ఆందోళనల్లో పాల్గొన్నారు. హోదా తాకట్టులో టీడీపీ, బీజేపీ ఇద్దరూ దోషులే అని ఎంపీ మిథున్ రెడ్డి ఆరోపించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"దేశంలో మరొక ఎన్నికల ఘట్టం మరి రెండు రోజులలో ప్రారంభం కానున్నది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఈశాన్య ప్రాంతంలోని త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల శాసనసభలకు ఈ నెలలో ఎన్నికలను ప్రకటించిన విషయం విదితమే. వాటిలో ముందుగా త్రిపురలో ఆదివారం (18న) పోలింగ్ జరగనున్నది. మేఘాలయ, నాగాలాండ్ శాసనసభలకు ఈ నెల 27న పోలింగ్ జరుగుతుంది. ఆ మూడింటిలో త్రిపురలో హోరాహోరీగా పోరు సాగుతోంది. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మాణిక్ సర్కార్ సారథ్యంలోని ప్రస్తుత లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఒక సవాల్‌ను ఎదుర్కొంటున్నది. ఆ ప్రభుత్వానికి కొన్ని సంవత్సరాలలో ఇటువంటి సవాల్ ఎదురుకాలేదు. దేశంలో క్రమంగా విస్తరిస్తున్న భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఈశాన్య ప్రాంతంలో కూడా అసోం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ఆ ఉత్సాహంతోనే బిజెపి ఇప్పుడు త్రిపురపై కూడా కన్ను వేసింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా త్రిపురను కూడా తాము కైవసం చేసుకుంటామని ఇంతకు ముందే ప్రకటించారు. దానికి తగినట్లుగానే బిజెపి రాష్ట్రంలో అధికార ఫ్రంట్ సారథి సిపిఐ (ఎం)కు గట్టి పోటీ ఇస్తోంది. సిపిఐ (ఎం) నినాదానికి నినాదంతోనే సమాధానం ఇస్తుండడమే కాకుండా అభివృద్ధి నినాదంతో దూసుకుపోతోంది. తాము అధికారంలోకి వస్తే త్రిపురను భారీ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ బిజెపి సాగిస్తున్న ప్రచారానికి త్రిపుర యువ వోటర్లలో క్రమంగా సానుకూల ధోరణి కానవస్తోందని సమాచారం. దానికి తోడు రెండు దశాబ్దాలుగా సాగుతున్న ప్రభుత్వం పట్ల క్రమంగా కానవస్తున్న వ్యతిరేకత, ప్రధాని నరేంద్ర మోడీ వంటి దిగ్గజ ప్రచారకర్తలు చేస్తున్న వినతులు వోటర్లలో ఆలోచనలో పడవేస్తున్నట్లు తెలుస్తోంది. బహుశా లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఒకింత బెదురు కనబడుతోంది."

బిజెపి, సిపిఎంలకు త్రిపుర కీలకం

దేశంలో మరొక ఎన్నికల ఘట్టం మరి రెండు రోజులలో ప్రారంభం కానున్నది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఈశాన్య ప్రాంతంలోని త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల శాసనసభలకు ఈ నెలలో ఎన్నికలను ప్రకటించిన విషయం విదితమే. వాటిలో ముందుగా త్రిపురలో ఆదివారం (18న) పోలింగ్ జరగనున్నది. మేఘాలయ, నాగాలాండ్ శాసనసభలకు ఈ నెల 27న పోలింగ్ జరుగుతుంది. ఆ మూడింటిలో త్రిపురలో హోరాహోరీగా పోరు సాగుతోంది. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మాణిక్ సర్కార్ సారథ్యంలోని ప్రస్తుత లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఒక సవాల్‌ను ఎదుర్కొంటున్నది. ఆ ప్రభుత్వానికి కొన్ని సంవత్సరాలలో ఇటువంటి సవాల్ ఎదురుకాలేదు. దేశంలో క్రమంగా విస్తరిస్తున్న భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఈశాన్య ప్రాంతంలో కూడా అసోం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ఆ ఉత్సాహంతోనే బిజెపి ఇప్పుడు త్రిపురపై కూడా కన్ను వేసింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా త్రిపురను కూడా తాము కైవసం చేసుకుంటామని ఇంతకు ముందే ప్రకటించారు. దానికి తగినట్లుగానే బిజెపి రాష్ట్రంలో అధికార ఫ్రంట్ సారథి సిపిఐ (ఎం)కు గట్టి పోటీ ఇస్తోంది. సిపిఐ (ఎం) నినాదానికి నినాదంతోనే సమాధానం ఇస్తుండడమే కాకుండా అభివృద్ధి నినాదంతో దూసుకుపోతోంది. తాము అధికారంలోకి వస్తే త్రిపురను భారీ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ బిజెపి సాగిస్తున్న ప్రచారానికి త్రిపుర యువ వోటర్లలో క్రమంగా సానుకూల ధోరణి కానవస్తోందని సమాచారం. దానికి తోడు రెండు దశాబ్దాలుగా సాగుతున్న ప్రభుత్వం పట్ల క్రమంగా కానవస్తున్న వ్యతిరేకత, ప్రధాని నరేంద్ర మోడీ వంటి దిగ్గజ ప్రచారకర్తలు చేస్తున్న వినతులు వోటర్లలో ఆలోచనలో పడవేస్తున్నట్లు తెలుస్తోంది. బహుశా లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఒకింత బెదురు కనబడుతోంది.

ఈ సందర్భంగా ఒక అంశం పరిగణనలోకి తీసుకోవాలి. లెఫ్ట్‌కు మిగిలిన చివరి కోట త్రిపుర. పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు అప్రతిహతంగా పాలన సాగించిన లెఫ్ట్ ఫ్రంట్ ఇప్పుడు రాజకీయంగా బాగా వెనుకబడిపోయింది. ఇక కేరళలో వంతుల వారీగా కాంగ్రెస్, లెఫ్ట్ మధ్య ప్రభుత్వాలు మారుతున్నాయి. ఆ రాష్ట్రంలో కూడా పరిస్థితులు లెఫ్ట్‌కు గడ్డుగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో త్రిపురలో అధికారాన్ని నిలబెట్టుకోలేకపోతే ఫ్రంట్ సారథి సిపిఎంకు ఇతోధిక నష్టం వాటిల్లుతుంది. బిజెపికైతే ఎన్ని సీట్లు వచ్చినా లాభంగానే పరిగణించాలి. ఎందుకంటే 2013లో రాష్ట్రంలో బిజెపి వోట్ల శాతం కేవలం ఒకటిన్నర శాతం. రాష్ట్రంలో కూడా తమ ప్రభుత్వమే ఏర్పడిన పక్షంలో కేంద్ర సహాయం ఇతోధికంగా అందగలదనే వాగ్దానంతో మణిపూర్‌లో విజయం సాధించిన దృష్ట్యా బిజెపి అభివృద్ధికి అంతగా నోచుకోని త్రిపురలో అదే విధంగా గెలిచి ప్రభుత్వాన్ని స్థాపించగలమని ఆశిస్తోంది. దేశంలో నిరుద్యోగిత రేటు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలలో త్రిపుర ఒకటి. అంతే కాదు. మౌలిక వసతుల కల్పన నాసిగా ఉన్న రాష్ట్రం కూడా త్రిపురే.

వామపక్షాలు పాతిక సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగడానికి కారణం రాష్ట్రంలో రబ్బర్ ప్లాంటేషన్‌ను ఎక్కువగా ప్రోత్సహించడం, రైతులకు తగిన గిట్టుబాటు ధర రావడం కారణం. ఇప్పుడు వ్యతిరేకత పెరగడానికి అంతర్జాతీయంగా రబ్బర్ ధరలు దారుణంగా పడిపోవడం, పార్టీ కార్యకర్తలకే రబ్బర్ తోటల పెంపకానికి రాయితీలు ప్రకటించడం, వారికే సహకరించడం. అంతర్జాతీయంగా గత కొన్నేళ్లుగా చమురు ధరలు పడిపోవడంతో ఆ చమురు ఉపయోగించి కృత్రిమ రబ్బరును తయారు చేయడం ఎక్కువ కావడంతో పోటీ తట్టుకోవడం కోసం అసలు రబ్బరు రేట్లు భారీగా తగ్గాయి. రబ్బరు తోటల్లో ఎర్ర జెండాలు తప్ప మరో జెండా కనిపించడానికి వీలు లేదని వామపక్ష నాయకులు రైతులను బెదిరించడం కూడా వారిలో వామపక్షం పట్ల వ్యతిరేకతకు దారి తీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. కేంద్రంలో కూడా బిజెపియే అధికారంలో ఉండడం వల్ల రాష్ట్రంలో కూడా అదే పార్టీకి వోటు వేయడం వల్ల రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందన్న నమ్మకం ప్రజలలో కనిపిస్తోంది.

ఇది ఇలా ఉండగా, లెఫ్ట్ ఆలోచనలు వేరుగా ఉన్నాయి. ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ నిష్కళంకుడు అనే పేరు కాషాయ పార్టీ పురోగమనాన్ని అడ్డుకోగలదనే ధీమాతో సిపిఎం ఉన్నది. మాణిక్ సర్కార్ చాకచక్యంగా వ్యవహరించి త్రిపురలోని గిరిజనులకు, బెంగాలీ భాష మాట్లాడే ప్రజలకు మధ్య సంబంధాలను మెరుగు పరచగలిగారు. ఫలితంగా రాష్ట్రంలో తిరుగుబాటు శక్తులను అదుపు చేయగలిగారు. కఠినమైన సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం (అఫ్స్పా)ను త్రిపుర 2015లో ఉపసంహరించేందుకు ఇది వీలు కల్పించింది. ఆ విధంగా చూస్తే త్రిపురలో బిజెపి వ్యాపింపచేస్తున్న సందేశం అభివృద్ధి అయితే లెఫ్ట్ సందేశం శాంతి అవుతోంది. మరొక విధంగా రాష్ట్రంలో పరిస్థితులు ప్రచారం సాగుతున్న తీరు ఆసక్తి కలిగిస్తున్నాయి. లెఫ్ట్ అత్యధిక సంఖ్యలో ఉన్న తమ శ్రేణులపై ఆధారపడుతుండగా రాష్ట్ర జనాభాలో 30 శాతం ఉన్న గిరిజనుల వోట్లను పటిష్ఠం చేసుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. ఇండీజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపిఎఫ్‌టి)లోని ఎన్‌సి దేబ్‌బర్మ వర్గంతో బిజెపి ఎన్నికల పొత్తు కుదుర్చుకున్నది. గిరిజన స్వయంపాలిత జిల్లా మండలి (టిఎడిసి)కి స్వతంత్ర ప్రతిపత్తి గల రాష్ట్ర మండలి హోదా కల్పిస్తామని బిజెపి వాగ్దానం చేసింది.

ఇతర రాష్ట్రాల ఎన్నికలలో మెజారిటీ వర్గాల వోట్లను పటిష్ఠం చేసుకునేందుకు బిజెపి అనుసరించిన వ్యూహానికి ఇది పూర్తిగా భిన్నం. అయితే, కాషాయ పార్టీ పుంజుకోవడానికి ముందు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ త్రిపుర మహారాజా ప్రద్యోత్ కిశోర్ మాణిక్యను త్రిపుర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షునిగా రంగంలోకి దింపడంతో గిరిజన వోట్లలో కొన్ని పార్టీకి పడవచ్చు. అంతే కాదు. 2016లో తృణమూల్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన త్రిపుర కాంగ్రెస్ కార్యకర్తలలో వెయ్యి మంది గత డిసెంబర్‌లో తిరిగి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దానా దీనా త్రిపురలో తన పరిస్థితిపై సిపిఎం పూర్తి నమ్మకంతో లేకపోతోంది. బిజెపి ఉత్సాహంతో ఉరకలు వేస్తోంది. ఇక కాంగ్రెస్ తన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తోంది.

విపక్షాల ఐక్యతకు తరుణమిదే...

సత్య ఎం.వి.ఎస్ – హైదరాబాద్
8333011972

- సోనియాతోనే యుపిఎ సరి అంటున్న వామపక్షాలు
- యుపిఎ3 సారథ్య బాధ్యతపై కన్నేసిన శరద్ పవార్
- రాహుల్ నాయకత్వంపై అందరికీ అపనమ్మకం
- ఎన్డీయేలో వైరుధ్యాలే అంది వచ్చిన అవకాశాలు
- తృతీయ కూటమి దిశగా ఆలోచనలు చేస్తున్న పార్టీలు

ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశ పెట్టిన 2018–19 బడ్జెట్ దేశంలోని బిజెపి సన్నిహిత పార్టీలతో పాటు తమ రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని వివిధ ప్రాంతీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ ఈ విఆషయమై తన ఎంపీలతో ఏకంగా ప్రధాని ముందే నిసనలకు దిగింది. బీజేపీ సొంత ఎంపీలు కూడా ఎన్నికలు ముందుకు ఉన్న ప్పటికీ జైట్లీ రూపొందించిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. ఈ స్థితిలో విపక్షాలు ఏకమయ్యేందుకు మంచి అవకాశం అందివచ్చినట్టే కనిపిస్తోంది. రేపు తిరిగి పార్లమెంటు ప్రారంభమైతే వాటి మూకుమ్మడి రాజకీయ దాడిని ఎదుర్కొనేందుకు అధికార పక్షం సిద్ధమైనా, పూర్తి స్థాయిలో ప్రతిఘటించలేక అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇందుకు సొంత పార్టీకి చెందిన యశ్వంత్ సిన్హా, శత్రుఘ్న సిన్హాలు తమ అసంతృప్తిని బాహాటంగా వెల్లగక్కుతున్నా తిరిగి జవాబు ఇవ్వలేక పోవటమే కాకుండా కనీసం వారిపై చర్యలు తీసుకోవటంలోనూ బిజెపి అధిష్టానం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నది వాస్తవం.

ఈ క్రమంలో ఎప్పటికప్పుడు తన స్వీయ ప్రయోజనాలు, రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలు బిజెపి సర్కారు ఏర్పడి నాటి నుంచి ఎవరికి వారే అన్న తీరు గా తమ సొంత అజెండాలతో ముందుకు నడుస్తున్నాయన్నది వాస్తవం. దీంతో వాటి మధ్య విభేదాలే అధికార పార్టీకి అందె వచ్చిన అవకాశం అన్నదీ నిజం. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం పడిపోయే స్థితిలో లేకున్నా, విపక్షాల నడుమ విభేదాలే ఆలంబనగా నడుస్తుండటం క్షేమదాయకం కాదన్న విషయం తెలిసినా పాలక పక్షం పట్టించుకోవట్లేదు. ఇప్పడు సొంత కూటమిలోనూ చిచ్చు రగిలింది. ఇప్పటికై కూటమి నుంచి బైట పడినట్లు శివసేన ప్రకటించుకోగా, అంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైనందుకు ఇన్నాళ్లు అంటగాగి, నమ్మకమైన మిత్రుడుగా ప్రభుత్వంలోనూ భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ సైతం బిజెపి పేరెత్తితేనే నిప్పులు చెరుగుతోంది. ఈ క్రమంలోనే ఆ పార్టీ మార్చి 6 నాటికి ప్రభుత్వం నుంచి వైదొలగటంతో పాటు బిజెపికి తెగదెంపుల నజరానా ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

దీంతో ఒకవైపు భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ బలహీన పడుతున్న సూచనలు కనిపిస్తున్నా కాంగ్రెసు సారథ్యంలోని యూపీఏ తిరిగి బలం పుంజుకుంటున్న వాతావరణంలేక పోవటం ఆందోళన కరం, గతంతో కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ1, యూపీఏ2లో భాగస్వాములుగా ఉన్న పార్టీలు కూడా ఇప్పుడు కాంగ్రెస్‌తో కలసి నడచి వెళ్లేందుకు సందేహం వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇందుకు సిపిఎం కేంద్ర కమిటీలోని సభ్యులు కాంగ్రెస్‌తో జతకట్టే పరిస్థితి తలెత్తదని తేల్చి చెప్పారు. దీంతో దేశంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా మరో కూటమి ఏర్పాటుకు వామపక్షాలు సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.



సోనియాగాంధీ కాంగ్రెస్ అధినేత్రిగా ఉన్నప్పుడు ఏకతాటిమీద కనిపించిన యుపిఏ పక్షాలన్నీఇప్పటికే చెల్లా చెదురై ఎవరికివారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తుండటంపై కాంగ్రెస్‌లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు రాహుల్ గాంధీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక కాంగ్రెసు పార్టీలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోందని, యువతకు ప్రాధాన్యం లభిస్తోందని పార్టీశ్రేణులు చెపుతున్నాయి. అయితే నిన్నమొన్నటి వరకు పార్టీకి సేవలందించిన వారం దరికీ వృద్ధతరం పేరుతో క్రమేపీ సలహా బృందంగా మార్చేయాలని చూడటం, ఆ దిశగా సమూల మార్పులుచేసేందుకు సిద్దమవుతున్నారు. అయితే ఈ విషయంలో రాహుల్‌పై యూపీఏలోని మిగిలిన పక్షాలకు ఇంకా గురికుదరటం లేదు. ముఖ్యంగా రాహుల్ గాంధీ రాజకీయ అనుభవం, వయసును బూతద్దం లో పెట్టి మరీ చూస్తున్నాయి. ఇదే ప్రతిపక్షాల ఐక్యతపై తీవ్రంగా ప్రభావం చూపు తున్నట్లు కనిపిస్తోంది. 1998లో సోనియా నాయకత్వాన్ని ఇష్టపడకనే పవర్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత అదే సోనియా నాయకత్వంలోని యూపీఏలో చేరి అటు మహారాష్ట్రలో ఇటు కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయ్యారు. సోనియా కూడా తనకు చేసిన అవమానాన్ని సహించి పవార్‌కు పెద్దపీట వేశారు. దీనిని గ్రహించి సోనియా మాటకు ఎదురుచెప్పకుం డా విశ్వాసపాత్రమైన మిత్రపక్షంగానే ఎన్సీపీ వ్యవహరించింది. అయితే ఇప్పుడు తనముందు పసికూన వంటి రాహుల్ అధ్యక్షతన జరిగే మీటింగుల్లో పాల్గొనాలంటే పవార్ కు మనస్కరించడం లేదు.

రాహుల్ వయసు రీత్యా పక్కకు పెట్టి యూపీఏ కూటమి బాధ్యతలని తను స్వీకరించాలని సీనియర్ నేత,నేషనలిస్టు కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే సోనియా గాంధీ మాత్రం యుపిఏలో కాంగ్రెసు ప్రధాన భాగస్వామి కనుక సారథ్యం కాంగ్రెస్‌కే దక్కాలని, ఇందుకు రాహుల్ తగిన వ్యక్తేనని భరోసా ఇచ్చినా ఫలితం లేకపోయింది. దీంతో కథ మొదటికి వచ్చినట్లు కనిపిస్తోంది. దాదాపు దేశంలోని అన్ని రాష్ట్రాలలో వేళ్లూరుకున్న ఎన్డీఏ పక్షాలని, ఆ పార్టీ నేతలతో పాటు ప్రధాని నరేంద్రమోడీని ఎదుర్కోవాలంటే రాజకీయాలలో తలపండిన పవర్ లాంటి నేతల అవసరం ఉందన్న వాదనని తెరపైకి తెస్తోంది. దాదాపు అన్ని పదవులు అందుకున్న పవార్ రాష్ట్రపతి పదవిని అందుకునేందుకు ప్రయత్నించినా సోనియా అంగీకారం తెలకపోవటంతో గుర్రుగా ఉన్నారు. అయితే రాజకీయ జీవిత చరమాంకంలో యూపీఏ కూటమికి సారథ్యం వహించడం ద్వారా బిజెపి మిత్ర పక్షాల మధ్య చీలికలని ఆలంబనగా చేసుకుని అధికారంలోకి రావటం, ఎంతలేదన్నా ఉపప్రధాని అయినా అందుకోవాలన్నది పవర్ కాంక్ష. అయితే కాంగ్రెసు కూటమి అధికారంలోకి వచ్చేంత పరిస్థితి లేదన్న వాదనా వినిపిస్తోంది. అయితే పవార్‌కు యూపీఏ అప్పగిస్తే విపక్షాలు ఒకేతాటిపైకి తీసుకురాగలరని, యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీఏ 1 కాలంలోచంద్రబాబు నాయుడు, శరద్ యాదవ్ తదితరుల హవాని గుర్తించాలని సూచిస్తున్నారు.

ఇంకోవైపు బెంగాల్ టైగర్, ఫైర్ బ్రాండ్ మమత బెనర్జీ పశ్చిమబంగలో వామపక్షాల ఓటు బ్యాంకును కొల్లగొట్టి వరస విజయాలు సాధిస్తూ ఎస్తున్నా. వామపక్షాల ఓటు బ్యాంకు చీలి వివేకానంద, రవీంద్రనాథ్ టాగూర్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ, సుభాష్ చంద్రబోస్‌వంటి మహనీయులు పేర్లతో బీజేపీ హిందూ ఓటుబ్యాంకును, పశ్చిమ బంగ ఆత్మగౌరవాన్ని, విశిష్టతను ప్రేరేపించే ఎత్తుగడలు ప్రారంభించింది. మైనారిటీ ఆకర్షకమంత్రంతో పనిచేస్తున్న మమతకు రానున్న కాలంలో ఈ పరిణామాలు రాజకీయంగా గడ్డు పరిస్థితి కల్పిస్తోంది. భవిష్యత్తులో తనకు బీజేపీ ప్రధాన ప్రత్యర్థి కాబోతోందన్న వాస్తవాన్ని గ్రహించిన మమత, ఒవైపు మైనారిటీ వర్గాలను సంతృప్తిపరచడమే కాకుండా హిందుత్వం కూడా మరోవైపేసుకునిపూజలు, సంప్రదాయ వేదు కలను ప్రోత్సహించడం, పాల్గొనడం చేస్తున్నారు. ఇదంతా బీజేపీ దూకుడును అడ్డకునేంకేనని చెప్తున్నారు. జాతీయ రాజకీయాలకన్నా రాష్ట్రరాజకీయాలపైనే ప్రధానంగా దృష్టిపెట్టిన ఆమె, యూపిఏలో సోనియా గాంధీ దిశానిర్దేశంతో రాహుల్ గాంధీని సరిపోల్చేందుకు కూడా ఇష్టపడటంలేదు. అయితే మమత ఇగో కారణంగానే రాహుల్‌ని వద్దని అంటున్నారని, ఆమెని సంతృప్తి పరచడం ద్వారానే యూపీఏకి దొరుకుతుందన్నది కాంగ్రెస్ శ్రేణులు చెపుతున్న మాట.

అయితే గత నెల 29న జరిగిన రాజస్థాన్‌లోజరిగిన రెండు లోక్ సభ స్థానాలు, ఒక అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల్లో ఘోర పరాజయం భారతీయ జనతా పార్టీకి మింగుడుపడని పరిణామం కావటంతో, ఉప ఎన్నికల్లో ఫలితాలనే రానున్న పార్లమెంటు ఎన్నికలలోనూ కాంగ్రెస్ చాటుతుందని, దేశ వ్యాప్తంగా ప్రజలు రాహుల్ గాంధీపై నమ్మకంతో ఉన్నారని ఆ పార్టీ నేతలు చెపుతుండటం గమనార్హం.

కాశ్మీర్ సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

రాజశేఖర్, ఒంగోలు

- మహోన్నతులున్న దేశంలో సమస్య తీర్చేవారు కరవా?
- కాల్పులు విరమణ పదే పదే ఉల్లంఘిస్తున్న పాక్
- టెర్రరిజం ప్రోత్సాహానికి కోట్లాది రూపాయల ఖర్చు
- శాస్త్రీ, భుట్టోల మరణంతో శాంతి చర్చలకు విఘ్నం
- ఆర్టికల్ 370, 35ఎ రద్దుకు బిజెపి కసరత్తులు

గత 70 సంవత్సరాలలో స్వతంత్ర భారతదేశం ఎంతోమంది గొప్ప నాయకులనూ, మేధావులను, కష్టజీవులనూ మనకు అందించింది. స్వాతంత్రం వచ్చేనాటికి అనేక రంగాలలో ఎంతో వెనకబడి ఉన్న మనం నేడు ఈ స్థాయిలో ఉన్నామంటే అది ఎంతో మంది కృషి ఫలితం. అయితే గత 70 సంవత్సరాలుగా ఎంతోమంది అమరులవటానికీ, మరెంతో మంది నిత్య వేదన కూ కారణమై, మనకు తీరని సమస్యగా మిగిలిపోయినది ఒక్క కాశ్మీర్ సమస్యే. ప్రపంచస్తాయిలో ప్రముఖులుగా వెలుగొందిన ప్రధానులు, రాష్ట్రపతులు, ఎంతో మంది అపరమేధావులు మన సొంతం. సుశిక్షుతులైన త్రిదళ సైన్యంతో పాటు పరస్పర శత్రుదేశాలుగా భావించే అమెరికా, రష్యాలు రెండూ కూడా భారత్‌ను మిత్రదేశంగా భావిస్తూ దౌత్యపరంగా,రక్షణపరంగా ఏ సహాయం అయినా అందచేయడానికిసిద్దంగా ఉన్నా, మొండివాడు రాజుకన్నా బలవంతుడు అన్న చందానకేవలం పాకిస్థాన్ మొండి,మూర్ఖపు వైఖరి వలనఅంతులేని ప్రాణ, ధన నష్టంలో పాటు కాశ్మీర్‌లోని మన ప్రజల హక్కులూ, ఆశలూ కాలరాయబడి నేటికీ ఈ సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది. శాంతియుత వాతావరణంలో ఈ సమస్యను పరిష్కరించటం మన దేశ శ్రేయస్సుకూ, ఆర్థికాభివృద్ధికీ, దక్షిణ ఆసియా శ్రేయస్సుకీ మంచిదని మన ప్రభుత్వం భావిస్తూ వస్తోంది.గత డిసెంబరు 2017 లో సాక్షాత్తూ అమెరికా ప్రభుత్వ సి.ఐ.ఏ. (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ) చీఫ్ మైక్ పోంపియో పాకిస్తాన్‌కు మళ్ళీ హెచ్చరిక జారీ చేసిన సంగతి విదితమే. ఇస్లామాబాద్ (పాకిస్తాన్) టెర్రరిస్టుల సురక్షిత స్వర్గధామాలను తన భూభాగంలో నుంచి తొలగించని పక్షంలో,వాటిని నాశనం చేయడానికి అమెరికా ఏమైనా చేయగలదుఅని ఆయన హెచ్చరించారు. ప్రపంచమంతా జల్లెడ పట్టి గాలించినా దొరకని పేరుమోసిన టెర్రరిస్టు బిన్ లాడెన్ చివరికి దొరికింది పాకిస్తాన్ లోనే కదా.

దక్షిణ ఆసియా టెర్రరిజం పోర్టల్ (యస్.ఎ.టి.పి.) సంస్థ తాజా గణాంకాల ప్రకారం, 1988 సంవత్సరం నుండి 11 ఫిబ్రవరి 2018 వరకు మొత్తం 23, 364 మంది టెర్రరిస్టులు జమ్ముకాశ్మీర్ వివాదంలో మరణించారు. బాధాకరమైన విషయం ఏమిటంటే 6,368 మంది భద్రతా సిబ్బందిని, 14, 800 పౌరులను మంది మనం కోల్పోయాం. 2012లో వీరి సంఖ్య 33కాగా, 2016కి అది 102కి, 2017కి 140కి చేరడాన్ని బట్టి రోజురోజుకి సమస్య తీవ్రత తద్వారా జన నష్టం కూడా పెరుగుతోందని అర్ధమవుతుంది.జై జవాన్ జై కిసాన్ నినాద సృష్టికర్త, తక్కువ కాలం (కేవలం 20 నెలలు) ప్రధానిగా పదవిలో ఉండికూడా, పాకిసాన్‌తో జరిగిన యుద్దంలో మన దేశ విజయానికి, తద్వారా 1966లో జరిగిన తాష్కెంట్ ఒప్పందానికికారణమైన స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి సమయంలో సమస్య సమసిపోయినట్లేనని అందరూ భావించారు. అయితే ఒప్పందం జరిగిన మరుసటి రోజే, తాష్కెంటులోనే ఆయన మరణానికి గురవటంతో కథ మొదటికి వచ్చింది. అలానే 1972లో అప్పటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధి, పాక్ ప్రధాని బెనజీర్ భుట్టోల మధ్య జరిగిన సిమ్లా అగ్రిమెంటు సమస్య శాంతియుత వాతావరణంలో పరిష్కారం చేసుకోవటానికి దోహదపడగా అంతలోనే భుట్టో హత్యతో అది కూడా కలలా మిగిలిపోయింది.ఆ తర్వాత కూడా మన దేశం తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నా, పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘించడం వలన సమస్య మరింత జటిలంగా మారింది.ఈ సమస్య వల్ల కాశ్మీరీ యువత సరైన ఉపాధి అవకాశాలు, వ్యాపారాలు లేక సతమతమవుతూంటేదాన్ని ఆసరాగా చేసుకొని పాకిస్తాన్ టెర్రరిజాన్ని ప్రేరేపించటం ఆ సమస్య మరింత ముదరటానికి దోహదం చేస్తోంది.



కోట్ల కొలది డబ్బు టెర్రరిజాన్ని ప్రేరేపించటానికి పాక్ ఖర్చుపెడుతుందన్న వార్తలూ మనం వింటూనె ఉన్నం. ఇటీవల ఆర్మీ కెప్టెన్ కపిల్ కుందు వీరమరణం పొందిన రోజునే అతని తల్లి, నాకు ఇంకొక కొడుకు ఉండి ఉంటే అతన్ని కూడా దేశ రక్షణకై ఆర్మీకి పంపించేదాన్ని అన్నమాటలు వింటుంటే, ఇంత గొప్ప అమ్మలనూ కన్న దేశం మనదేనేమో అనిపించక మానదు. ఒక నక్షత్రం రాలిపోతే ఆ స్థానాన్ని భర్తీ చేయటానికి మరెన్నో ధ్రువ తారలు సిద్దంగా ఉన్నాయి. ఒక ప్రక్క స్వరక్తం చిందుతున్నా మరో ప్రక్క మన దేశం హాయిగా నిద్రపోవటానికి అహర్నిశలూ కృషి చేసే ఇలంటి నిజమైన హీరోలకు మన దేశంలో కోదువ లేదు. అయితే ఎన్నాళ్ళు ఇలా మనం మన భరత మాత ముద్దుబిడ్డలను కోల్పోతూ ఉండాలి? దీనికి అంతనేదే లేదా?మన సహనానికి ఇప్పటికే 70 వసంతాలు నిండాయి. ఇంకెన్నాళు ఈ సహనం?

ప్రస్తుతం ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ ని శాశ్వత సరిహద్దుగా మార్చుకోవటం మంచిదని ఒక మేధావి వర్గం సూచిస్తూ ఉంటే, అది తప్పు అని మరో వర్గం వాదిస్తోంది. అయితే బి.జె.పి. మాత్రం ఆర్టికల్ 370, 35ఎ లను రద్దు చేయాలని, వీటి వలన జమ్మూ కాశ్మీర్ ప్రజలకు ఉపయోగం కన్నా పెద్ద నష్టమే జరిగిందని, అభివృద్ధికి ఇవి ఆటంకమని ఎప్పటినుంచో చెప్తూ వస్తోంది.అయితే అధికార పి.డి.పి. పార్టీ మాత్రం ఆర్టికల్ 35ఎ రద్దు గనక జరిగితే జాతీయ జెండా ఎగరవేయడానికి ఎవరూ ఉండరని వ్యాఖ్యానించటం గమనార్హం. ఆర్టికల్ 370ఆ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించగా, ఆర్టికల్ 35ఎ అక్కడి శాశ్వత స్థానికులకు ప్రత్యేక అధికారాలను, హక్కులనూ ఇచ్చే విధంగా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ చట్టం రూపొందించుకొనే అధికారం కల్పిస్తుందన్న సంగతి తెలిసిందే. 2000–2016 సంవత్సరాల మధ్య ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ మొత్తం గ్రాంటులలో ఏకంగా 10% జమ్మూకాశ్మీర్ కు ఇవ్వటాన్ని బట్టి ఆ రాష్ట్ర అభివృద్ధికి మన ప్రభుత్వాలు ఎంత కృషి చేస్తున్నాయో అర్ధమవుతుంది.జమ్మూ కాశ్మీర్ జనాభా మన దేశ జనాభాలో కేవలం 1 శాతం మాత్రమే అన్నది గమనించాల్సిన విషయం.ఏది ఏమైనా ఈ సమస్య గురించి ఎవరు ఎన్ని విశ్లేషణలు చేసినా, ప్రయత్నాలు చేసినా అంతిమంగా మనకు కావల్సింది శాశ్వత పరిష్కారం. దేశీయంగా తమకు ఉన్న బలమైన మెజారిటీని, విదేశీ సత్సంబంధాలనూ, ముఖ్యంగా మన దేశాన్ని సమర్ధించే అమెరికా, జపాన్, రష్యాలాంటి దేశాలను ఆయుధాలుగా ఉపయోగించి ప్రస్తుత భారత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e

చరిత్రలో ఈరోజు


ఫిబ్రవరి 16

1915 : గాంధీజీ మొదటిసారిగా శాంతినికేతన్ని సందర్శించాడు.
1959 : ఫిడెల్ కాస్ట్రో క్యూబా దేశానికి ప్రీమియర్ అయ్యాడు.
2001 : మానవుని జన్యువు యొక్క పూర్తి నిర్మాణం నేచర్ పత్రికలో ప్రచురించబడింది.
2005 : ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో మొదలైన క్యోటో ఒప్పందం అమలయింది.
1944 : దాదాసాహెబ్ ఫాల్కే, భారతీయ చలనచిత్ర పితామహులు మరణం.
1985 : నార్ల వేంకటేశ్వరరావు, ప్రఖ్యాత పాత్రికేయుడు, కవి, సంపాదకుడు జననం.

నార్ల వెంకటేశ్వర రావు


నార్ల వెంకటేశ్వరరావు డిసెంబర్ 1, 1908న జన్మించి, ఫిబ్రవరి 16, 1985న మరణించాడు. తెలుగునాట ప్రముఖ పాత్రికేయులు మరియు రచయిత. వీ.ఆర్.నార్లగా కూడా వీరు ప్రసిద్ధులు. ఆంధ్రప్రభ, ఆంధ్ర జ్యోతి పత్రికలకు చాలా కాలం సంపాదకులుగా ఉన్నారు. పత్రికా రచనలే కాక వారు పలు నాటికలు, కవితలు మరియు కొన్ని కథలు రాసారు. ఆయన వివిధ దేశాల చరిత్రల రచన చేసినా, ఎందరో మహానుభావుల జీవితాలను చిత్రించి సామాన్య ప్రజానికి పరిచయం చేసినా–మరేది చేసినా జర్నలిజానికి ఎనలేనిసేవ చేసారు. హేతువాదిగా, మానవతా వాదిగా జీవించారు. వేల సంఖ్యలో వైవిధ్యభరితమైన వ్యాసాలు రాసారు. నార్ల రచనలు అన్నీ కూర్చి ఇటీవలే నార్ల రచనలు పేరిట పలుభాగాలుగా వెలువరించారు నార్ల కుటుంబం వారు.

ఫిడేల్ కాస్ట్రో



ఫిడెల్ కాస్ట్రో 1926 ఆగస్టు 13న జన్మించి, 2016 నవంబర్ 25 నమరణించాడు. 1959 ఫిబ్రవరి 16న క్యూబా ప్రీమియర్‌గా అధికారాన్ని చేపట్టాడు. కాస్ట్రో క్యూబాను 1959 జనవరి నుండి 2008 ఫిబ్రవరి వరకు పరిపాలించాడు. ఇతను క్యూబా నియంత బాటిస్టాను సాయుధ పోరాటం ద్వారా తొలగించి అధికారం చేపట్టాడు. క్యూబాను పశ్చిమార్ధ భూగోళంలో మొట్ట మొదటి సామ్యవాదదేశంగా మార్చాడు. ఇతడు అమెరికాకు బద్ధ వ్యతిరేకి. అమెరికా గూఢాచార సంస్థ సి.ఐ.ఏ కాస్ట్రోను హత్య చేయటానికి మొత్తం 638 సార్లు విఫలయత్నం చేసింది. 1952లో క్యూబా ప్రతినిధులసభ కొరకు జరిగిన ఎన్నికలలో పోటీచేశాడు. కానీ అదే సమయంలో బాటిస్టా మిలిటరీ కుట్ర ద్వారా అధికారాన్ని చేజిక్కించుకుని రాజ్యాంగాన్ని బహిష్కరించి క్యూబాలో నియంతృత్వాన్ని నెలకొల్పాడు.

దాదా సాహెబ్ ఫాల్కే



ధుండీరాజ్ గోవింద్ ఫాల్కే మహారాష్ట్ర సమీప త్రయంబకేశ్వర్‌లో 1870 ఏప్రిల్ 30న జన్మించి, 1944 ఫిబ్రవరి 16న మరణించాడు. 1885 లో జె.జె.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చేరాడు. బరోడాలోని ప్రఖ్యాత కళా భవన్‌లో ఫోటోగ్రఫీ, మౌల్డింగ్, ఆర్కిటెక్చర్ వంటి అనేక కళలనే కాక మాజిక్ విద్యను కూడా నేర్చుకున్నాడు. ప్రారంభదశలో డ్రామా కంపెనీల నిమిత్తం ఒక ఫోటోగ్రఫర్‌గా, సీన్ పెయింటర్‌గా జీవితాన్ని మలుచుకున్నాడు. రాజా రవివర్మ పెయింటింగ్‌లను ఆకళింపు చేసుకుని, ఒక ఎగ్జిబిషన్‌లో తాను రచించిన తైలవర్ణ చిత్రాలను ప్రదర్శించి రజత పతకం పొందాడు. రాజా హరిశ్చంద్ర 1913, దాదాసాహెబ్ ఫాల్కేచే దర్శకత్వం నిర్వహించాడు. 1913, ఏప్రిల్ 21న ఒలెంపియా సినిమా థియేటర్‌లో ప్రీవ్యూ ఏర్పాటు చేసి రాజా హరిశ్చంద్రను తిలకించడానికి అన్ని రంగాల ప్రముఖులను ఆహ్వానించాడు. మే 13 నుంచి వాణిజ్యపరంగా ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. కార్పొరేషన్ సినిమా థియేటర్‌లో వరుసగా 23 రోజులు ప్రదర్శించి రికార్డు బద్దలు కొట్టాడు. ఆయన పేరుతో కేంద్ర ప్రభుత్వం సినీ రంగంలో అత్యున్నత పురసారస్కారాన్ని ఏర్పాటుచేసింది.




అత్యంత విలువైన కంపెనీ ఆపిల్

న్యూఢిల్లీ: న్యూయార్క్ పోస్ట్ కథనం ప్రకారం అమెజాన్ 702.5 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మొట్ట మొదటిసారి మైక్రోసాఫ్ట్ ని వెనక్కి నెట్టేసి ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో 3వ స్థానంలో నిలిచింది. కాగా మైక్రోసాఫ్ట్ 699.2 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో 4వ స్థానానికి పడిపోయింది. ఇక ఈ జాబితాలో 849.2 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఆపిల్ మొదటి స్థానంలో ఉండగా, 745.1 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో గూగుల్ అనుబంధ సంస్థ ఆల్ఫాబెట్ రెండవ స్థానంలో ఉంది. అలాగే 521.5 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఫేస్ బుక్ 5వ స్థానంలో ఉంది.

అమాంతం పెరిగిన బంగారం ధర



న్యూఢిల్లీ: అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం, ఆభరణాల వ్యాపారుల నుంచి కొనుగోళ్లు పెరిగిపోతుండడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ దగ్గరపడుతుండడమే ఇందుకు కారణమని విశ్లేషకులు అంటున్నారు. ఈ రోజు పది గ్రాముల బంగారం ధర అమాంతం రూ.350 పెరిగి, రూ.31,650గా నమోదైంది. మరోవైపు వెండి ధర కూడా పైకి ఎగిసింది. ఈ రోజు కిలో వెండి ధర రూ.720 పెరిగి, రూ.39,970కి చేరింది. పారిశ్రామిక వర్గాలు, నాణెల తయారీదారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడమే ఇందుకు కారణం. గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధర 0.27 శాతం పెరిగి ఔన్సు 1,354 డాలర్లకు చేరింది.



15-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	34,630.72	ఆరంభం	10,537.90
గరిష్ఠం	34,850.21	గరిష్ఠం	10,616.75
కనిష్ఠం	34,621.67	కనిష్ఠం	10,512.50
ముగింపు	**34,297.47**	ముగింపు	**10,545.50**
మార్పు (పా)	141.52	మార్పు (పా)	44.60
మార్పు (శా)	0.41	మార్పు (శా)	0.42

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,003.66	+48.16	+0.44
S&P BSE SENSEX Next 50	34,601.95	-302.24	-0.87
S&P BSE 100	10,937.42	+25.19	+0.23
S&P BSE Bharat 22 Index	3,682.22	+6.01	+0.16

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
BOMDYEING	281.30	+20.55	+7.88
VAKRANGEE	233.80	+11.10	+4.98
RELIGARE	57.65	+2.70	+4.91
NESTLEIND	7585.35	+325.25	+4.48
PRESTIGE	324.50	+11.80	+3.77

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
PNB	128.35	-17.45	-11.97
REPCOHOME	554.45	-47.90	-7.95
MAXINDIA	104.65	-7.40	-6.60
JETAIRWAYS	756.15	-47.30	-5.89
TWL	133.25	-8.20	-5.80

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PNB	128.35	230.64	17210918
PCJEWELLER	356.40	85.22	2428460
SBIN	278.85	80.93	2897772
SUNPHARMA	577.25	60.40	1051500
BOMDYEING	281.30	57.31	2061003

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యన్	60.0500	పౌండ్	89.5486

నీరవ్ మోడీ దెబ్బకు రూ. 7 వేల కోట్లు ఆవిరి

● భారీగా నష్టపోయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఈక్విటీ ● ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీపై ప్రియాంక చోప్రా దావా ● నీరవ్ డైమండ్ బ్రాండ్ కు ప్రచారకర్తగా ఉన్న ప్రియాంక చోప్రా ● ఓ వ్యాపార ప్రకటన పారితోషికం ఎగ్గొట్టారని ఆరోపణ ● నిజమేనంటున్న బాలీవుడ్ వర్గాలు ● ఇండియాలో ఎక్కడా కనిపించని నీరవ్ ● విదేశాలకు చెక్కేసినట్టు అనుమానాలు ● రూ. 5,100 కోట్ల నీరవ్ ఆస్తుల సీజ్

ముంబై: మాల్యా తరహాలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ భారీ కుంభకోణం వెలుగు చూడటంతో మార్కెట్లో జ్యువెల్లరీ షేర్లు భారీగా నష్టపోయాయి. ఇన్వెస్టర్ల అమ్మకాలతో పలుషేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. అంతేకాదు పీఎన్‌బీ ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ. 7వేల కోట్లు ఆహుతైపోయింది. ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లావాదేవీల్లో భారీగా అక్రమాలు ఆరోపణల నేపథ్యంలో మార్కెట్ లో ఆందోళన నెలకొంది. దీంతో అటు జ్యువెలరీ, బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

దీంతోపాటు ప్రభుత్వ రంగ దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) ముంబై బ్రాంచీలో సుమారు రూ. 11,400 కోట్లమేర అక్రమ లావాదేవీలు జరిగిన నేపథ్యంలో జ్యువెలరీ స్టాక్స్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాల వెల్లువ సాగింది. ముఖ్యంగా పీసీ జ్యువెలర్స్ షేరు దాదావు 9 శాతం పతనంకాగా గీతాంజలి జెమ్స్ షేర్ లో అదే ధోరణి. ఇంకా తంగమాయిల్ జ్యువెలరీ , టీబీజెడ్, రాజేష్ ఎక్స్‌పోర్ట్స్, రినైసన్స్ జ్యువెలరీ నష్టపోయిన వాటిల్లో ఉన్నాయి.

మరోవైపు పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేరు కూడా దాదావు 13 శాతం కుప్పకూలింది. రెండు రోజుల్లో మొత్తం 18శాతం నష్టపోయింది. బుధవారం నాటి ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు మూడు వేలకోట్ల రూపాయలను కోల్పోగా, సీబీఐ ప్రకటన వెలువడిన వెంటనే గురువారం మరో నాలుగు వేల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సందర ఆవిరైపోయింది. దీంతో మొత్తం రూ7వేల కోట్ల సంపద నిమిషాల్లో గాల్లో కలిసిపోయింది. మరోవైపు ఇప్పటికే పీఎన్‌బీలో జరిగిన కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తోపాటు సీబీఐ పలు వ్యక్తులపై కేసులు నమోదు చేశాయి.

తనను మోసం చేశాడని హీరోయిన్ ప్రియాంకా చోప్రా ఫిర్యాదు



ఫైర్‌స్టార్ డైమండ్ కంపెనీ చీఫ్ నీరవ్ మోదీతోపాటు, అతడి భార్య, సోదరుడు, తదితరులపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

రూ.11,300 కోట్ల మేరకు బ్యాంకులను టోపీ పెట్టి ఎంచక్కా దేశం దాటేసిన నీరవ్ మోడి సినీ ఇండస్ట్రీని కూడా వదలలేదు. తన డైమండ్ కంపెనీ కోసం యాడ్‌లో నటించిన బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రాకు కూడా డబ్బులు ఎగ్గొట్టాడు. యాడ్‌లో నటించినందుకు ఇవ్వాల్సిన పేమెంట్‌ను ఇంతకాలం ఏదో ఒక కారణం చెప్పుకుంటూ వాయిదా వేసుకుంటూ వచ్చాడు. అయితే నీరవ్ మోడీ భాగోతం వెలుగులోకి రావడంతో మోసపోయానని గ్రహించిన ప్రియాంకచోప్రా ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. తనకు రావాల్సిన రెన్యూమరేషన్ ఇప్పించాలని కోర్టుకు విన్నవించుకున్నారు.

నీరవ్ మోదీ ఎక్కడ..?

పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ)లో రూ. 11,400కోట్ల కుంభకోణం వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, మరో ఆభరణాల కంపెనీ మోసపూరిత లావాదేవీలకు పాల్పడినట్లు తెలడంతో బ్యాంకు వర్గాలు ఫిర్యాదు చేశాయి. దీంతో రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు నీవర్‌మోదీపై కేసు నమోదు చేశారు. నీరవ్‌కు చెందిన 12 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. ముంబయిలోని కాలా ఘోడా ప్రాంతంలో నీరవ్‌కు చెందిన షోరూంలో తనిఖీలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఈ కుంభకోణం తర్వాత నుంచి నీరవ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కాగా.. నీరవ్ ఇప్పటికే భారత్ వదిలి వెళ్లిపోయినట్లు సమాచారం. దీనిపై అధికారిక సమాచారం లేదు.




ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల్లో ఒకడైన నీరవ్..రూ. 280కోట్ల మేర పీఎన్‌బీ బ్యాంక్‌ను మోసగించి.. తప్పుడు సంతకాలు చేశారంటూ ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో నీరవ్‌తో పాటు ఆయన భార్య, సోదరుడు, గీతాంజలి ఆభరణాల దుకాణాలు నడిపే నీరవ్ మామ, ఇద్దరు పీఎన్‌బీ బ్యాంక్ ఉద్యోగులపై కూడా సీబీఐ కేసు నమోదు చేసింది. తాజాగా పీఎన్‌బీ కుంభకోణం వెలుగుచూడటంతో ఈ కేసు దర్యాప్తు ప్రారంభమైంది.

టి-హబ్ తో హెచ్ఎస్‌బిసి ఒప్పందం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన టీ-హబ్‌తో మల్టీ నేషనల్ బ్యాంక్ హెచ్ఎస్‌బిసి బ్యాంక్ భాగస్వామ్యం కుదిరింది. ఈ మేరకు పరస్పరం ఒప్పందం చేసుకున్నాయి దీని ప్రకారం టిహబ్‌లో టెక్నాలజీ స్టార్టప్స్‌కు హెచ్ఎస్‌బిసి బ్యాంక్ సహాయం చేయనున్నది. టి-హబ్ సీఈవో జై కృష్ణన్, హెచ్ఎస్‌బిసి జీఈఎం అండ్ గ్లోబల్ ఆపరేషన్ హెడ్ కిర్ స్టీ రోత్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. నూతన ఉత్పత్తుల పరికల్పన, సృజనాత్మకత, నైపుణ్యాల పెంపుదలకు సంబంధించిన శిక్షణకు టీ హబ్‌లో చేయూత అందనుంది. ఈ సందర్భంగా హెస్‌బీసీ గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ పాల్ రాడన్ మాట్లాడుతూ టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లలో అత్యంత వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి తరుణంలో టీహబ్‌లోని స్టార్టప్‌లకు చేయూతనివ్వడం అత్యవసరమని భావిస్తున్నామన్నారు.



మణిపాల్ అకాడమీలో ప్రవేశాలకు ఆహ్వానం



హైదరాబాద్: దేశంలో అగ్రగామి ప్రైవేటు విద్యాసంస్థ మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2018 లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 280కి మించిన కోర్సులను మణిపాల్ అకాడమీ అందిస్తున్నట్లు వెల్లడించింది. ఉన్నత విద్యలో ఉత్తమ కోర్సులను అందించడంలో మణిపాల్ ముందుంటుందని అకాడమీ తెలిపింది. ఇప్పటికీ 33 వేల మంది విద్యార్థులు అకాడమీ నుంచి విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొంది. ఆసక్తిగల విద్యార్థులు సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

మార్కెట్‌కు ద్రవ్యోల్బణం ఊరట

ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్లు లాభాలతో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ట్రేడింగ్ ప్రారంభం నుంచీ ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ప్రాధాన్యత ఇవ్వడంతో మార్కెట్లు పటిష్ట లాభాలతో ప్రారంభమైనాయి. అయితే మిడ్ సెషన్‌లో కొంత ఒత్తిడినెదుర్కొన్నప్పటికీ, ద్రవ్యోల్బణ వార్తల ఊరటతో లాభాల జోరు కొనసాగింది. ఒక దశలో 370 పాయింట్ల వరకూ జంప్‌చేసిన సెన్సెక్స్ 141 పాయింట్లు లాభంతో 34,297 వద్ద, నిఫ్టీ 45 పాయింట్లు బలపడి 10,545 వద్ద స్థిరపడింది. అయితే పీఎన్‌బీ బ్యాంక్ ముంబై బ్రాంచీలో రూ. 11,400 కోట్ లమేర అవకతవకలు జరిగినట్లు వెల్లడికావడంతో ప్రభుత్వ రంగ బ్యాంకు కౌంటర్లలో అమ్మకాలు ధోరణి నెలకొంది. నెగిటివ్ సెంటిమెంట్‌తో బ్యాంకింగ్ షేర్లు బలహీనపడ్డాయి. రియల్టీ కూడా నష్టపోయింది. 1.77 బిలియన్ డాలర్ల కుంభకోణం వెలుగు చూడటంతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు ఈ రోజు కూడా పతనమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా బాంబే డయింగ్ (7.88%), వక్రాంగీ (4.98%), రెలిగేర్ ఎంటర్ ప్రైజెస్ (4.91%), నెస్లే ఇండియా (4.28%), ప్రిస్టేజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్ లిమిటెడ్ (3.77%) తదితర కంపెనీలుండగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (-11.97%), రెప్కో హోమ్ ఫైనాన్స్ (-7.36%), మ్యాక్స్ ఇండియా (-6.60%), జెట్ ఎయిర్ వేస్ (-5.89%), టిటాఘర్ వాగన్స్ లిమిటెడ్ (-5.80%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

అమెజాన్ డాట్ ఇన్‌లో నూతన విభాగాలు

బెంగళూరు: ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ తాజాగా సెల్లర్స్ కోసం లోకల్ ఫైండ్ ప్రోగ్రాంను ఆవిష్కరించింది. ఈ విభాగం ద్వారా సెల్లర్స్ తమ ఉత్పత్తుల విక్రయ పరిధిని మరింత విస్తృతం చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. మొబైల్, కంప్యూటర్ యాక్ససరీస్, ఫ్యాషన్, హోమ్, కిచెన్, పెట్స్, బ్యూటీ, హెల్త్, అప్లయిన్సెస్, స్పోర్ట్స్, టాయిస్, గార్డెన్, బ్యాగ్స్, లగేజీ, మీడియా ఇండస్ట్రీ ఉత్పత్తులను విభాగాల వారీగా ఏర్పాటు చేసుకునే సదుపాయం ఏర్పడింది. ఈ సందర్భంగా అమెజాన్ పే డైరెక్టర్ మహీంద్రా నెరూర్‌కర్ మాట్లాడుతూ అమెజాన్ ప్రవేశపెట్టిన లోకల్ ఫైండ్స్ ప్రోగ్రాంను సెల్లర్స్ వినియోగించుకోవడం ద్వారా వారి విక్రయ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.

ఆటో ఎక్స్‌పోలో హుందాయ్‌కి ఆదరణ



న్యూఢిల్లీ: దేశంలో కార్ల ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద సంస్థగా పేరొందిన హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్(హెచ్ఎంఐఎల్) తాజాగా ఆటో ఎక్స్‌పో-2018లో హుందాయ్ పెవిలియన్ ఎక్స్‌పీరియన్స్ హుందాయ్‌ని ఆరు లక్షలకు మించిన విజిటర్స్ సందర్శించినట్లు తెలిపింది. ఈ ఎక్స్‌పోలో హుందాయ్ ఇనాక్యూ, ఎన్ జోన్, రాబోటిక్ జోన్, కోనా జోన్, బీత్ బ్యాటరీ గై జోన్ మొదలైనవి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హెచ్ఎంఐఎల్ సీఈవో, ఎండీ వైకే కూ మాట్లాడుతూ ఎక్స్‌పీరియన్స్ హుందాయ్ పెవిలియన్‌కి వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన రావడం ఆనంందంగా ఉందన్నారు. హుందాయ్ 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవాన్ని పూర్తిచేసుకున్నదని తెలిపారు.


అందుబాటులోకి ఎకో డివైసెస్



న్యూఢిల్లీ: ఎకో డాట్, ఎకో ప్లస్ తదితర ఉత్పత్తులను అమెజాన్ తన ప్లాట్‌ఫారం ద్వారా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించింది. ఇకపై ఎడో డివైజెస్‌ను అమెజాన్ వెబ్‌సైట్‌తో పాటు క్రోమా, రిలయన్స్, విజయ్ సేల్స్, క్రాస్ వర్డ్ మొదలైన అవుట్‌లెట్ల ద్వారా వినియోగదారులు కొనుగోలు చేయవచ్చని తెలిపింది. కాగా ఎకో డాట్ రూ. 4,449, ఎకో రూ.9,999, ఎకో ప్లస్ 14,999 గా ఉన్నాయని పేర్కొంది. అమెజాన్ డివైజెస్ డెరెక్టర్ జయశ్రీ గురుగంజ్ మాట్లాడుతూ వినియోగదారులకు ఎకోడాట్ ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

న్యూక్లియర్ పవర్‌తో శుద్ధ విద్యుత్తు ఉత్పత్తి

● కర్బన ఉద్గారాల విడుదలను గణనీయంగా తగ్గించిన భారత్ ● 2030 నాటికి 40 శాతం అణు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం



న్యూఢిల్లీ: ఒప్పంద దేశాలకు 2015లో సంయుక్త రాష్ట్ర సంఘం వద్ద జరిగిన కాప్21 గ్లోబల్ క్లైమేట్ సమావేశంలో ప్యారిస్ ఒప్పందం కుదిరింది. ఇటీవల జరిగిన కాప్23 సమ్మిట్ లో ప్యారిస్ ఒప్పంద లక్ష్యాలను సాధించేందుకు కొన్ని విధానాల రూపకల్పన జరిగింది. కాగా భారత దేశం కార్బన్ విడుదలను తగ్గించడంలో మరో ముందడుగులు వేసింది. ఈ అంశంలో ప్రస్తుతం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. ప్యారిస్ పర్యావరణ సమావేశం తర్వాత ఇండియా, చైనా దేశాలు అత్యంత శ్రద్ధ చూపించి, శుద్ధ విద్యుత్తు ఉత్పత్తికి కొన్ని పద్ధతులను సూచించి, అమలు చేస్తున్నాయి. ప్యారిస్ సమ్మిట్‌కి ముందు పునర్వినియోగ వస్తువులు (రెన్యూవబుల్స్), సోలార్, విండ్, న్యూక్లియర్ పవర్ వంటి తక్కువ కార్బన్ ఆధారాలు అధికంగా ఉపయోగించి 2030 నాటికి 40% విద్యుత్తు ఉత్పాదన లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ఈ మధ్యకాలంలో విద్యుత్తు సరఫరా విధానాలలో పద్ధతుల మార్పు ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటోంది. ముఖ్యంగా గత 3-4 సంవత్సరాలుగా ఇది జరుగుతోంది. ఈ మార్పు కార్బన్ ఆధారిత వాయు కాలుష్యం, వాతావరణ మార్పులు తెచ్చే ఇంధనాల నుంచి క్లీన్ ఎనర్జీ పరిష్కారాల వైపు జరుగుతోంది. ఈ మార్పు కోసం మనం ఇప్పటి నుంచే బొగ్గు, ఆయిల్, గ్యాస్ మీద ఆధారపడుటను తగ్గించుకుంటూ రావలసి ఉంటుంది. విశ్వవ్యాప్తంగా డీకార్బనైజ్ పవర్ ఉత్పత్తి అన్వేషణలో, అనేక చక్కని పరిష్కారాలకు మార్గాలు ప్రారంభమయ్యాయి. కార్బన్ ట్యాక్స్ తో సహా, ఇది ఇది కాలుష్య కారకమైన ఎనర్జీ ఉత్పాదకులను వెనక్కి తగ్గేలా చేస్తుంది,ఇది కొన్ని యూరప్ దేశాలలో మంచి ఫలితాలు ఇస్తున్నది. అనేక యూరప్ దేశాలు బొగ్గు ఉత్పత్తి నుంచి వైదొలగేందుకు నూతన విధానాలు అనుసరిస్తున్నారు. యుకె 2025 సంవత్సరం నాటికి తమ విద్యుత్తు ఉత్పత్తి బొగ్గు రహితంగా మార్చనున్నట్టు ప్రకటించింది. అనేక ఇతర యూరోపియన్ దేశాలు, భవిష్యత్తులో కార్బన్ నుంచి వైదొలగేందుకు కఠినమైన పర్యావరణ విధానాలు అనుసరిస్తున్నాయి. కెనడా కూడా రాబోయే దశాబ్దాలలో ట్రెడిషనల్ కోల్ పవర్ నుంచి వైదొలగాలన్న తన కోరికను వెల్లడించింది. యుఎస్, ఫ్రాన్స్, చైనా, రష్యా, సౌత్ కొరియాతో సహా మొత్తం 30 దేశాల్లో న్యూక్లియర్-పవర్ ఉత్పత్తి సాగుతోంది. కాగా ప్రపంచంలో న్యూక్లియర్ పవర్ ఉత్పత్తిలో భారత్ ముందుందని చెప్పవచ్చు. భారత్‌కు న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్ సురక్షితంగా, ప్రొఫెషనల్ గా నిర్వహించే శక్తిసామర్థ్యాలు, అనుభవం ఉంది. ప్రస్తుతం భారత్‌లో 6780 మెగావాట్ల ఇన్ స్టాల్ సామర్థ్యం కలిగిన 22 న్యూక్లియర్ పవర్ రియాక్టర్ యూనిట్లున్నాయి. అనేక కొత్త ప్రాజెక్టుల రూపకల్పనకు అంతర్జాతీయ సహకారంతో భారత్ ముందడుగు వేస్తోంది.

టీడీపీకి వెన్నుపోటు వెన్నతో పెట్టిన విద్య

- దమ్ముంటే కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి
- నాలుగేళ్ల పాటు కనిపించిన నిధులు ఇప్పుడు కనిపించడం లేదా?

హైదరాబాద్,సూర్యబ్యూరో: తెలుగుదేశం పార్టీ ఎప్పటికైనా బీజేపీకి వెన్ను పోటు పొడుస్తుందన్న విషయం తమకు తెలుసునని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ రఘురాం సంచలన విమర్శలు చేశారు. గురువారం సూర్యబ్యూరోతో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దమ్ముంటే టీడీపీ ఎంపీలు అనుభవిస్తున్న కేంద్ర మంత్రి పదవులకు వారు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేసిన ఆయన, వారికసలు సిగ్గేలేదని వ్యాఖ్యానించారు. ఏపీని బీజేపీ ఎంతగానో ఆదుకుందని, అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగేళ్ల పాటు కనిపించిన బీజేపీ నిధులు, ఇప్పుడు కనిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలు ఎంపీలయితే, వారి వ్యక్తిగత ప్రయోజనాలే చూసుకుంటారని వ్యాఖ్యానించిన రఘురాం, వాజ్ పేయి దయతో ఒకసారి, మోదీ దయతో మరోసారి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, ఆ విషయాన్ని ఇప్పుడాయన మరచి పోయారని విమర్శించారు. నేడు బీజేపీని రాష్ట్రంలో లేకుండా చూడాలని ఆయన భావిస్తున్నారని, తమ పార్టీ గ్రామస్థాయి నుంచి బలోపేతం అవుతుంటే చూడలేకపోతున్నారని ఆరోపించారు.

ఎంతగా విమర్శిస్తున్నా తాము సంయమనం పాటిస్తున్నామని, రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేసి, మిత్రబంధాన్ని తెంచుకునేందుకు తెలుగుదేశం చూస్తోందని ఆయన అన్నారు


గ్రామీణుల తలసరి ఆదాయం పెరిగేలా బడ్జెట్

వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : గ్రామీణ ప్రజల తలసరి ఆదాయం పెరిగేవిధంగా బడ్జెట్ రూపొందించాలని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అధికారులకు సూచించారు. సచివాలయం 2వ బ్లాక్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో గురువారం ఉదయం వ్యవసాయం దాని అనుబంధ శాఖలు, మార్కెటింగ్, పశుసంవర్ధక, సహకార శాఖలు, మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని, వ్యవసాయం అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం, పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడి గ్రామీణ ప్రజల ఆదాయం పెరగాలన్నారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సమ్మిళిత అభివృద్ధి సాధించేవిధంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేంద్రం నుంచి వచ్చే నిధులను దృష్టిలోపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ వాటాకు అన్ని శాఖల వారు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే ఇంటింటికి, జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులకు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రతి శాఖలో రెవెన్యూ వ్యయం తగ్గించుకొని, స్థిరాస్థి వ్యయం పెంచుకోవాలన్నారు. చాలా శాఖల వారు ఇచ్చిన బడ్జెట్ ఖర్చు చేయకుండా అదనపు బడ్జెట్ అడగటం మొదలుపెట్టారని, ఇది బడ్జెట్ మేనేజ్ మెంట్ కు విరుద్ధమని పేర్కొన్నారు. ముందు ఇచ్చినది ఖర్చు చేసిన తరువాత అదనపు బడ్జెట్ అడిగితే ఇస్తామన్నారు. ప్రతి శాఖలో ప్రాధాన్యతను బట్టి కేటాయింపులను ఇతర పథకాలకు ఖర్చు చేసుకునే అవకాశం కల్పించామని, ఆ విధంగా నిధులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి శాఖలోని సిబ్బందిని హేతుబద్ధీకరించుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వారితో పని చేయించుకోవాలన్నారు. ఎస్సీల భూమి కొనుగోలు పథకానికి తగినన్ని నిధులు కేటాయించాలని సూచించారు. రొయ్యల చెరువులను, వ్యవసాయ భూములను జోన్లుగా విభజించాలని మంత్రి



యనమల ఆదేశించారు. వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి కోరారు. ఈ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. మార్కెటింగ్, పశుసంవర్ధక, సహకార శాఖల మంత్రి సీహెచ్. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కు రూ.500 కోట్లతో ఒక నిధిని ఏర్పాటు చేయమని కోరారు. వెటర్నరీ డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పట్టణ గృహనిర్మాణం పథకం, అమరావతి మెట్రో రైలు ప్రాజెక్ట్ వంటి 41 ప్రాజెక్టులు ఉన్నందున తమ శాఖకు అదనపు నిధులు కేటాయించమని మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ కోరారు. పౌరులు ప్రభుత్వానికి చెల్లించవలసిన చెల్లింపులన్నింటినీ ఆన్ లైన్, నగదు రూపంలో చెల్లించే నూతన సాఫ్ట్‌వేర్ ను ప్రణాళికా శాఖ వారు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి చూపించారు. ఈ విధానంలో చెల్లింపులు ఆన్‌లైన్ తోపాటు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ లలో చెల్లించే అవకాశం ఉంది. వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖలలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. వ్యవసాయ రంగంలో జలవనరులు అందుబాటులోకి రావడంతో ఉత్పాదకత పెరిగిందని, ఉద్యానవన పంటలు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. నిల్వ సామర్థ్యం పెరగడంతో కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల కొరత తగ్గిందని చెప్పారు. ఆప్ కాబ్ డిపాజిట్లు, వడ్డీ రాయితీ గురించి ఆ బ్యాంకు అధికారి వివరించారు. పశుసంవర్ధక శాఖలో వృద్ధిరేటును ఆ శాఖ అధికారులు తెలిపారు. పది వేల గ్రామాల్లో 26 వేల ఎకరాల్లో పశుగ్రాసాన్ని పెంచుతున్నట్లు వివరించారు. తద్వారా 15 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. మత్స్య శాఖలో వృద్ధిరేటుని, మెరైన్, ఇన్ ల్యాండ్ ఉత్పత్తులను, ఆక్వా కల్చర్ లో ప్రవేశపెట్టిన ఆధుని పద్ధతులను అధికారులు మంత్రికి వివరించారు. మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు స్మార్ట్ సిటీలు, ఎకనామిక్ సిటీ, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, సాధికార మిత్ర, వడ్డీలేని రుణాలు, అమరావతి మెట్రో రైలు, అన్న క్యాంటిన్లు, పట్టణ గృహ నిర్మాణం, మున్సిపల్ పాఠశాలలు, శ్మశానవాటికల అభివృద్ధి, ఓడీఎఫ్ ప్లస్ తదితర అంశాలను వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు రథం పథకం ద్వారా ట్రాక్టర్ల పంపిణీ, వ్యవసాయ రంగంలో ఖర్చులు తగ్గించవలసి అవసరం, రొయ్యాల చెరువులు, పాడిపశువులు, గొర్రెల కొనుగోలు, వ్యవసాయంలో యాత్రీకరణ, పట్టణీకరణ, కౌలు రైతులకు రుణాలు, ప్రకృతి వ్యవసాయం, సూక్ష్మ నీటిపారుదల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నిష్పత్తి, ఫిషరీస్ యూనివర్సిటీ, బోట్లకు డీజిల్ ఆయిల్ సబ్సిడీ తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.రవిచంద్ర, వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కె.కరికాల వలవన్, మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్, ఉద్యానవన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ పీడీ కొండలరావు, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి హేమా మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

నేపాల్ 41వ ప్రధానిగా కమ్యూనిస్టు నేత కేపీ ఓలి
రాజీనామా చేసిన దూబా




ఖాట్మండు : నేపాల్ నూతన ప్రధానిగా షేర్ బహదూర్ దూబా స్థానంలో నేపాల్ కమ్యూనిస్టు నేత ఖడ్గ ప్రసాద్ ఓలి బాధ్యతలు స్వీకరించనున్నారు. నేపాల్ అధ్యక్షుడు భండారీని కలిసి ఓలిని ప్రధానిగా ఎన్నుకుంటూ బల ప్రదర్శన చేసేందుకు వామపక్షాల కూటమి సిద్ధమైంది. రాజ్యాంగ పరమైన మార్పులతో పాటు నూతన పార్లమెం టరీ ఎన్నికల ఫలితాలను అనుసరించి దూబా రాజీనామా చేశారు. అయితే, కేపీ ఓలి గతంలో 2015 అక్టోబర్ నుంచి 2016 ఆగష్టు వరకు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

ఇరాన్ దేశాధ్యక్షుడు
డాక్టర్ హసన్ రొహానీకి ఘనస్వాగతం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం హైదరాబాద్‌కు వచ్చిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఇరాన్ అధ్యక్షుడు డా.హసన్ రోహానీకి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్.నరసింహన్, కేంద్ర విద్యుత్, ఇంధన శాఖ మంత్రి ఆర్‌పి.సింగ్ ఘనస్వాగతం పలికారు.

ఆయన మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు. నేడు చార్మినార్ వద్ద ఉన్న మక్కా మసీదులో శుక్రవార ప్రార్థనల్లో పాల్గొంటారు. అనంతరం అక్కడ మత పెద్దలతో సమావేశం నిర్వహిస్తారు. గోల్కొండ కోట దగ్గర ఉన్న ఖుతుబ్‌షాహీ టూంబ్స్‌తో పాటు సాలార్ జంగ్ మ్యూజియంను కూడా రోహనీ సందర్శిస్తారు. 17వ తేదీన న్యూఢిల్లీలో ఆయనకు గౌరవ వందనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మహమూద్ అలీ, జిఎడి ముఖ్య కార్యదర్శి అధర్‌సిన్హా, డిజిపి యం.మహేందర్ రెడ్డి, ఇంటలిజెన్స్ ఐజి నవీన్ చంద్, నగర పోలీస్ కమిషనర్ వివి.శ్రీనివాస రావు, అర్విందర్ సింగ్, ఇ.విష్ణువర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

9 ఏళ్ల కుంభకోణాల పాలనకు చరమగీతం
దక్షిణాఫ్రికా అధ్యక్షుడి రాజీనామా



ప్రిటోరియా : దక్షిణాఫ్రికా అధ్యక్షుడి 9 ఏళ్ల కుంభకోణాల పాలనకు ఫుల్ స్టాప్ పడింది. అధికార ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సీ) ఆదేశాల మేరకు అధ్యక్షుడు జాకోబ్ జుమా (75) బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం జాతిని ఉద్దేశించి మాట్లాడిన సందర్భంలో జాకోబ్ ఏఎన్‌సితో విభేదించారు. పార్టీ తనను బలవంతంగా బయటకు నెట్టివేసిందని ఆక్రోశిం చారు. అయితే, పార్టీ ఆదేశాలను తాను పాటిస్తున్నట్లు తెలిపారు. తాను తక్షణం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ అధినాయ కత్వంతో తాను విభేదిస్తున్నప్పటికీ పార్టీలో క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా ఏఎన్‌సీ ఆదేశాలను పాటిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది డిసెంబర్‌లో డిప్యూటీ అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాను పార్టీ నేతగా ప్రకటించిన ఏఎన్‌సీ మంగళవారం జాకోబ్‌ను తప్పుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. అయితే, బుధవారం వరకు కూడా ఆయన రాజీనామా చేయకపోవడంతో అతడిపై పార్లమెంటులో అపోజిషన్ మోషన్ ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. దీనితో దిగివచ్చిన జాకోబ్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

మొదటి పేజీ తరువాయి

నోటిపై తరువాతే నీటి కేటాయింపు



చెప్పారు. గురువారం ఇక్కడ కేంద్ర జలవనరుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. సమావేశం అనంతరం హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టులో తెలంగాణాకు 45టీఎంసీల హక్కు ఉందని వాదించినట్టు హరీశ్ రావు తెలిపారు. ఈ సమావేశం అసంపూర్తిగా ముగిసిందన్నారు. వచ్చే సమావేశంలోనైనా స్పష్టత వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు కేంద్ర మంత్రులు గడ్కరీ, హర్షవర్దన్ లను ఆహ్వానించానని మంత్రి తెలిపారు. అందుకు వారు సుముఖత చూపారని అన్నారు.అభినందనలతో పాటు ఆర్థిక సహాయం కూడా చేయాలని గడ్కరీని కోరినట్టు హరీశ్ రావు చెప్పారు. ఏఐబీపీ క్రింద తెలంగాణ నుంచి ఎంపికైన 11 ప్రాజెక్టుల్లో ఇప్పటికే 2 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మరో ఆరు ప్రాజెక్టులు జూన్ 2018కి పూర్తికానున్నాయని మంత్రి తెలియజేశారు. 2019 మార్చి టార్గెట్ గా చేసుకుని మిగిలిన ప్రాజెక్టులను పూర్తిచేయనున్నట్టు ఇరిగేషన్ మంత్రి చెప్పారు. క్యాడ్వామ్ క్రింద అడిగిన వెయ్యి కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని మంత్రి కోరారు. అందులో దేవాదులకు కేటాయించిన 450కోట్ల రూపాయలను వెంటనే విడుదలచేయాలని కోరారూ. భీమా ప్రాజెక్టుకు రావాల్సిన 35కోట్ల రూపాయలను కూడా వెంటనే విడుదలచేయాలని కోరినట్టు ఆయన చెప్పారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి రాకుండా నాబార్డు ద్వారా రాష్ట్రాలకు నిధులు ఇచ్చినప్పుడే కేంద్రప్రభుత్వం చేపట్టిన లక్ష్యాలను చేరవచ్చని తాను వివరించానని మంత్రి హరీశ్ రావు తెలిపారు. అప్పుడే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తై రైతులకు మేలు జరుగుతుందన్నారు. తన అభిప్రాయాలతో కేంద్రమంత్రి గడ్కరీ సూత్రప్రాయంగా ఏకీభవించారని హరీశ్ రావు చెప్పారు. అన్ని రాష్ట్రాల మంత్రుల అభిప్రాయాలతో నివేదిక సమర్పిస్తే క్యాబినెట్ ముందు పెడతానని గడ్కరీ హామీ ఇచ్చినట్టు మంత్రి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రి హర్షవర్దన్‌తో మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. సీతారామ ప్రాజెక్టు పర్యావరణ, వన్యప్రాణి అనుమతులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రి హర్షవర్దన్‌ను అడిగామని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి మొదటి దశ అటవీ అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్టు హరీశ్ రావు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చినందుకు కేంద్ర మంత్రికి ధన్యవాదాలు చెప్పామని మంత్రి పేర్కొన్నారు.

గడ్కరీతో భేటీ అయిన మంత్రులు...

కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులతో ఢిల్లీలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ సహాయమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్, ఏపీ, తెలంగాణ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, హరీశ్‌రావుతో పాటు 18 రాష్ట్రాలకు చెందిన మంత్రులు హాజరయ్యారు. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించారు.

పోరాటానికి సిద్ధంకండి

దేశస్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. రానున్న రోజుల్లోనూ ఇదే పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్రంతో మిత్రపక్షంగా కొనసాగుతోంది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని పదవుల కోసం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. పదవులకంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమన్న ఆయన, వాజ్ పేయి హయాంలో తొమ్మిది కేంద్ర మంత్రి పదవులు ఇస్తామన్నా వెంటపడలేదని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా కంటే ఎక్కువ ప్రయోజనాలు ప్యాకేజీ రూపంలో ఇస్తామంటేనే ఆనాడు ఒప్పుకున్నామని, ఈ విషయంపై నేతలంతా స్పష్టతతో ఉండాలని దిశానిర్ధేశం చేశారు.

పవన్ పోరాటంలో అర్థం ఉంది

పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన జేఏసీతో తెలుగుదేశానికి ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో నేతలకు స్పష్టం చేశారు. పవన్ పోరాటంలో అర్థం ఉందన్న చంద్రబాబు రాష్ట్రానికి మేలు జరగాలనే కాంక్షతో తనకు తోచిన విధానంలో పవన్ వెళ్తున్నారని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం ఉద్దేశం కూడా రాష్ట్రానికి మేలు జరగాలనేనని, శ్వేత పత్రాలు అడిగితే సున్నిత పద్ధతిలో సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.

ఇటీవల బీజేపీ నేతలు కాగితం మీద పెట్టిన 27పేజీల లెక్కలు చెప్పారే తప్ప ఎంత మంజూరు చేశారో చెప్పలేదని, ఈ తేడా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్ధేశం చేశారు.

తోటి విద్యార్థులపై తుపాకీతో కాల్పులు

చదువుతున్న నికోలస్ క్రూజ్ అనే 19ఏళ్ల విద్యార్థి ఈ కాల్పులకు తెగబడ్డాడు. స్కూల్ నుంచి సస్పెండ్ చేశారన్న కోపంతో అన్యాయంగా 17 మందిని బలిగొన్నాడు. నికోలస్ ప్రవర్తన బాగాలేదని.. క్రమశిక్షణ తప్పాడని గత విద్యా సంవత్సరం నుంచి అతడిని సస్పెండ్ చేశారు. దీంతో నికోలస్ ఇంతటి దారుణానికి ఒడిగట్టాడు.

అయితే ముందు నుంచీ నికోలస్ తీరు ఇలాగే ఉండేదని అక్కడి ఉపాధ్యాయులు చెబుతున్నారు. తోటి విద్యార్థులను బెదిరించేవాడట. మిమ్మల్ని కాల్చేస్తా అంటూ గతంలోనూ పలుసార్లు పిచ్చి జోకులు వేసేవాడని తోటి విద్యార్థులు చెబుతున్నారు. ఎప్పుడూ ఎవరో ఒకరితో గొడవపడేవాడని.. స్కూల్ గోడలకు తన చేతులను బలంగా కొట్టుకునేవాడని చెప్పారు. నికోలస్ వల్ల మిగతా విద్యార్థులకు ప్రమాదం ఉందని భావించిన యాజమాన్యం అతడిని స్కూల్ నుంచి తొలగించింది. నికోలస్ ప్రవర్తన చాలా వింతగా ఉండేదని అతడి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను చూస్తే అర్థమవుతోంది. నికోలస్‌కు తుపాకీలంటే చాలా ఇష్టం.

ఎప్పుడూ తుపాకీ పట్టుకుని ఫొటోలు తీసుకునేవాడు. దీంతో పాటు బల్లి, కప్ప లాంటి చిన్ని చిన్న జీవులను చిత్రహింసలు చేసి చంపేవాడు. వాటి



ఫొటోలను తీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసి ఆనందపడేవాడు. నికోలస్ సోదరి కొద్ది రోజుల క్రితమే మరణించింది. ఆ తర్వాత నుంచి తీవ్ర ఉద్వేగానికి, ఒత్తిడికి లోనైన నికోలస్.. ఇలా విద్వేషాన్ని పెంచుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నికోలస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

తేల్చకపోతే బీజేపీతో తేగతెంపులే
మంత్రి ఆదినారాయణరెడ్డి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో కేంద్రం హామీ ఇచ్చిన 19 అంశాలను నెరవేర్చకపోతే బీజేపీతో తెగదెంపులు చేసుకుంటామని అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలను కేంద్రం కచ్చితంగా నెరవేర్చాల్సిందేనని స్పష్టంచేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మార్చి 5న తమ పార్టీకి చెందిన కేంద్రమంత్రులు ప్రభుత్వం నుంచి బయటకు వస్తారన్నారు. ఎంపీల రాజీనామాలకు వైసీపీ డెడ్‌లైన్ ఏప్రిల్ 6 అయితే, తమ డెడ్‌లైన్ మార్చి 5 అని అన్నారు. అనుకూల ప్రకటన రాకుంటే ఆ రోజే తమ కేంద్రమంత్రులు రాజీనామా చేస్తారని తెలిపారు. వైకాపా అధినేత వైఎస్ జగన్ తన ఎంపీలతో రాజీనామా చేయించడానికి ముందే తాము రాజీనామా చేస్తామని మంత్రి అన్నారు. చంద్రబాబు పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో నేతలతో సుదీర్ఘంగా చర్చించి హక్కులను ఏ విధంగా సాధించుకోవాలనే అంశంపైనే వారికి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి ఆదినారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమైనవేనని తెలుస్తోంది.

ఆదినారాయణ రెడ్డి ఆవేశంలో మాట్లాడారు
ఎమ్మెల్సీ రాజేందప్రసాద్



అమరావతి, సూర్య ప్రతినిధి : రాజీనా మా వ్యాఖ్యలు ఆదినారాయణ రెడ్డి వ్యక్తి గతమని టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద ప్రసాద్ స్పష్టం చేశారు. టీడీపీ రాజీనా మాలు చేస్తే ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని చేస్తుందన్నారు. మొన్నటి సమావేశాల్లో పార్లమెంట్ ను స్తంభింప చేసి ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. దాని ఫలితంగానే కేంద్రంలో కదలిక వచ్చిందన్నారు. తమ ఉద్యం ఇవాళ ప్రారంభ మైంది కాదని, రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచే మొదలైందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం వల్లే ఆనాడు ఏడు గ్రామాలు ఆంధ్రాలో కలిశాయన్నా రు. జగన్మోహన్ రెడ్డిలా తాము బేరసారాల రాజకీయాలు చేయడం లేదన్నారు. మంత్రి ఆదినారాయణ రెడ్డి ఆవేశంలో మాట్లాడి ఉండొచ్చని, తాము మాత్రం అధిష్ఠానం నిర్ణయం ప్రకారమే నడుచుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి భయపడే వ్యక్తి కాదన్న రాజేందప్రసాద్ ఆయన వ్యూహం ప్రకారమే వెళతామన్నారు.

హోదా కోసమే రాజీనామా


ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. వైకాపా ఎంపీలతో పాటు తెదేపా ఎంపీలందరూ రాజీనామా చేద్దామని సూచించారు. రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపీలతో రాజీనామా చేద్దామన్నారు. అందరూ రాజీనామా చేస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్రం ఎక్కడికి పోతుందని వ్యాఖ్యానించారు. కనీసం ఇప్పుడైనా చంద్రబాబు ముందుకు వస్తారని ఆశిస్తున్నట్టు జగన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష నేత జగన్ ప్రజాసంకల్ప యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. జగన్ పాదయాత్ర 88వ రోజుకు చేరుకుంది. పాదయాత్రలో భాగంగా కలికిరి మండలం రేణమాలలో మహిళా సదస్సులో జగన్ పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం నిర్మిస్తామని, గెలిపిస్తే 2024 నాటికి మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధిస్తామని జగన్ హామీ ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో జగన్ పాదయాత్ర నేటితో ముగిసింది. శుక్రవారం నుంచి ప్రకాశం జిల్లాలో జగన్ పాదయాత్ర ప్రారంభంకానుంది. అక్రమంగా ఇసుకను దోచుకుంటూ, అడ్డుకున్న మహిళా ఎమ్మార్వోను జుట్టుపట్టి ఈడ్చిన ఎమ్మెల్యేను కాల్చి పారేయకుండా, కనీసం అరెస్టు చేసి జైల్లో వేయకుండా బాధితురాలిపై చంద్రబాబు ప్రభుత్వం కన్నెర్ర జేసిందని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా చెప్పిన మాటలు అక్షర సత్యమని అన్నారు. గురువారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రేణమాల గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళల ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఓ దళిత మహిళను బట్టలూడదీసి అవమానించి, ఆ ఘటనను చిత్రించి సోషల్‌మీడియాలో పెడితే చర్యలు లేవు. మహిళలపై జరుగుతున్న దాడులపై ఫిర్యాదును మహిళా కమిషన్ తీసుకోకపోవడంతో వైసీపీ నేతలు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. దీంతో దిగొచ్చిన కమిషన్ ఫిర్యాదును స్వీకరించింది. బాబు హయాంలో మహిళలపై దారుణంగా వేధింపులు జరుగుతున్నాయి. బాబుకు సంబంధించిన ఎమ్మెల్యే ఇసుకను దోచుకుంటూ అడ్డుతగిలిన ఓ మహిళా ఎమ్మార్వోను జుట్టుపట్టుకు ఈడ్చాడు. ఆ దాడికి చింతమనేనిని అప్పుడే ఎన్‌కౌంటర్ చేయాల్సింది పోయి అతనిపై కనీస చర్యలు కూడా తీసుకోలేదు.



ఘటన జరిగిన వెంటనే ఎమ్మెల్యేను నాలుగు తన్నులు తన్ని జైల్లో పడేసి ఉంటే రాష్ట్రంలో మహిళలపై ఇలాంటి అకృత్యాలు మళ్లీ జరిగేవి కావు. ఆ ఎమ్మెల్యేను ప్రభుత్వం వదిలేయడం వల్లే ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయి.ఎన్నికల ప్రణాళికలో బెల్టు షాపులు రద్దు అని చంద్రబాబు ఊరూరా చెప్పారు. ఇవాళ ప్రతి గ్రామంలో కూడా మినరల్ వాటర్ ప్లాంట్ ఉందో లేదో కానీ బెల్టు షాపు లేని గ్రామం లేకుండా చేశారు. ఫోన్ కొడితే మద్యం ఇంటికొచ్చే హైటెక్ పాలనను సాగిస్తున్నారు. ఏటా మద్యం వినియోగం 20 శాతం పెరుగుతోంది. ఆర్థిక చిక్కుల్లో పడిన డ్రాక్వా సంఘాల రుణాలను అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని అన్నారు. ఇంకా చంద్రబాబు ఇచ్చిన ఇలాంటి హామీలు చెప్పుకుంటూ పోతే నాలుగు పేజీలు ఉన్నాయి. ఏడాదిలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఒక్కసారి మీ గుండెల మీద చేతులు వేసుకుని చెప్పమని అడుగుతున్నా. ఏ ఒక్కరూ కూడా సంతోషంగా లేని పరిస్థితి. రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేస్తానన్నారు ఈ పెద్ద మనిషి. రైతు రుణాలు, పొదుపు సంఘాలకు ఇవ్వాల్సిన డబ్బులను బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీంతో బ్యాంకులు వడ్డీలేని రుణాలను ప్రజలకు ఇవ్వడం లేదు. మన అందరి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఏం చేయబోతున్నాం అన్న విషయం చెబుతున్నా. అక్కచెల్లమ్మలకు పొదుపు సంఘాల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తాం. నాలుగు దఫాల్లో ఆ డబ్బును నేరుగా మీ చేతికే ఇస్తాం. బ్యాంకులకు ఇవ్వం. రెండో వైపున ఇవాళ చంద్రబాబు హయాంలో సున్నా వడ్డీ పథకం అమలు కావడం లేదు.సున్నా వడ్డీ పథకం మనకు కావాలి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పొదుపు సంఘాలు బ్యాంకులకు చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రతి ఏడాది కచ్చితంగా కడతామని చెబుతున్నాం. ప్రతి ఒక్కరూ లక్షాధికారి కావాలన్నదే నాన్నగారి కల. అందుకు సున్నా వడ్డీ రుణాలను మహిళలు వినియోగించుకోవాలి. ఇవాళ మన పిల్లల్ని ఇంజనీర్లుగా, డాక్టరు చదువులు చదివించాలంటే భారీగా ఖర్చు అవుతోంది. ప్రభుత్వం రూ. 35 వేలు ముష్టివేసినట్లు ఇస్తోంది. ఫీజులు చూస్తే లక్ష పైన ఉన్నాయి.మిగిలిన డబ్బు ఎక్కడి నుంచి తెస్తారు తల్లిదండ్రులు.

రేపొద్దున దేవుడు ఆశీర్వదించి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంజనీరింగ్, డాక్టర్ ఇలా ఏ చదువైనా ప్రభుత్వమే చెప్పిస్తుంది. ఫీజులకు ఎన్ని లక్షలైనా భరిస్తాం.మీ పిల్లల్ని ఇంజనీర్లు, డాక్టర్లు చేయడమే కాదు. హాస్టల్స్‌లో ఉండి చదవడానికి ప్రతి పిల్లాడికి, ప్రతి పాపకు సంవత్సరానికి 20 వేలు ఇస్తాం. పిల్లలు గొప్పగా చదవగలుగుతారు. పెద్ద చదువులకు పిల్లల కింది చదువులు బలంగా ఉండాలి. చిట్టిపిల్లల్ని బడికి పంపించినందుకు తల్లులకు సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తాం. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏపీలో 32 శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారు. అక్షరాస్యతను పెంచడానికి ఈ కార్యక్రమం చేపడతాం. ఆ రోజు ఎన్నికలప్పుడు ఇల్లు కట్టిస్తానన్నాడు బాబు. ఒక్క ఇల్లూ కట్టించలేదు. ఒకవేళ కట్టించిన ఒకటీ, రెండు ఇళ్లను జన్మభూమి కమిటీలు పంచుకున్నాయి.

దమ్ముంటే ఎంపీలతో ఇప్పుడే రాజీనామాలు చేయించు
రాష్ట్ర హెూంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప



కాకినాడ,సూర్యబ్యూరో: జగన్‌మోహన్ రెడ్డికి దమ్ముంటే ప్రత్యేక హోదా కోసం తమ ఎంపీలతో ఇప్పుడే రాజీనామాలు చేయించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం కాకినాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ కపట నాటకాలను ఆడుతున్నారన్నారు. కాగా కాపు రిజర్వేషన్ల మీద డీవోపీటీ అభ్యంతరాలపై కాపుల రిజర్వేషన్లపై ఆందోళన అవసరం లేదని సీఎం చెప్పారన్నారు. కేంద్రంలో డివోపీటీ ఓ శాఖ మాత్రమే నని, కాపు రిజర్వేషన్లకు ఎటువంటి ఇబ్బంది లేద చినరాజప్ప అన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక తెలంగాణ సాధ్యం

భానుపురి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక తెలంగాణ సాధ్యమని 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్‌పద్మవతి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సాంస్కృతిక సేన అధ్యక్షులు ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన ఆవిర్భవ సభలో వారు హాజరై మాట్లాడారు. నాలుగు సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయడమే కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన లక్ష్యంగా పనిచేస్తుంన్నారు. ఎంతో మంది విద్యార్థులు బలిదనాలపై చలించి ఆరవై ఏండ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే సమాజిక తెలంగాణ సాధ్యం అని అన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ఆటపాటలతో నాటికల ద్వార ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కోరారు. అనంతరం సాంస్కృతిక సేన పాటల సీడిలను ఆవిష్కరించారు. అంతకు ముందు పట్టణంలో ఆర్డీఆర్ నివాసం నుంచి భారి సంఖ్యలో కళాకారులు నృత్య ప్రదర్శనలతో జిల్లా కేంద్రంలో పలు కూడలలో ప్రదర్శనలు చేస్తు గాంధి పార్క్ లో నిర్వహించిన సభకు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, గుడిపాటి నర్సయ్య, చకిలం రాజేశ్వర్‌రావు, గోపగాని వెంకట నాయరాణగౌడ్, బైరు వెంకన్న, యండి. షాహిన్‌బేగం, అంజద్‌అలీ, అంగిరేకుల నాగార్జున, అబ్దుల్ రహీం, వడెపల్లి రవి, వల్దాస్ దేవేందర్, వెలుగు వెంకన్న, బత్తుల రమేష్ తదితరులు పాల్గోన్నారు.

లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

- తెలంగాణ ఉద్యమంలో లంబాడీల పాత్ర మరువలేనిది
- సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా ముందకు సాగాలి
- రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్



కరీంనగర్–సూర్యప్రతినిధి : గొప్ప సేవాతత్వం గల లంబాడీల ఆరాధ్య దైవం అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప మహనీయుడని రాష్ట్ర ఆర్థిక, పౌరసరాలశాఖ మంత్రి ఈటెల రాజేంథర్ అన్నారు. గురువారం సప్తగిరి కాలనీలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 279వ జయంతి ఉత్సవాలకు మంత్రి ముఖ్య అతిథిగా హజరైనారు. ముందుగా మంత్రి హోమంలో పాల్గోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో లంబాడీల పాత్ర మరువలేనిదని మంత్రి అన్నారు. అందుకే ప్రభుత్వం దేశంలోనే మొదటి సారిగా రాష్ట్రంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారకింగా జరుపుకుంటున్నామని తెలిపారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప సేవాతత్వం గల వారని, పశుపోషణ కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని మంత్రి అన్నారు. ఎవరికి తలవంచకుండా సమాజాంలో ఆత్మగౌరవంతో బతికిన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అన్నారు. ఐక్యత, ధర్మం, న్యాయం పట్ల అకంటిత దీక్షా దక్షితలు ఉండాలని బోధించేవారని మంత్రి అన్నారు.లంబాడీలను ఐక్యపరిచి వారి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. సమాజంలో అనిచివేయబడిన జాతి బిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. అందులో భాగంగా కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పేద ఆడపిల్లల వివాహాలకు 75,116 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి వరంగల్ జిల్లా తండా నిద్ర కార్యక్రమంలో భాగంగా తండాలో ఇళ్లు కాలిపోయి రెండు పెళ్లిలు ఆగిపోయాయని తెలుసుకొని ఈ కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని మంత్రి తెలిపారు. ఎస్సి, బీసి, ఎస్టి, మైనారిటి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు రాష్ట్రంలో 500లకు పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మంత్రి తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులకు సన్నబియ్యం భోజనం ప్రవేశపెట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మంత్రి తెలిపారు. పేద కుటుంబాల పిల్లలు ఇతర దేశాలలో పై చదువులకు వెళ్టుకు 20లక్షల రూపాయాల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. తండాలలో విద్యుత్ బిల్లులను రద్దు చేసామని తెలిపారు. మరెన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయా లేదా అనేది ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని సూచించారు. కరీంనగర్‌లో ఉజ్వల పార్కు వద్ద గిరిజన భవన నిర్మాణానికి కోటి రూపాయాలు మంజురు చేసినట్లు మంత్రి తెలిపారు. శాసన మండలి సభ్యులు నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప మహనీయుడని అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మనిషి శ్రేయస్సు, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేసేవారని అందుకే వారు చరిత్రలో మిగిలి పోయారని అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవాగునాలను అందరు అందిపుచ్చుకోవాలని, సమాజాంలో అందరు సమానాంగా జీవించాలని సూచించారు. లంబాడీలు అందరు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలను గొప్పగా జరుపుకుంటారని అన్నారు.

శాసన సభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పవిత్ర హృదయం ఉన్నమహావ్యక్తి అన్నారు. లంబాడీల భాష ఏ రాష్ట్రంలోనైనా ఒకటే అని లంబాడి భాష,రాజస్థానీ భాష ఒకేలా ఉంటాయని అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మానవత్వం ఉన్న వ్యక్తిన్నారు. ఎదుటివారికి సహాయం చేయాలనేది వీరి ఆశయమని అలాంటి గొప్ప మహనీయుని గురించి అందరు తెలుసుకోవాలని సూచించారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా అందరు ముందుకు సాగాలని అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భవనాన్ని త్వరగా నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అశోక్‌కుమార్, కార్పోరేటర్లు రూప్ సింగ్, వైసునీల్‌రావు, గిరిజన నాయకులు తిరుపతినాయక్, భీమా సాహెబ్, రాందాస్‌నాయక్, కిషన్‌నాయక్, మహేష్‌నాయక్, ఇతర గిరిజన నాయకులు తదితరులు పాల్గోన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ మహనీయుడు



- రాష్ట్రంలో ఎన్నారై సేవలు అభినందనీయం
- రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి
- రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి పుస్తకాల పంపిణీ
- టిఆర్ఎస్ ఎన్నారై సెల్ అధికార ప్రతినిధి రాజ్‌కుమార్



వరంగల్‌రూరల్ సూర్య ప్రతినిధి,మేజర్‌న్యూస్‌: ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణను సాదించి నేడు రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ మహనీయుడని రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సదర్భంగా టిఆర్ఎస్ ఎన్నారై సెల్ ఆద్వర్యంలో వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలంలో రక్తధాన శిభిరం నిర్వహించనుండగా గురువారం జిల్లా కేంధ్రంలో రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, టిఆర్ఎస్ ఎన్నారై సెల్ అదికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్‌లు రక్తధాన శిభిరం గోడ పత్రికను అవిస్కరించారు. అలాగే దుగ్గొండి మండలం మల్లంపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విధ్యార్థులకు స్టడిమెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈసంధర్బంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లడుతూ రాష్ట్ర సాధనతో పాటు బంగారు తెలంగాణ సాదించడంలో ముఖ్య భూమిక పోషిస్తూ ప్రజలకు , ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులకు పుస్తకాలు, మౌళిక వసతులు కల్పించడంలో పాలుపంచుకుంటున్న టిఆర్ఎస్ ఎన్నారై విభాగం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రక్తధానం వలన నిండు ప్రాణాలను కాపాడుకోవచ్చని కెసిఆర్ జన్మదినం సందర్బంగా చేపట్టిన రక్తదాన శిభిరంలో అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. టిఆర్ఎస్ ఎన్నారై సెల్ అదికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విధ్యార్థులు చదువుకుంటారనే ఉద్దేశ్యంతో వారి విధ్యను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, పదవ తరగతి విధ్యార్థులకు స్టడిమెటీరియల్స్ అందిస్తున్నామని తెలిపారు. ఇష్టంతో చదువుకుంటూ ఉన్నతులుగా ఎదగాలని విధ్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమాలలో దుగ్గొండి ఎంపిడిఓ పల్లవి, సర్పంచ్ బైరి లలిత, ఎంపిటిసి శ్రీలత, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీనివాస్, మోడెం విధ్యాసాగర్,చందూగౌడ్, సతీష్, వేణు, రమేష్, యాదగిరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఆదుకుంటోంది కేంద్రమే.. చర్చకు సిద్ధం : సోము వీర్రాజు



కొవ్వూరు, మేజర్‌న్యూస్ : మేజర్‌న్యూస్ రాష్ట్రాభివృద్దికి కేంద్రం త్రికర్ణ శుద్దితో పనిచేస్తుందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. గురువారం కొవ్వూరులో విలేకర్లతో మాట్లాడుతూ విభజన చట్టంలో పొందు పరిచిన అంశాలను 90 శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. నిట్‌లో 100 సీట్లుకు బదులుగా మొదటి సంవత్సరానికి 400 సీట్లు కేటాయించటం జరిగిందన్నారు. రెవిన్యూ లోటు రూ. 16 వేల కోట్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా కేంద్రం రూ. 12 వేల కోట్లు ఇస్తామన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారన్నారు. మొదటి సంవత్సరంలోను రూ.4 వేల 600 కోట్లు కేంద్రం నిధులు అందించిందన్నారు. 2020 నాటికి రాష్ట్రానికి రూ.30వేల కోట్లు రెవిన్యూ లోటు కేంద్రం ప్రభుత్వం అందించనుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాకి గడిచిన రెండు సంవత్సరాల్లో రూ. 5 వేల కోట్లు నిధులు ఇవ్వటం జరిగిందన్నారు. 2019 నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దుగ్గిరాజు పట్నం పోర్టుకు సంబంధించి బడ్జెట్‌లో పరిశీంచాలని సూచించటం జరిగిందన్నారు. పోర్టు నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని నివేదించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించిందన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు సంబందించి తుది నిర్ణయం రైల్వే బోర్డుదేనన్నారు. రైల్వే జోన్, దుగ్గిరాజుపట్నం పోర్టు, కడప ఉక్కు ప్యాక్టరీ అంశాలు సంక్లిష్టమైనవన్నారు. నరేంద్రమోఢీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో కోటి ఎల్ఈడి బల్బులు నిరంతరం 24 గంటలు కరెంటు అందించిందన్నారు. ప్రస్తుతం సో లర్ ప్రాజెక్టల తయారిపై ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. చంద్రన్న భీమకు సంబందించి రూ. 169 కోట్లు కేంద్రం నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు నిర్వాహణకు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. చంద్రన్న బాటకు ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 29 వేల కోట్లుతో రోడ్ల నిర్మాణం చేపట్టటం జరిగిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని అందిస్తామని,రైతు రుణమాఫీ, డ్వాక్ర రుణమాఫీ 22 కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చుతామని 22 ఫెడరేషన్‌లు ఏర్పాటుచేస్తామని అధికారంలోకి వచ్చి ఏమి చేసారని ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్దికి అవసరమైన అన్ని సదుపాయాలు కేంద్రం సమకూర్చిందని అన్నారు. దీనిపై ఎటువంటి చర్చకైన తాను సిద్దమని సవాల్ విసిరారు. వెనుకబడిన జిల్లాలకు 21 కోట్లు అందించాల్సి ఉండగా 1050 కోట్లు అందించటం జరిగిందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హెరిటేజ్ అమృత పథకం ద్వార నిధులు కేటాయించామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ సెంటిమెంట్‌తో అదికారంలోకి వచ్చారని రాష్ట్రంలో ప్రత్యేక హోత పేరుతో సెంటిమెంట్‌ను చిత్రీకరిస్తున్నారని అన్నారు. ప్రత్యేక హోద ఒక ఆర్థిక పరమైన అంశమని అన్నారు. 9 సంవత్సరాల కాంగ్రెస్ హయంలో ఏం చేసారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేడు పాదయ్త్రాలు చేపట్టే నైతిక విలువలు వారికి లేవన్నారు. మరో పక్క ఎంపీలు రాజీనామ చేస్తాననటం దేనికోసమని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రరాష్ట్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఎం చేసిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాసవర్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు జి.ముత్యాలరావు, పరిమి రాధ, పిక్కి నాగేంద్ర, పి. మురళీకృష్ణ తదితరులుపాల్గోన్నారు.

విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థులకు సాయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థులకు రూ. 20 లక్షల సాయం అందిస్తున్నట్లు మంత్రి మహేందర్ రెడ్డి తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లాలోని తాండూరులో సేవాలాల్ మహా రాజ్ 279 జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో కలెక్టర్ జలీల్ పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ మహా రాజ్ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి... గిరిపుత్రుల ఆరాధ్య దైవం స్ఫూర్తితో గిరిజనులు చైతన్యం, అభివృద్ధి సాధించాలన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. 500 జనాభా గల ప్రతి గిరిజన తండాను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేస్తామన్నారు. తాండూరులో సకల సౌకర్యాలతో అధునాతన బంజారా భవన్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు మంత్రి ప్రకటించారు.

పొన్నాల సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

హైదరాబాద్, మేజర్‌న్యూస్: జనగామ నియోజకవర్గంలోని వివిధ పార్టీల చెందిన 200 మంది నాయకులు మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వార్ని లక్ష్మయ్య పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. గురువారం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పీస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పి.సి.సి. ఉపాధ్యక్షులు కుమార్ రావు, పీసీసీ అధికార ప్రతినిదులు కొనగాల మహేశ్, మానవతా రాయ్, తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ యాదవ్ తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు అద్దంకి దయాకర్, తెలంగాణ బి.సి. సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, మున్నూరు కాపు జాక్ అధ్యక్షుడు కొండా దేవయ్య, రంగారెడ్డి డి.సి.సి. క్యామ మల్లేష్ , సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ వర్మ, తెలంగాణ మళయాలి సంఘం ప్రెసిడెంట్ లిబి బెంజమిన్ అనేక మంది తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ ముందు అందరు ఒక్కటే


బాధితురాలికి న్యాయం చేస్తాం : నన్నపనేని



కొవ్వూరు, మేజర్‌న్యూస్: కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో గత 15 రోజులుగా తన భర్తతో కావురం కోసం న్యాయ పోరాట దీక్ష చేపడుతున్న బండి ఉమామహేశ్వరిని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి పరామర్శించారు. రాజకుమారి దీక్ష శిబిరానికి రావటంతో భాదితురాలు ఉమామహేశ్వరి ఒక్కసారిగా రాజకుమారి కాళ్ళ మీద పడి ఏడుస్తు నాకు న్యాయం చేయాలంటు రోదించింది. దీంతో రాజకుమారి భాదితురాలిని సముదాయించారు. అనంతరం ఉమామహేశ్వరితో రాజకుమారి ఏకంతంగా సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా గత 15 రోజులుగా భర్త సుబ్బారావు కోసం న్యాయ పోరాటం చేస్తున్న మహిళలు రక్షణ కల్పించటంలో ప్రభుత్వం యంత్రాంగం విఫలం చెందిందని కోపావేశాలుతో జనసేన మహిళ సంఘాలు ఉమామహేశ్వరి బందువులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒక దశలో రాజకుమారి గో బాగ్ అంటు నినాదాలు చేపట్టారు. దీనిపై రాజకుమారి బయటకు వచ్చి ఆందోళన కారులను సమూదాయించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మహిళ కమిషన్ చైర్మన్‌గా భాద్యతలు తీసుకున్న రెండు సంవత్సరాల్లో ఎక్కడ కూడ ఇటువంటి పరిస్థితి రాలేదన్నారు. కమిషన్‌కు నెలకు 180 కేసులు నమోదవుతుంటాయని రోజుకు 1 నుండి 30 కేసులు వరకు రిజిస్ట్రేషన్‌లు అవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎ ంతో మంది మహిళలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళ కమిషన్ నేరుగా బాదితుల కోసం రావటం దీన్ని అలుసుగా తీసుకోవటం మంచిదికాదన్నారు. కమిషన్ కుల, మతాలకు అతీతంగా నియమించిందని ఈ కమిషన్ ద్వార ఎంతో మంది మహిళలకు న్యాయం జరిగిందన్నారు. ఉమామహేశ్వరి తన భర్త సుబ్బారావు ఉమామహేశ్వరికి తన భర్త సుబ్బారావు ఉన్న సమస్యలపై కోర్టు ద్వార నోటీసులు పంపించారని కోర్టులో ఉన్న కేసులను మహిళ కమిషన్ చేపట్టటం జరగదన్నారు. అయినప్పటికి భాదితురాలు ఉమామహేశ్వరికి న్యాయం చేయటానికి మహిళ కమిషన్ చైర్మన్‌గా ఇక్కడకు వచ్చానన్నారు. అయితే తన భర్త సుబ్బారావును రప్పించి కౌన్సిలింగ్ ఇవ్వటం సమస్యను పరిష్కార దిశగా కమిషన్ నడుస్తుందన్నారు. దీనికి రెండు రోజులు పాటు సమయం పడుతుందన్నారు. తన భర్త సుబ్బారావు చర్చలకు రాకపోతే కమిషన్ ఆధ్వర్యంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. భాదితురాలు ఉమామహేశ్వరి తన భర్త చేతిలో పూర్తిగా మోసపోయిందని దీని వెనుక భర్త సుబ్బారావుది తప్పు లేక బందువుల తప్పులను పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఉమామహేశ్వరికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిషన్ సభ్యురాలు సింగినీడి రాజ్యలక్ష్మీ, డిఎస్‌పి ఎస్.వెంకటేశ్వరరావు, ఎంఆర్‌వో కె.విజయకుమార్, సిఐ శరత్‌రాజ్‌కుమార్, నిడదవోలు సిఐ బాలకృష్ణ, సీడీపీవో, ఇన్‌చార్జ్ పీడీ కె.విజయకుమారి, కొవ్వూరు సీడీపీవో వైబిటి సుందరి, గాయత్రి వెంకటేశ్వరరావు, ఎస్ఐలు గ్రామస్తులు మహిళ సంఘాల నాయకురాలు పాల్గోన్నారు.

కాపు రిజర్వేషన్లపై ఆందోళన అవసరం లేదు

ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, సూర్య ప్రతినిధి : డీవోపీటీ అభ్యంతరాలపై కొందరు విమర్శలు చేస్తున్నారని, కాపు రిజర్వేషన్లపై ఆందోళన అవసరం లేదని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని, 9వ షెడ్యూల్‌లో చేర్చి కాపు రిజర్వేషన్లు ఇవ్వవచ్చని, మరోసారి కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని ఆయన అన్నారు. ఏపీకి అన్యాయం చేసిన కాంగ్రెస్ నేతలను, జేఎఫ్‌సీ మీటింగ్‌కు పిలవడం బాధాకరమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

'చంద్రబాబు వల్లే కాపులకు అన్యాయం'




కాకినాడ,మేజర్‌న్యూస్ : కాపు రిజర్వేషన్ల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి చిత్తశుద్ధి లేదని మరోసారి రుజువైందని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు మండిపడ్డారు. చంద్రబాబు వల్లే కాపులకు అన్యాయం జరుగుతోందని ఆయన విమర్శించారు. కాగాకాపు రిజర్వేషన్ల అంశానికి కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన గురువారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ కాపు రిజర్వేషన్లపై ఇందుకు డీఓపీటీ కేంద్ర హోంశాఖకు రాసిన లేఖే ఉదాహరణ అని అన్నారు. చంద్రబాబు చేసిన తీర్మానంలో పసలేదని డీవోపీటీ చెప్పిందని, మంజునాథ కమిషన్ తన నివేదిక ఇవ్వకముందే చంద్రబాబు హడావుడిగా కాపు రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. అందుకే ఆ తీర్మానంపై డీవోపీటీ అభ్యంతరం వ్యక్తం చేసిందన్నారు. చంద్రబాబు మరోసారి కాపులకు ద్రోహం చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో కాపులకు బీసీ రిజర్వేషన్లు రాకుండా చేస్తున్నారని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు

'సీఎం చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకుంటారు'



ఏలూరు,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదా సాధన కోసం తమ పార్టీ లోక్‌సభ సభ్యులతో రాజీనామా చేయిస్తానని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఏపీ మంత్రులు మండిపడుతున్నారు. తాజాగా గురువారం ఏలూరులో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ జగన్ చేస్తోన్న పాదయాత్రకు స్పందన కరవైందని, అందుకే రాజీనామాల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. తమ ఎంపీలు రాజీనామా చేస్తారని జగన్ చాలా సార్లు చెప్పారని, ఇప్పటివరకు చేయలేదని ప్రత్తిపాటి విమర్శించారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి రాజీనామాపై అస్సలు మాట్లాడడం లేదని, ఆయన మోదీతో లాలూచీ పడ్డారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు మార్చి 5 వరకు డెడ్ లైన్ పెట్టారని, ఆయన ఓ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఏపీ అభివృద్దికోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

'రాష్ట్రాన్ని మోడీ మోసం చేశారు'



అనంతపురం, సూర్యబ్యూరో: ఏపీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిం దేమీ లేదని టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రూ. 10 కోట్ల విలువ చేసే రైల్వే జోన్ నే ఇవ్వలేని మోదీ రాష్ట్రానికి ఇంకేం చేస్తారని ప్రశ్నించారు. వాస్తవానికి రైల్వే జోన్ వల్ల ఏపీకి వచ్చేదేమీ లేదని చెప్పారు. రాష్ట్రానికి మోదీ మోసం చేశారని మోదీని నమ్మి చంద్రబాబు మోసపోయారని తెలిపారు. బీజేపీ తీరు దారుణంగా ఉందని ఆ పార్టీ పేరు చెబి తేనే తనకు ఒళ్లు మండుతోందని అన్నారు. బీజేపీతో స్నేహం టీడీపీకి అవసరం లేదని కానీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ పార్టీతో మరికొంత కాలం కలిసి ఉండాల్సిఉందని చెప్పారు. చంద్రబాబును చూసి మోదీ భయపడినట్టున్నారని చంద్రబాబు ఎదిగితే తనకు ప్రమాదమని మోదీ భావించి ఉండవచ్చని అన్నారు. బీజేపీతో చేయి కలిపేందుకు వైసీపీ అధినేత జగన్ నానా ప్రయత్నాలు చేస్తున్నారని అయినా జగన్ తో చేయి కలిపేందుకు బీజేపీ ఇష్టపడదని జేసీ చెప్పారు. మోదీ, జగన్ లను దెబ్బతీసేందుకు ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని చెప్పానని కానీ, చంద్రబాబు అందుకు ఒప్పుకోలేదని తెలిపారు. ఎంపీల రాజీనామా పేరుతో జగన్ మళ్లీ డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. ఎంపీలతో రాజీనామాలు చేయిస్తామని రెండేళ్ల క్రితం చెప్పిన జగన్ ఎందుకు రాజీనామాలు చేయించలేదని ప్రశ్నించారు. పార్లమెంటు సమావేశాలు ముగిసిన తర్వాత ఇక ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదనే ధైర్యంతోనే మళ్లీ రాజీనామాల డ్రామాను స్టార్ట్ చేశారని ఎద్దేవా చేశారు.


'నగదు నిల్వలు పెంచండి'



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో కరెన్సీ కష్టాలు వెంటాడు తున్నాయని, తక్షణమే నగదు నిల్వలను పెంచాలని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు కోరుతున్నాయి. నోట్ల రద్దు ప్రభావం వల్ల నేటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో నగదు నిల్వలు లేకుండా పోయాయంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నగదు నిల్వలను పెంచాలని సీఎం చంద్ర బాబు నాయు డు కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీని కోరారు. ఈమేరకు రూ. 5 వేల కోట్ల కరెన్సీ విడుదల చేయాలని ఆయన అరుణ్‌జైట్లీకి లేఖ రాశారు. చంద్ర బాబు లేఖ రాసిన 24గంటలు గడవక ముందే టీఆర్ఎస్ ఎంపీ వినోద్ కూడా జైట్లీకి ఒక లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బ్యాంకుల్లో, ఏటీఎంలలో నగదు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

టీఆర్ఎస్‌కు ఎందుకు ఓటెయ్యాలో హరీష్ చెప్పాలి

టీ–పీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కులేదన్న మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని టీ–పీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్ అన్నారు. అసలు టీఆర్ఎస్ పార్టీ కి ప్రజలు ఎందుకు ఓటెయ్యాలో హరీష్ రావు సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రజలకు ఎం చేశారని ఓటె యాలని ఆయన ప్రశ్నించారు. టీఆరెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు మరో తప్పిదం చేసిన వారు అవుతారన్నారు. అబద్దలతో పుట్టిన పార్టీ ఏదైనా ఉన్నదంటే అదొక్క టీఆరెస్ పార్టీనేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని దళితులను మోసం చేసిన పార్టీ టీఆరెస్‌అని ఆయన విమర్శించారు. ఉద్యమసమయంలో దొంగ దీక్షలతో ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రైవేట్ స్కూల్లో ఫీజు నియంత్రించలేని అసమర్థ పార్టీ టిఆర్ఎస్ అని ధ్వజమెత్తారు. రేషన్ షాపులను ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారన్నారు. ఈ పార్టీలో ఉద్యమకారులు ఇప్పుడు లేరని, ఉద్యమ ద్రోహులు ఉన్నారన్నారు.

కబ్జా కోరల నుండి విజయవాడ నగరాన్ని కాపాడుకుందాం

విజయవాడ, సూర్య బ్యూరో : భూకబ్జా కోరల నుండి రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమం సాగించడం ద్వారా విజయవాడ నగరాన్ని కాపాడు కోవాలనే పిలువుతో సి.పి.ఐ. నగర సమితి ఆధ్వర్యంలో గురువారం నగరంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నేతలు, భూకబ్జాల బాధితులైన లక్ష్మారెడ్డి, రామిరెడ్డి కోటేశ్వరరావు కుటుంబాలతో సహా పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సి.పి.ఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ కాదేదీ కబ్జాలకు అనర్హం అన్న రీతిలో విజయవాడ నగరంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల అండదండలతో యధేచ్ఛగా భూకబ్జాల పర్వం కొనసాగుతుందన్నారు. ఇటీవల పటమటలో ఒక ఇంటిని కబ్జా చేసిన సంఘటనలో వెనువెంటనే స్పందించిన పోలీసు యంత్రాంగం నివారణ చర్యలు చేపట్టిందని, అయితే రాజధాని విజయవాడలో గత కొంతకాలంగా జరుగుతున్న ఆక్రమణలు, అవినీతి దందాలు, స్వతంత్ర్య సమర యోధుని భూమి కబ్జా ఘటనలో సాక్షాత్తూ సెంట్రల్ ఎమ్మెల్యే సతీమణి పై సిఐడి అధికారులు ఎ8 ముద్దాయిగా కేసు నమోదు చేసినా, ఇప్పటికీ ఎటువంటి చర్యలు లేకపోవ డం పోలీసు యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్ళు ఏ మేరకు ఉన్నాయో అవగతమౌతుందని అన్నారు. పాయకాపురం, సత్యనారాయణపురం కార్పొరేటర్లు సెంట్రల్ ఎమ్మెల్యేకు బినామీలుగా మారి బాహాటంగానే అవినీతిదందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం సిటీ కోఆర్డినేటర్ డి. కాశీనాథ్, మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు మల్లాది విష్ణూ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మీసాల రాజేశ్వరరావు, ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు పోతిన వెంకట రామారావు, మాజీ డిప్యూటీ మేయర్ సిరివురవు ఫిలిప్స్ గ్రిటన్, వైసిపి ఫ్లోర్‌లీడర్ బండి పుణ్యశీల, తదితరులు పాల్గొన్నారు.



నీళ్లిచ్చి పంటలను కాపాడాలి

- కృష్ణా, గోదావరి బోర్డుల అంశాలపై చర్చ
- ముఖ్య కార్యదర్శులు, చీఫ్ ఇంజనీర్లు హాజరు
- 7 ప్రాజెక్టులను 2018 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యం
- జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా

అమరావతి, సూర్య బ్యూరో : కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పరిధిని విస్తరించి కాల్వ చివరి భూములకు నీళ్లు అందించి పంటలను కాపాడాల్సిన అవసరం ఉందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం ఢిల్లీలో ప్రధాన మంత్రి క్రిషి సించాయి యోజన పై కేంద్ర జల వనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నిర్వహించిన సమీక్షా సమావేశంలో కృష్ణా, గోదావరి బోర్డులకు సంబంధించి పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశాన్ని యూ.పీ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించగా దీనికి ఏపీ, తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్య కార్యదర్శులు, చీఫ్ ఇంజనీర్లు హాజరవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ బచావత్ ట్రిబ్యూనల్ తర్వాత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్‌లో వాదనలు ఈ రోజుకూ కొనసాగుతున్నా యన్నారు. సుప్రీంకోర్టులో, ట్రిబ్యూనల్‌లో వచ్చిన తీర్పులపై వాదనలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. ఏపి విభజన చట్టంలో ఉన్నట్లు కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు పరిధిని నిర్ణయించాలని సమావేశంలో అధికారుల ధృష్టికి తీసుకువచ్చామన్నారు. త్వరలో ఆఫెక్స్ కౌనిల్స్‌ను పిలవాలనే అధికారుల ఆలోచనగా ఉందన్నారు. కె.ఆర్.ఎం.బి. పరిధిని నిర్ణయించి చివరి ఆయుకట్టు వరకు నీరు అందేలా ఇరు రాష్ట్రాల అధికారులు పర్యవేక్షిస్తారన్నారు.

ఈ ఏడాది నాగార్జునసాగర్ కాల్వల ఎడమ, కుడి కాలువల క్రింద చివరి ఆయుకట్టు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. అలా జరగకుండా చట్టంలో ఉన్నట్లు అమలు చేయాలని మా ఇంజనీరింగ్ అధికారులు కేంద్ర జలవనరుల శాఖ అధికారుల ధృష్ణికి తీసుకువెళ్ళారన్నారు. గోదావరిలో నీటి లభ్యత లెక్కలు త్వరగా తేల్చి వచ్చే సమావేశానికి ఆ లెక్కలు తీసుకురావాలని చెప్పారన్నారు. క్రొత్త ప్రాజెక్టులకు సంబంధించి కె.ఆర్.ఎం.బి, జి.ఆర్.ఎం.బి కి వెంటనే ఇవ్వాలని చెప్పారన్నారు. పట్టిసీమ, పురుషోత్తమపట్నం, పోలవరం ప్రాజెక్టులు



వచ్చేలోపు ఉపయోగపడే ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి డి.పి.ఆర్‌లు అందించామని, మిగిలిన ప్రాజెక్టుల డి.పి.ఆర్‌లు త్వరలో ఇవ్వాలని చెప్పారన్నారు. దశాబ్ద కాలం క్రితం 8 ప్రాజెక్టులను 1800 కోట్ల రూపాయలతో ప్రారంభించారని, వాటికి కేంద్రం నుంచి 498 కోట్ల రూపాయులు వచ్చాయన్నారు. అందులో ఒక ప్రాజెక్టు పూర్తికాగా, మిగిలిన 7 ప్రాజెక్టులను 2018 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర అధికారులు కేంద్ర అధికారులు అడిగిన అన్ని విషయాలకు సరైన వివరాలు అందిస్తున్నారని, నీటి లెక్కలు తదితర విషయాలు పై వివరించంటం జరిగిందన్నారు.

అటవీ విస్తీర్ణం వృద్ధిలో ఏపీకి ప్రథమ స్థానం



- ఏపీలో ప్రపంచ స్థాయి జంతు ప్రదర్శన శాఖ ఏర్పాటు
- అటవీ శాఖ అతిథి గృహాల ఆధునికీకరణ పనులు వేగవంతం
- ఎర్రచందనం అక్రమ రవాణాకు చెక్ పట్టేందుకు చర్యలు తీసుకోవాలి
- అధికారులతో రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు

అమరావతి, సూర్య ప్రతినిధి : అమరావతిలో ప్రపంచ స్థాయి జంతు ప్రదర్శన శాల ఏర్పాటు చేయడానికి స్థల ఎంపిక, డిపీఆర్‌లు సిద్ధం చేయాల్సిం దిగా పీసిసిఎఫ్ మల్లిఖార్జునరావును మంత్రి శిద్ధా రాఘవరావు ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం లోని తన ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. 10వ విడత ఎర్రచందనం అమ్మకాలకు సంబంధించి ఏప్రిల్ నెలలో టెండర్లు పిలువనున్నట్లు తెలిపారు. జూ అథారిటీ ఆఫ్ ఇండియా (జాప్) రాష్ట్ర స్థాయి సమావేశం త్వరలోనే జరుగుతుందని, అటవీ శాఖ రాష్ట్ర స్థాయి సమావేశం ఈ నెలాఖరున నెల్లూరులో జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్నీ అటవీ శాఖ అతిథి గృహాల ఆధునీకరణ పనులు ప్రారంభమై నట్లు వెల్లడించారు. అటవీ విస్తీర్ణం వృద్ధిలో (2,141 చ.కి.మీ) దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, పిసిసిఎఫ్ మల్లిఖార్జునరావును ఈ సందర్భంగా అభినందించారు. తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో అటవీ విస్తీర్ణం వృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించవల్సిందిగా సూచించారు.

రాష్ట్రంలోని అన్నీ గోడౌన్లలో గల ఎర్రచందనం నిల్వలను తిరుపతిలోని గోడౌన్‌కు తరలించడంతోపాటు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

ఎసిబికి చిక్కిన అటవీ శాఖ బీట్ ఆఫీసర్

రూ. 30 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత




ఏలూరు, సూర్య బ్యూరో: అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)కి మరో అవినీతి తిమింగళం చిక్కింది. జిల్లా కేంద్రమైన ఏలూరులో గురువారం సాయంత్రం ఏలూరు రేంజ్ వన్యప్రాణి సంరక్షణ (అటవీ శాఖ, వైల్డ్ లైఫ్)శాఖ బీట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కాటుబోయిన శ్రీకాంత్ దెందులూరు మండలం దోసపాడు గ్రామానికి చెందిన మోదూరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి నుండి రూ.30 వేల లంచం తీసుకుంటుండగా ఎసిబి డిఎస్‌పి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో సిఐలు యుజె విల్సన్, శ్రీనివాస్ తదితరులు వలపన్ని పట్టుకు న్నారు. స్థానిక విజయ విహార్ సెంటర్‌లోని ఒక షాపులో లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారు లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కాలువల్లో చేపలు పట్టుకోవడానికి శ్రీకాంత్‌ను అనుమతి కోరగా అతడు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో వెంకటేశ్వరరావు ఎసిబిని ఆశ్రయించాడు. దీనితో ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. శ్రీకాంత్ నుండి చేతి వేలిముద్రలు సేక రించి, నగదును స్వాధీనం చేసుకున్నారు. అతని నుండి వెంకటేశ్వరరావు నుండి స్టేట్‌మెంట్లు రికార్డు చేసారు. శుక్రవారం అటవీ శాఖ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్‌ను కోర్టులో ప్రవేశ పెడుతున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పించిన టిటిడి ఈవో



తిరుమల, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్ర స్వామివారి కల్యాణం జరుగనున్న నేపథ్యంలో టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ దంప తులు పట్టువస్త్రాలు సమర్పిం చారు. కల్యాణం సందర్భంగా శివ పార్వతుల ఉత్సవమూర్తులకు ఈ పట్టువస్త్రాలను అలంకరించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి ఈవో దంపతులకు శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వ హణాధికారి శ్రీమతి భ్రమరాంబ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం లోని వినాయకస్వామి, సుబ్రమణ్యస్వామివారిని మొదట దర్శించుకున్నారు. అనంతరం అలంకార మండపంలో జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను సమర్పిం చారు. ఆ తరువాత స్వామి, అమ్మవారి మూలమూర్తులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ఓఎస్‌డి శ్రీ పాల శేషాద్రి, బొక్కసం బాధ్యులు శ్రీగురురాజా రావు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1న శ్రీ కుమారధార తీర్థ ముక్కోటి




తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమల పుణ్యక్షేత్రంలో మార్చి 1న శ్రీ కుమార ధార తీర్థ ముక్కోటి ఘనంగా జరుగ నుంది. తిరుమల శేషాచలగిరుల్లో ముక్కోటి తీర్థాలున్నాయని ప్రసిద్ధి. తీర్థాలను ధర్మ రతి ప్రదాలు, జ్ఞానప్రదాలు, భక్తి వైరాగ్యప్రదాలు, ముక్తిప్రదాలు అని నాలుగు రకాలుగా విభజించారు. ఇందు లో ధర్మరతిప్రదాలు 1008 ఉన్నాయి. ఈ తీర్థాల్లో స్నానం చేస్తే ధర్మాసక్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. జ్ఞానప్రద తీర్థాలు 108 ఉన్నాయి. వీటిలో స్నాన మాచరిస్తే జ్ఞానం లభిస్తుందని విశ్వాసం. భక్తివైరాగ్య ప్రదాలు 68 ఉన్నాయి. వీటిలో స్నానం చేయడం వల్ల సంసార దుఃఖాలు తొలగిపోయి భక్తితత్వంవైపు మనసు మళ్లుతుందని నమ్మకం. ముక్తిప్రద మైన తీర్థాలు 26 ఉన్నాయి. యుగ యుగాలుగా ఈ తీర్థం భక్తులకు ముక్తిని ప్రసాదిస్తోందని పురాణాలు చెబుతున్నాయి. పద్మ, వరాహ, వామన, మార్కండేయ పురాణాల్లో ఈ తీర్థ ప్రాశస్త్యం ఉంది. వరాహ, మార్కండేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచలగిరుల్లో ఒంటరిగా సంచరి స్తుండే వాడు. శ్రీవేంకటేశ్వరస్వామి వారు ప్రత్యక్షమై "ఈ వయసులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు... అడవిలో ఏంచేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమాచరించగా 16ఏళ్ల నవయువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధార' అనే పేరు వచ్చింది.

టిఎన్‌యుఎస్ సభకు ఎస్‌ఎస్‌టియు మద్దతు



విజయవాడ, సూర్య బ్యూరో : సిపిఎస్ విధానం రద్దు, కేంద్ర బడ్జెట్టులో ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టిఎన్ యుఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న ధర్నాచౌక్‌లో జరిగే భారీ సభకు ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.ఎస్. రామకృష్ణ పిలువు మేరకు శ్రమశక్తి ట్రేడ్ యూనియన్ (ఎస్‌ఎస్‌టియు), కొరగంజి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొరగంజి జగన్ మద్దతుగా భారీ ర్యాలీగా వెళ్ళనున్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో కొరగంజి జగన్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు, కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని, వెనుకబడిన జిల్లాలకిస్తామన్న నిధులు కేటాయింపు, పోలవరం నిర్మాణానికి నిధులు, విజయవాడ, విశాఖపట్నం మెట్రోరైలు, రైల్వే జోన్, కడప స్టీల్‌ప్లాంట్, రాజధాని నిర్మాణానికి నిధులు, ఆర్థిక లోటు భర్తీ చేయాలన్న డిమాండ్లతో ఈ నిరసనగా ఈ మద్దతిస్తున్నామన్నారు. తమవంతు బాధ్యతగా టిఎన్‌యుఎస్ నిర్వహించే భారీ నిరసన దీక్షకి మద్దతిస్తూ భారీ ర్యాలీతో వెళ్లి తమ మద్దతు తెలువుతామన్నారు. ఈ భారీ సభలో ఉద్యోగులు, కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చొక్కర శ్రీను, కర్రి దుర్గారావు, బెవర రమణ, చారుగుళ్ల వాసు, షేక్ హఫీజ్, కరీముల్లా, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

ఎపి రూరల్ వాటర్ సప్లయ్ ఇంజనీర్స్
అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రూరల్ వాటర్ సప్లయ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘానికి నూతన కార్యవర్గ ఎన్నిక జరిగిన్నట్లు ఎనికల అధికారి, ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ నేత ఎ. విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ రూరల్ వాటర్ సప్లయ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘంలో 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకునేందుకు ఫిబ్రవరి 11న తిరుపతిలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని విద్యాసాగర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రూరల్ వాటర్ సప్లయ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘంలో 13 కార్యవర్గ సభ్యుల పదవులకు గాను 36 మంది అభ్యర్థులు పోటీ చేయడం జరిగిందని విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

వైభవంగా శ్రీదర్భేశ్వరస్వామివార్ల పవళింపు సేవ



విజయవాడ, సూర్య బ్యూరో : మహా వరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని శ్రీ గంగా పార్వతీసమేత శ్రీదర్భేశ్వర స్వామి వార్ల ఆలయంలో గురువారం రాత్రి శ్రీదర్భేశ్వరస్వామి వారి పవళింపు సేవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ల జయప్రకాష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలను శ్రీదర్భేశ్వర స్వామివార్ల ఆలయంలో ఘనం గా నిర్వహించామని చెప్పారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు శ్రీదర్భేశ్వరస్వామివారిని దర్శించుకుని తరించారని చెప్పారు. శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందు లు కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసామని ప్రసాదాలను పంపిణీ చేసా మన్నారు. కాగా దర్భేశ్వరస్వామి వారి నగరోత్సవం సందర్భంగా కొత్తపేటలోని రాయల్ హోటల్ సెంటర్, పంజాసెంటర్, గణపతి రావు రోడ్డు, నెహ్రూబొమ్మ సెంటర్, కోమలవిలాస్ సెంటర్‌ల మీదుగా శ్రీస్వామి వారి ఊరేగింపు జరిగిందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళితోపాటు అర్చకులు, పెద్దసంఖ్యలో భక్తులు శ్రీగంగా పార్వతీసమేత శ్రీ దర్భేశ్వరస్వామివార్ల పవళింపు సేవలో పాల్గొన్నారు. కాగా అదేరోజు శ్రీదర్భేశ్వర స్వామివారి కృష్ణానదీ స్నానం, శ్రీస్వామి వారి ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి.

ఇంధన పొదుపులో టిఎస్‌ఆర్‌టిసిదే అగ్రస్థానం



హైదరాబాద్, సూర్య బ్యూరో : ఇంధన పొదుపు లో టిఎస్‌ఆర్‌టిసి మెరు గైన స్థానంలో ఉండటం డ్రైవర్ల కృషి ఫలి తమే అని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణారావు అన్నా రు. టిఎస్‌ఆర్‌టిసి నిర్వహ ణలో బాగ్‌లింగంపల్లి లోని ఆర్టీసీ కళాభవన్‌లో గురువారం జరిగిన ఇంధన పొదువు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎం.డి డ్రైవర్లను అభినందిం చారు. రాష్ట్ర, రీజియన్ స్థాయిలలో అత్యుత్తమ కె.ఎం.పి.ఎల్ సాధించిన డ్రైవర్లకు, ఉత్తమ మెయింటెనెన్స్ ద్వారా ఇంధన పొదువునకు దోహదం చేసిన మెకానిక్‌లకు అవార్డులు రివార్డులు అందజేశారు. గతంతో పోలిస్తే రూ.270 కోట్లు ఆదాయం పెరిగిందన్నారు. ప్రస్తుతం 29డిపోలు లాభాల బాటలోకి రాగా 36 డిపోలు నష్టాల నుంచి గట్టెక్కుతున్నాయని, సంకల్పంతో దేనినైనా జయించ వచ్చని చెప్పారు. పెట్రోలియం కంజర్‌వేషన్ రిసర్స్ అసోసియేషన్ నుంచి 26సార్లు, ఎ.ఎస్.ఆర్.టి.యు నుంచి 37సార్లు జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవడం జరిగిందని తెలిపారు. ఇంధనాన్ని ఆదా చేయడం ద్వారా కాలుష్యం కొంతమేర తగ్గుతుందని, ఇంధన వనరులు అంతరించిపోకుండా కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. టిఎస్‌ఆర్‌టిసి బస్సుల్లో ప్రత్నామ్నాయ ఇంధన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెబుతూ ఇంధన పొదువు సంస్థ ప్రగతికి మలువు అని చెప్పారు. 1980–81లో కేవలం 4.09ఉన్న కె.ఎం.పి.ఎల్ టార్గెట్ లక్ష్యం 2016– 17లో 5.13కి పెరగటం చెప్పుకోదగ్గ విషయ మని చెప్పారు. ఇంధన పొదువు డ్రైవర్లను ప్రోత్సహించేందుకు అన్ని డిపోలు, రీజియన్‌లలో ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవార్డులు స్వీకరించిన డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకుని ఇంధన ఆదా చేసేందుకు తోటి డ్రైవర్లు కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు (ఇ) శ్రీ ఎం.రవిందర్, సి.ఎం.ఇ వెంకటే శ్వర్లు, ఉన్నతాధికారులు, హెచ్.పి.సి.ఎల్ జనరల్ మేనేజర్ శివేంద్ర గుప్త, డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

19న కలెక్టరేట్ల ముట్టడి




విజయవాడ, సూర్యబ్యూరో : సిపిఎస్ విధానం రద్దు, కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టిఎన్‌యుఎస్) రాష్ట్ర కమిటీ పిలువు మేరకు ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిచేస్తున్నట్లు టిఎన్ యుఎస్ రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.ఎస్. రామకృష్ణ చెప్పారు. టిఎన్‌యుఎస్ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపికి జరిగిన అన్యాయానికి టీడీపీ ఎంపీలు, ముఖ్యమంత్రి నిరసన తెలుపుతున్నారన్నారు. వారు తెలుపుతున్న నిరసనకు మద్దతుగా టిఎన్‌యుఎస్ రాష్ట్ర కమిటీ కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి పిలువునిచ్చిందన్నారు. సీపీఎస్ విధానం రద్దుతోపాటు విభజన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెనుకబడిన జిల్లాలకిస్తామన్న రూ. 24,350 కోట్లు వెంటనే మంజూరు చేయాలని, పోలవరం నిర్మాణానికి నిధులు, విజయవాడ, విశాఖపట్నం మెట్రోరైలు, రైల్వేజోన్, కడప స్టీల్‌ప్లాంట్, రాజధాని నిర్మాణానికి నిధులు, ఆర్థిక లోటు భర్తీ చేయాలన్న డిమాండ్లతో ఈ నిరసన దీక్ష కొనసాగుతుందన్నారు. టిఎన్‌యుఎస్ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ రెడ్డిమ్మ మాట్లాడుతూ 19న జరిగే భారీ నిరసన దీక్షకు ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. టిఎన్‌యుఎస్ సమన్వయకర్త కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న 9 విద్యా సంస్థలకు తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌యుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలశిల శ్రీనివాసరావు, సభ్యులు గొల్లపూడి ప్రసాద్, జె.ఆనందకుమార్, బి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని జిల్లాలకు విస్తరించిన ఉద్యమ స్ఫూర్తి

- సంఘీభావం ప్రకటించిన అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు
- ముగిసిన 123 స్వచ్ఛ పాలిటిక్స్ రిలే నిరాహార దీక్షలు

గుంటూరు, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకోసం అవసరమైతే గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఏపి జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు అన్నారు. 10 రోజుల నుండి కలెక్టరేట్ ఎదురుగా వున్న ధర్నాచౌక్‌లో ఎపిజెఎఫ్, 123 స్వచ్ఛ పాలిటిక్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ పోరాట స్ఫూర్తి రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా విస్తరించింది. దీంతో అన్ని చోట్లా హోదా సాధన కోసం పెద్దఎత్తున ఉద్యమిస్తున్నారు. దీక్షలు ముగింపు సందర్భంగా గురువారం వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి భారీ సంఖ్యలో ఎపిజెఎఫ్ నాయకులు, సభ్యులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి హిందూ కళాశాల కూడలి వరకు ర్యాలీ జరిగింది. అనంతరం అదే సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీజేపీకి బుద్ధి రావాలని వినతి ప్రం సమర్పించారు. అక్కడి నుంచి కలెక్టరేట్‌కు చేరుకుని, గేటు ముందు బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. కలెక్టరేట్ ముందు బైఠాయిం చిన జర్నలిస్ట్ నాయకులను పోలీసులు





అడ్డుకున్నారు. పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వివాదం తలెత్తడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చివరికి దిగివచ్చిన పోలీసులు జర్నలిస్టులను కలెక్టరేట్‌లోకి అనుమతించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాంజనేయులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. గుంటూరులో ప్రారంభమైన పోరాట స్ఫూర్తి అన్ని జిల్లాలకు విస్తరించిందన్నారు. చెన్నై, బెంగుళూరు, ఒడిస్సా, హైదరాబాద్‌లలో ఉన్న తెలుగు వారు కూడా తమ పోరాటానికి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. కేంద్రం దిగి వచ్చే వరకు తమ పోరాటం ఆగదని, అన్ని జిల్లాలకు విస్తరిస్తామని తెలిపారు. 13 కోట్ల మంది తెలుగు వారిని సమీకరించి, హోదా సాధించే వరకు నిద్రపోమని స్పష్టం చేశారు. 123 స్వచ్ఛ పాలిటిక్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బడే జానీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టంచేశారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ప్రత్యేక రైల్వే జోన్, దుగ్గరాజపట్నం పోర్ట్, కడప ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు, అమరావతికి రెండు రైల్వే లైన్లు, పోలవరం ప్రాజెక్ట్, రాజధాని నిర్మాణాలకు వెంటనే నిధులు కేటాయించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆతుకూరి ఆంజనేయులు, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఆప్ పార్టీ నాయకులు డాక్టర్ టి. సేవకుమార్, ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్, అవధానుల హరి, పిడిఎస్‌యు నాయకులు, సిపిఎం నాయకులు, ఏపీజేఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, 123 స్వచ్ఛ పాలిటిక్స్ జిల్లా కో ఆర్డినేటర్ సైదావలి, మొగిలి కృష్ణ, కొమ్మిరెడ్డి, రామక్రిష్ణ, అనిత్‌కాంత్, భరద్వాజ, ఏపీజేఎఫ్ జిల్లా నాయకులు, వెంకట్, రాజేష్, సాయికుమార్, రంగారావు, సూర్యానాయక్, కోటేశ్వరరావు, మారుతి, హలీమ్, సాగర్‌బాబు, వి.శ్రీనివాసరావు, ఎన్‌ఎమ్‌డీఎస్‌ఎస్ పూర్ణయ్య, ఏపిజెఎఫ్ గుంటూరు జిల్లా నియోజకవర్గాల నాయకులు, సభ్యులు పలు విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిద్రలోకి జారుకోండిలా




నిద్ర అనేది ప్రతి మనిషికి అత్యంత అవసరం. నిద్ర లేకపోతే మనకు అనేక రకాల అనారోగ్యాలు వస్తాయి. రోజుకు సరిపడా నిద్రపోతేనే మనం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటాం. అయితే నేటి ఆధునిక ప్రపంచంలో నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిళ్లకు, ఆందోళనలకు గురవుతున్న కొందరు రాత్రివూట నిద్ర పోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. నిద్ర సరిగ్గా పట్టకపోవడంతో ఎక్కువ సేపు మెళకువగా ఉండి ఎప్పుడో అర్ధరాత్రి పడుకుని తెల్లారి టైం దాటాక నిద్ర లేస్తున్నారు. దీంతో అనారోగ్యాల బారిన పడాల్సి వస్తోంది. అయితే అలాంటి వారు కింద ఇచ్చిన ఓ సింపుల్ ట్రిక్ ట్రై చేసి చూడండి. ఈ ట్రిక్‌ను ఫాలో అయితే పడుకున్నాక కేవలం ఒక నిమిషంలోనే నిద్రలోకి జారుకోవచ్చు. ఆ ట్రిక్ ఏమిటో ఇప్పుడు చూద్దాం.

పడుకున్నాక కేవలం ఒక నిమిషంలోనే నిద్రలోకి జారుకోవాలంటే ఓ ట్రిక్కు ఫాలో అవాలి. అయితే అందుకోసం ఎక్సర్ సైజులు చేయడం, ట్యాబ్లెట్లు మింగడం లాంటి పనులు చేయాల్సిన పనిలేదు. సింపుల్గా శ్వాస తీసుకోవడంపై నియంత్రణ ఉంటే చాలు. ఈ ట్రిక్‌ను ఎవరైనా ప్రయత్నించవచ్చు. దీన్నే 4-7-8 బ్రీత్ టెక్నిక్ అని పిలుస్తారు. హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆండ్రూ వెయిల్ ఈ ట్రిక్‌ని కనుగొన్నారు.

చిత్రంలో చూపిన విధంగా నాలుక ను నోటి లోపల పై భాగాన్ని టచ్ చేసేలా ఉంచాలి. అలా ఉంచాక 4 సెకన్ల కౌంట్ చేస్తూ శ్వాసను లోపలికి ముక్కు ద్వారా పీల్చాలి. అనంతరం 7 సెకన్ల కౌంట్ చేస్తూ శ్వాసను లోపల అలాగే బంధించాలి. తర్వాత 8 సెకన్ల కౌంట్ చేస్తూ శ్వాసను మొత్తాన్ని నోటి ద్వారా బయటకు పెద్దగా విజిల్ సౌండ్ మాదిరిగా వచ్చేలా గాలిని బయటకు వద లాలి. ఇలా రోజుకు 4 సార్లు చేయాలి. దీని వల్ల కొద్ది రోజుల్లోనే మీరు మార్పును గమనిస్తారు. పడు కున్నాక వెంటనే నిద్రపోగలుగుతారు.

కాకరతో ఆరోగ్యం బోలెడు

పండ్లు , కాయగూరలు ,గింజలు, పప్పులు , కందమూలాలు ,సుగంధద్రవ్యాలు మానవుడికి ప్రకృతి ప్రసాదించిన అవురూపమైన వరము .ఆయా సీజన్లలో పండే పండ్లను ఆరగించడం మనకు తరతరాలు గా తెలుసును . అన్నం తో కూడా ప్రకృతిసిద్ధమైన పండ్లు , కూరగాయలు ఇతర త్రుసధన్యాలను ఆహారం గా ఆహారముగా తీసుకుని జీవించినట్లయితే శరీరానికి కావససిన అన్నిరకాల పోషకాలు లభిస్తాయి ... ఇదే అసలు ఉత్తమమైన జీవన విధానమని పకృతి వైద్యుల నమ్మకం....



కొంచెము చేదుగా ఉన్ననూ ఉడికించిన నూ, వులుసును పెట్టిననూ, బెల్లమును పెట్టి కూరగా చేసినను మంచి రుచికరము గా ఉండును. కొద్దిగా చేదు భరించువారు దీనిని ముక్కలుగా చేసి తినుటనూ కలదు. దీనిలో నీరు తక్కువ పౌష్టిక శక్తి ఎక్కువ.

దీనిని తినిన కొద్దిమందికి వేడిచేయును, అటువంటి వారికి దీనిని మజ్జిగలో ఉడి కించి ఇవ్వవలెను, తద్వారా చేదు కూడా తగ్గును.కాకరాకు రసమును కుక్క, నక్క మొదలగు వాటి కాటునకు విరుగుడుగా వాడుదురు. కొందరు ఈ ఆకు రసము ను గాయాలపై రాస్తారు.మరికొందరు దీనిని చర్మ వ్యాదులకు , క్రిమి రోగములకూ వాడురుదు

కాకరకాయ డయాబెటీస్ నియంత్రణకు ఏవిధంగా పని చేస్తుందో చూద్దాం!

కాకర కాయలో 'చరాంతిన్ 'అనే సహజమైన స్టెరాయిడ్ వుంటుంది. ఈ స్టెరాయిడ్ రక్తంలో షుగర్ స్ధాయిని తగ్గిస్తుంది.

ఇందులో వుండే ఓలీనాలిక్ యాసిడ్ గ్లూకోసైడ్స్ బ్లడ్ లో షుగర్ టాలరెన్స్ ను పెంచుతాయి. ఆ విధంగా బ్లడ్ షుగర్ స్ధాయి సరిగా వుంచి పాన్ క్రియాస్ ఇన్సులిన్ అధికంగా తీసుకోకుండా చేస్తాయి.

రక్తం లో వున్న అధిక షుగర్ ను ఒక చోటకు చేర్చి బ్లడ్‌లో స్ధాయి పెరగకుండా దానిని విచ్ఛిన్నం చేస్తుంది.

రక్తంలో అధిక షుగర్ స్ధాయిని తగ్గించే కాకరకాయ శరీరంలో కొవ్వుకూడా అధికం కాకుండా తోడ్పడుతుంది.

డయాబెటీస్ రోగ నియంత్రణకు ఒక వెజిటబుల్ గానే కాక, కాకరకాయలో జింక్, విటమిన్ బి కాంప్పలెక్స్, కరగని ఫ్యాటీ యాసిడ్ మొదలైన పోషకాలు కూడా వుంటాయి. దీని ప్రధాన లాభాలలో ఒకటి రక్తాన్ని శుభ్రం చేస్తుంది. లివర్ ను కిడ్నీలను కూడా ఆరోగ్యంగా వుంచుతుంది.

రక్తంలోని అధిక స్ధాయి గ్లూకోజ్ నిల్వలను తగ్గించాలంటే కాకరకాయ లేదా కరేలా రసం బాగా పని చేస్తుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా వుంటాయి. చేదుగా వుండే కాకర రసం షుగర్ వ్యాధి రోగులకు ప్రాచీన కాలంనుండి ఒక ఔషధంగా సూచిస్తూనే వున్నారు.

అందుకే కాకరను తరచూ తినండి. కనీసం పదిహేనురోజులకోసారైనా టీ స్పూను కాకర రసం తాగండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

తినే ముందు తీసుకునే జాగ్రత్తలు : విసిన్ అనే పదార్ధము ఉన్నందున ఫవిజన్ వచ్చే అవకాశము ఉన్నది , గింజలలో ఉన్న రెడ్ఎరియస్ చిన్నపిల్లలో విషపదార్ధం గా చెడు చేయును , గర్భిణీ స్త్రీ లు కాకరను ఏ రూపములో వాడకూడదు . పొట్టి కాకర కాయ చేదుగ నుండును, త్రిదోషములను హరించును; జ్వరము, దద్దురు, కుష్టు, విషము, కఫము, వాతము, క్రిమిరోగము వీనిని హరించును.

బిపిని అదుపుచేసుకోండి ఇలా..

గుప్పెడంత గుండె మన ఛాతీలో రెండు ఊపిరితిత్తుల మధ్య పెరికార్డియం అనే పోరని కప్పుకొని నియమంగా , నిశ్చలంగా ఉండే ఓ శరీర అవయవము. ఈ గుండె తన క్రమాన్ని, నియ మాన్ని తప్పి ఎక్కువగా కొట్టుకున్నా, తక్కువగా కొట్టుకున్నా అది మన జీవనాన్ని శాసించే వ్యాధి ... గుండె జబ్బు. గుండె జబ్బులలో ఒకటి ఈ రక్తపోటు .



గుండె, రక్త నాళాలలో ఉండే రక్తం వాటి గోడలపై చూపించే వత్తిడిని రక్తపోటు లేదా బ్లడ్ ప్రజర్ అం టారు. ఇది ముఖ్యం గా రెండు స్థితులపై ఆశారపడి ఉంటుంది. 1.గుండె కండరాలు పంవు చేసే శక్తి , 2. రక్తనాళాలు పంవు చేసిన రక్తాన్ని ఎంతవరకు తీసుకుంటాయో. బ్లడ్ ప్రజర్ రెండు స్థితులలో గమనిస్తాము ... గుండె పూర్తిగా ముకులించుకునే (ముడుచుకునే) స్థితిని సిస్తొలిక్ అని, పూర్తీగా విచ్చుకునే స్థితిని డయస్టొలిక్అని అంటారు. ఈ రెండిటికీ మధ్య తేడాని పల్స్ ప్రజర్అని వ్యవహరిస్తారు.

ఉప్పు : బ్లడ్ ప్రెషర్ వచ్చాక నయము కావడమన్నది ఉండదు . కాని జీవనవిధానంలో మార్పులు ద్వారా రాకుండా జాగ్రత్తప డొచ్చు. జీవితములో చిన్న చిన్న మార్పుల ద్వారా నియంత్రణ లో ఉందుకోవచ్చును.ఆహారములో ఉప్పు వాడకము తగ్గిం చాలి. రోజుకు 5గ్రాములకంటే మించి ఉప్పు వాడొద్దు. ముఖ్య ముగా ప్రాసెస్డ్ , ప్యాకేజీపధార్ధములు , ఫాస్ట్ వుడ్స్ , క్యాన్డ్ పధార్ధములు తినడము బాగా తగ్గించాలి. ఎందుకంటే ఇందు లో అదనవు ఉప్పు ఉంటుంది. సోడియం క్లోరైడ్ బి.పి.ని అధిక ము చేస్తుంది.

పొటాషియం : ఇది బి.పి.ని తగ్గిస్తుంది .బీన్స్ , జఠాణీలు, నట్స్ , పాలకూర, జ్యాబేజీ కొత్తిమిర, అరటి, బొప్పాయి, ద్రాక్ష, కమ లా, నారింజ, నిమ్మ వంటి పండ్లలలో పొటాషియం లభి స్తుం ది. తక్కువ సోడియం, ఎక్కువ పొటాషియం గల పండ్లు రక్తపోటు తగ్గించడము లో బాగా ఉపయోగపడతాయి.కొబ్బరినీరులో పొటాషి యం ఎక్కువగా ఉంటుంది.

కొవ్వు పదార్ధములు : వీటివలన రక్తము లో కొలెస్టిరాల్ పెరిగి బిపి ఎక్కువయ్యేందుకు దోహదపడుతుంది. నూనెలు ద్రవరూ పములో ఉన్న కొవ్వులు. వీటి వాడాకము తగ్గించాలి. ఏ రకమైన పచ్చళ్ళు, ఆవకాయ, కారం ఊరగాయ వంటి వాటి లో నూనెలు ఎక్కువగా ఉంటాయి. తక్కువ మోతాదులో వాడాలి. జంతు మాంసా లలో కొవ్వు ఎక్కువ ఉంటుంది.

ఆహారములో మార్పులు : ఎక్కువ పీచు పదార్ధము ఉన్న వాడా లి. పండ్లు, కాయకూరలు , ఆకు కూరలు, పప్పులు వాడాలి. రోజుకు కనీషము 5 సర్వింగులు పండ్లు , కూరకాయలు తిం టుండాలి. సాష్ లు , ఊరగాయలు బాగా తగ్గించాలి.

ఆల్కహాలు : అలవాటు ఉండే వారు మానివేయాలి, లేదా పరి మితులు ఉండాలి.ఆల్కహాల్ ఎక్కువ కేలరీలున్న పానీయము .

పొగ త్రాగడము : దీనిలో నికొటిన్ ఉండడము వలన రక్తనాళాల పై ప్రబావము చూవుతుంది. పొగతాగడం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోతాయి.

మగవారిలో సంతానోత్పత్తి పెంచే ఆహారాలు

బిడ్డలు వుట్టక పోవడానికి దోషం ఎవరిలో ఉంది? ఒకప్పుడయితే స్త్రీ గర్భం ధరించలేకపోతే దోషం ఆమెదని, ఆమె గొడ్రాలని, పనికి మాలినదని ముద్ర వేసేవారు. మగవాడు పరివూర్ణుడనే అపోహ ఉండేది. దంపతుల మధ్య నిస్సారతకు భార్యాభర్తల్లో ఎవరో ఒకరు కారణం కావచ్చు, లేదా ఇద్దరూ కావచ్చు. ఇంకా ఇతర కారణాలు కూడా ఉండొచ్చు. దంపతులలో సంతానం కలగకపోవటానికి భార్యాభర్త లిరువురిలోనూ లోపాలుండవచ్చు, వైద్య పరిభాషలో సంతానం కలగకపోవటానికి 40% వరకు ఆడవరిలో లోపాలుండవచ్చు, లేదా 30% వరకు మగవారిలో లోపాలుండవచ్చు, లేదా 20% వరకు ఇద్దరిలో లోపాలుండవచ్చు, లేదా 10% వరకు దంపతులిద్దరిలోనూ ఇదమిద్ధముగా చెప్పలేని కారణాలవల్ల సంతానం కలగకపోవచ్చు. పెళ్లయి భార్యాభర్తలు కలిసి జీవిస్తూ ఏ విధమైన సంతాన నిరోధకాలు వాడకుండా ఉన్నా మొదటి సంవత్సరంలోవు సంతానం కలగనట్లయితే వెంటనే సంతాన సాఫల్యతా నివుణులను సంప్రదించడం చాలా అవసరం.

సంతాన లేమికి మగవారిలో ఉండే కారణాలు :

1. వీర్యంలో వీర్య కణాల సంఖ్య తక్కువగా ఉండుట.
2. వీర్య కణాల కదలిక, సారూప్యంలో అధికముగా తేడాలుండుట.
3. వీర్యంలో వీర్య కణాలు లేకపోవటం.
4. వీర్య కణాలు ప్రయాణించే నాళం మూసుకుపోవటం.
5. హార్మోన్ల శాతంలో తేడాలుండుట.
6. వీర్యకణాల అండాన్ని ఫలదీకరించే శక్తి తక్కువగా ఉండేందుకు ఎన్నో రకాల కారణాలు ఉండవచ్చు.
7. వీర్యం ఉత్పత్తిలో లేదా పనితీరులో చోటు చేసుకునే అసాధరణత్వాలు,
8. సాధారణ ఆరోగ్యం, జీవనశైలి సంబంధిత అంశాలు,

ఆహారాలు : చక్కని పాపాయి వుట్టాలంటే ఆడవారితో పాటు మగవారు కూడా మంచి ఆహారాలు తీసుకోవాలి. ఆడవారిలో ఫెర్టిలిటీ పెంచే ఆహారాలు ఎలాగైతే ఉన్నాయో మగవారిలో స్పెర్మ్ కౌంట్ పెంచే ఆహారాలు

వెల్లుల్లి

ఇది ఆడవారిలో మరియు మగవారిలో ఫెర్టిలిటీ నీ పెంచే సూపర్ వుడ్. దీనిలో విటమిన్ బీ 6 ఎక్కువగా ఉంటుంది.





దానిమ్మ : దానిమ్మ గింజలు, రసం స్పెర్మ్ కౌంట్ ను, వాటి కదలికలను వాటి నాణ్యతను బాగా పెంచుతాయి.

అరటి :

మంచి స్పెర్మ్ పెరగటానికి అపారమైన అన్ని కారకాలు మనం తీనే అరటిలో ఉన్నాయి. దీనిలో బీ 1 ,సి విటమిన్లు ప్రోటీన్ లు లబిస్తాయి. అరటిలో ఉండే బ్రోమోలేయిన్ శక్తి వంతమైన సెక్స్ హర్మోనేగా పనిచేస్తుంది.







పాలకూర

కూడా ఉన్నాయి ఫోలిక్ఆసిడ్ ఉంటుంది . ఇది మంచి వీర్య వృదికీ సహకరిస్తాది. పాలకురలో విటమిన్ సి, ఐరన్ కూడా లబిస్తాయి.

జీడిపప్పు

బోజనాల్లో జీడిపప్పు తీనడం వలన కడువు నిండి, బరువును కంట్రోల్ లో ఉంచడమే కాకా జింక్ శాతం పెంచుతుంది జింక్ ఫెర్టిలిటీ నీ మెరుగుపరుస్తాయి.

టమాటో

అత్యంత సాదారణంగా వాడె ఈ కూరగాయలో కెరొటినోయిడ్స్ ,లైకోపాన్చక్కని వీర్య శక్తి , మంచి ఆరోగ్యం ఇస్తుంది. ప్రతి రోజూ ఆహారంలో ఎదో విదంగా దీనిని భాగం చేసుకోవాలి.



మిరపకాయ

చాలా మందికి మిరపకాయ గురించి తెలిదు కానీ ఇది ఒక సూప ర్ వుడ్ అని ఇది మేల్ ఫెర్తిలిటిని పెంచడంలో బాగా సహకరిస్తాది. రోజు గనక మిరపని ఆహారంలో తీంటే ఎన్డోర్ఫిన్లను ఎక్కువ చేస్తాయి. దీని వలన మెదడు బాగా విశ్రాంతి తీసుకుంటది. మిరపలో సి, బీ , ఈ.. విటమిన్లు సమ్రుదిగా లబిసాయి.

ఆపిల్

దీనిలోగల ఎన్నో ప్రయోజ నాలు మనకు తెలుసు కానీ మేల్ ఫెర్టిలిటీ నీ పెంచడం గురించి ఎవరికీ తెలిదు. స్పెర్ం కౌంట్ నీ గణనీ యం గా పెంచుతుంది.



విటమిన్ సి

మేల్ ఫెర్టిలిటీ మెరుగుదలకు ఇది అత్యంత అవసరం. వీర్యంను ఇది కాపాడు తుంది. ఫెర్టిలిటీ విషయంలో వీర్యాని కాపాడుతుంది. కాకపోతే పొగత్రాగడం వలన శరీరం లోని'సి' విటమిన్ హరిస్తుంది. కాబటి పిల్లలు కావాలి అనుకునే వారు పొగత్రాగటం మానివేయాలి.





నిమిషాల్లో మీ మెడ భాగం తెల్లగా అవ్వాలంటే..

మెడ భాగం, మేచేతులు, మోకాళ్లు, చంకలు, గజ్జలు నల్లగా ఉందని బాధపడే వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనిని టాన్ అని కూడా అంటారు. ఈ టాన్ ఫార్మేషన్ ఉన్న ప్రాంతాల్లో ఎలా రిమూవ్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ సహజసిద్ధమైన హోం రెమిడీ కోసం ముఖ్యంగా 3 పదార్థాలు కావాలి. అందులో ప్రధానమైంది ఏదయినా కాఫీ పౌడర్ తీసుకోవాలి. రెండవది నిమ్మకాయ, మూడు రోజ్ వాటర్.. ఈ మూడింటినీ ఉపయోగించి మీ శరీరంపై ఉన్న నల్లని భాగాన్ని, టాన్ ని ఈజీగా తొలగించుకోవచ్చు.. ఇంతకూ ఏం చేయాలంటే..

ఒక బౌల్‌లో 2 టీ స్పూన్ల కాఫీ పౌడర్, ఒక చెక్క నిమ్మరసం పిండాలి. అందులో ఒక టీ స్పూన్ రోజ్ వాటర్ వేయాలి. బౌల్ లో మూడింటినీ చిక్కగా కలిసేలా కలువుకోవాలి. ఆ తర్వాత పిండి పక్కన పెట్టుకున్న నిమ్మ చెక్క ఉంది కదా దాని ద్వారా బౌల్ లో కలువుకున్న పదార్థాన్ని తీసుకుని మోచేతులు, మోకాళ్లకి, మెడ



భాగం.. ఇలా ఎక్కడయితే టాన్ ఉందో అక్కడ గుండ్రంగా, పూర్తిగా రుద్దుతూ మర్ధనా చేయాలి. ఇలా ఐదు నుంచి పది నిమిషాలు మసాజ్ చేయాలి. ఇలా అప్లయ్ చేసి మరో పది పదినిమాషలు అలాగే ఉంచి తర్వా త కూల్ వాటర్ తో వాష్ చేసుకోవచ్చు.

ఇది వెరీ ఎఫెక్టివ్ హోం రెమిడీ, చాలా భాగా పనిచేస్తుంది. నల్ల మురికిగా పేరుకుని పోయిన నల్ల మచ్చల ను మీ శరీరం నుంచి తొలగిపోయేలా చేసి అక్కడి చర్మం కాంతి వంతంగా అద్భుతమైన రంగు సంతరించు కునేలా దోహదం చేస్తుంది. కాఫీ పౌడర్‌లో యాంటీ ఆక్సిడెంట్లు వుష్కలంగా ఉంటాయి. ఇది రక్త ప్రసర ణకు బాగా ఉపయోగపడుతుంది. ఇది టాన్ ని తొలగించడంలోనూ గ్రేట్ గా సహాయపడుతుంది. మరో అద్భుతమైన హోం రెమిడీని ఇప్పుడు చూద్దాం..ముఖం మెడ భాగం నల్లగా మారిన చోట ఇది భాగా పనిచేసిందని ఉపయోగించిన వారు కూడా చెప్పారు. అలా మారిన చోట పచ్చి బొప్పాయి తీసుకుని ముఖం, మెడ భాగంపై రుద్దండి. అది ఎండిపోయిన తర్వాత చల్లటి నీటితో కడిగివేయండి. ఇలా చేస్తే ముఖం, మెడ భాగాలలోని శ్వేద రంధ్రలను ఈ పచ్చి బొప్పాయి శుభ్రపరుస్తుందంటున్నారు ఆరోగ్య నివుణులు. దీంతో ఆ భాగాల్లోనున్న నల్లటి చారలు మటుమాయమని వెల్లడిస్తున్నారు.

కొత్తదనాన్ని కోరుకునేవాళ్ల కోసం.. అ!



సినిమా సినిమాకూ హీరోగా తన రేంజ్ పెంచుకుంటూ వస్తున్న నాని నిర్మాత అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందిస్తున్న సినిమా 'అ'. ఈ చిత్రం నేడు విడుదలవుతున్న సందర్భంగా నాని మీడియాతో ముచ్చటించారు.

● నేను హీరోగా చేసిన మొదటి సినిమా విడుదలైనప్పుడు ఎలాంటి కంగారైతే పడ్డానో ఈ సినిమాకి కూడా పరిస్థితి అలానే ఉంది. రిలీజ్ టెన్షన్ ప్రతి సినిమాకి ఉండేదే. కానీ ఈ సినిమాకి కొద్దిగా ఎక్కువగా ఉంది.

● అయితే ఒకటి మాత్రం చెప్పగలను. 'అ !' చాలా కొత్తగా ఉండబోతోంది. ఇందులో రెగ్యులర్ రొటీన్ అంశాలేవీ ఉండవు. అన్ని రకాల ఎమోషన్స్ కలగలిసి ఉంటాయి. సినిమా చూసిన వాళ్ళు థియేటర్లోంచి ఆశ్చర్యపోతూ బయటికొస్తారు.

● నిజమే ఈ సినిమా తీయడం కొంచెం రిస్క్ తో కూడుకున్నదే. అయితే రిస్క్ అనుకుంటే ఏ పని చేయాలన్న భయపడుతూనే ఉంటాం. అందుకే రిస్క్ గురించి ఆలోచించకుండా ఒక భిన్నమైన ప్రయత్నం చేస్తే బాగుంటుందని చేశా.

● అయినా ఈ సినిమాని నేను డబ్బుల కోసం చేయలేదు. అందుకే వేరే వాళ్ళని రిస్కులో పెట్టడం ఇష్టంలేక నేనే రిలీజ్ చేస్తున్నాను. నేను ప్రతి రూపాయి ఇండస్ట్రీలోనే సంపాదించాను. కాబట్టి ప్రతి రూపాయిని ఏదో ఒక రూపంలో ఇక్కడే పెట్టాలి అనేది నా ఆలోచన.

● 'అ'అందరికీ నచ్చుతుందని చెప్పలేను. ఇది కమర్షియల్ సినిమా కాదు. కాన్సెప్ట్ బేస్డ్ సినిమా. కానీ కొత్తదనం కోరుకునే వాళ్లకి తప్పకుండా నచ్చుతుంది.

● ప్రశాంత్ వర్మ కథను రాసిన విధానం, వివరించిన తీరు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అసలు అలాంటి కర్త రాశాడంటేనే అతను సగం సక్సెస్ అయినట్టు. అందుకే అతన్ని నమ్మాను. అతను కూడా నా నమ్మకాన్ని సంపూర్ణంగా నిలబెట్టాడు.

● ఎంతో మంది నిర్మాతలు నా ఎదుగుదలకు కారణమయ్యారు. ఈరోజు నాకు సొంతం బ్యానర్ ఉందని వాళ్ళని వదిలి నాకు నేనే సినిమాలు చేసుకోవడం భావ్యం కాదు. అందుకే నేను ఎప్పుడూ నా నిర్మాతలకి, దర్శకులకి అందుబాటులోనే ఉంటాను.

● సత్యం సినిమాస్ వాళ్ళు సినిమా చూసి చాలా బాగుందని రీమేక్ చేయడం కన్నా డబ్ చేసి వదిలితే బాగుంటుందని అన్నారు. అందుకే తమిళం, మలయాళం భాషల్లో రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

● కొంచెం ఆలస్యమవచ్చు. కానీ కొత్త సినిమాలు రావడం మాత్రం ఆగదు. మా బ్యానర్లో చేసే ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది.

వినోద దాహం తీర్చే గోలీసోడ



ఎస్.బి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై చక్రసీద్ సమర్పణలో మల్లూరి హరిబాబు దర్శకత్వంలో నిర్మాత భువనగిరి సత్య సింధూజ నిర్మించిన చిత్రం 'సోడా గోలీసోడ'. మానస్, నిత్య నరేష్, కారుణ్య హీరో హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఫిబ్రవరి 16న విడుదల కాబోతుంది.

ఈ సందర్భంగా నిర్మాత భువనగిరి సత్య సింధూజ మాట్లాడుతూ.. పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అన్ని వర్గాలను ఆకర్షించే కంటెంట్ ఉంది. కమర్షియల్ విలువలతో.. ఎక్కడా వెనుకాడకుండా చిత్రాన్ని నిర్మించాము. దర్శకుడు అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దాడు. సెన్సార్ నుండి క్లీన్ యూ సర్టిఫికెట్ వచ్చింది. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 16న చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాము. 'సోడ గోలీసోడ' అందరికి నచ్చుతుందని ఆశిస్తున్నాము.. అని అన్నారు.

మానస్, నిత్య నరేష్, కారుణ్య, బ్రహ్మానందం, అలీ, కృష్ణ భగవాన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్: నందమూరి హరి, సహ నిర్మాత: భువనగిరి శ్రీనివాస్ మూర్తి, సంగీతం: భరత్, సినిమాటోగ్రఫీ: ముజీర్ మాలిక్, నిర్మాత: భువనగిరి సత్య సింధూజ, కథ-స్క్రీన్ ప్లే-మాటలు-దర్శకత్వం: మల్లూరి హరిబాబు.

మంజులకు మంచి పేరు తెచ్చే చిత్రమిది

మనసుకు నచ్చింది చిత్రంతో ప్రేక్షకుల మనసులు దోచుకునేందుకు వస్తున్నారు సందీప్ కిషన్. మంజుల ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నేడు రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నేను డబ్బున్న వాళ్ళ ఇంట్లో పుట్టిన కుర్రాడిలా కనిపిస్తాను. ఈ సినిమా అందమైన మూమెంట్స్‌తో నడిచే సినిమా. ఇందులో ప్రతి సన్నివేశం చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఇలాంటి పాత్రను, కథను నేనింతవరకు చేయలేదు. అందుకే నాకీ సినిమా స్పెషల్. ప్రేక్షకులంతా నన్ను ఒక కొత్త కోణంలో చూస్తారు. మంజుల దర్శకత్వం చాలా బాగా చేశారు. ఎవరైనా చెప్పిన కథను చెప్పినట్టే స్క్రీన్ మీకు తీసుకురావడం అరుదుగా జరిగే విషయం. కానీ మంజులగారు మాత్రం చెప్పింది చెప్పినట్టే తీశారు. ఆమెకు మంచి పేరు తీసుకొచ్చే చిత్రమిది అన్నారు.



రంజింప చేసే రచయిత



దుహర మూవీస్ పతాకంపై విద్యాసాగర్ రాజు, సంచిత పడుకొనే జంటగా నటించిన చిత్రం 'రచయిత'. ఈ చిత్ర హీరోనే ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. కల్యాణ్ ధూళిపాళ్ల నిర్మాత. ఈ చిత్రం ఈరోజు విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌తో పాటు.. ప్రముఖ నిర్మాత, రంజిత్ మూవీస్ అధినేత దామోదర ప్రసాద్, మరో నిర్మాత రాందాస్ సినిమా విశేషాలను మీడియాకు వివరించారు. చిత్ర నిర్మాత మాట్లాడుతూ 'ఈ సినిమా విడుదల విషయంలో ఎన్నో అడ్డంకులను అధిగమించడానికి నిర్మాత దామోదర ప్రసాద్, రామదాసు, హీరో జగపతి బాబు కృషి చేశారు.' అన్నారు. విద్యాసాగర్ రాజు మాట్లాడుతూ 'ఈ చిత్రం ఎమోషన్ థ్రిల్లింగ్ అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కింది. చంద్రబోస్ అందించిన మూడు పాటలకు లిరిక్స్ చాలా బాగున్నాయి' అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ సంచిత పడుకొనే తదితరులు పాల్గొన్నారు.

మెహబూబా.. మెహబూబా

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆకాష్ పూరి హీరోగా లావణ్య సమర్పణలో పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్ పతాకంపై రూపొందుతున్న చిత్రం 'మెహబూబా'. ఈ చిత్రానికి సందీప్ చౌతా సంగీతం అందిస్తున్నారు. 1971 ఇండియా-పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో సాగే ప్రేమకథగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యు.ఎస్.లలో 800కి పైగా థియేటర్స్‌లో విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ఈ టీజర్ చాలా పాపులర్ అయిపోయింది. పూరి జగన్నాథ్ కెరీర్‌లోనే డిఫరెంట్ మూవీగా రూపొందుతున్న 'మెహబూబా' చిత్రాన్ని సమ్మర్‌లో చాలా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



ఆకాష్ పూరి సరసన నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సందీప్ చౌతా, సినిమాటోగ్రఫీ: విష్ణుశర్మ, ఎడిటింగ్: జునైద్ సిద్ధిఖీ, యాక్షన్: రియల్ సతీష్, ఆర్ట్: జానీ షేక్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, నిర్మాత, దర్శకత్వం: పూరి జగన్నాథ్.

ఆకాష్ కొత్తగా ఉన్నాడు!



ఆకాష్ తాజాగా తెలుగులో నటించిన చిత్రం 'కొత్తగా ఉన్నాడు'. రాజా మీడియా వరల్డ్ సమర్పణలో జై బాలాజీ మూవీ మేకర్స్ పతాకంపై ఎం.కె.రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియ, సోనియా హీరోయిన్స్. ఈ చిత్రానికి ఎం.రాధా దర్శకత్వం వహించారు. యు.కె.మురళి సంగీతం సమకూర్చారు. ఈ చిత్రం ఆడియో వేడుక, ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఆకాష్, నిర్మాత ఎం.కె.రాజా, సంగీత దర్శకుడు యు.కె.మురళి, సురేష్ కొండేటి, వైకుంఠపాళి నిర్మాత జైరామ్, నటుడు-నిర్మాత దినేష్ మాడ్నే, రవిశర్మ, నిర్మాతలు బాల్ రెడ్డి, బలవంత్ రెడ్డి, హీరోయిన్స్ ఆర్తి సురేష్, సుమ, లక్కీ, కొరియోగ్రాఫర్ వేణు పాల్గొన్నారు. సినిమా టైటిల్‌లానే ఆకాష్ చాలా కొత్తగా ఉన్నాడని, ఈ సినిమాతో అతనికి మళ్ళీ పెద్ద హిట్ రావాలని వేడుకలో పాల్గొన్నవారంతా ఆకాంక్షించారు. లండన్ నేపథ్యంలో జరిగే ఈ కథలో ఆంధ్ర కుర్రాడిగా, తెలంగాణ కుర్రాడిగా రెండు షేడ్స్ కలిగిన పాత్రలో నటించానని హీరో ఆకాష్ అన్నారు. 'కొత్తగా ఉన్నాడు' చిత్రానికి అన్ని పాటలు బాగా కుదిరాయని మ్యూజిక్ డైరెక్టర్ యు.కె.మురళి అన్నారు. 'కొత్తగా ఉన్నాడు' చిత్రంతో తెలుగు సినిమా నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతుండడం ఆనందంగా ఉందని, ఈ చిత్రంతో తనకు మంచి బోణి లభిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత ఎం.కె.రాజా అన్నారు.

మరో కన్నడ భామ

తెలుగులోకి మరో కన్నడ భామ ఎంట్రీ ఇవ్వనుంది. ఆ భామ పేరు శ్రద్ధా శ్రీనాథ్. సినీ మన్మథుడు అక్కినేని నాగార్జున- సక్సెస్ ఫుల్ హీరో నాని ఒక మల్టీ స్టారర్ చేయనున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 24 నుండి సెట్స్ మీదికి వెళ్లనున్న ఈ చిత్రాన్ని శ్రీరామ్ ఆదిత్య డైరెక్ట్ చేయనున్నాడు. ఈ సినిమా గురించి తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఇందులో కన్నడ క్రేజీ హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ నటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



సూర్య
హైదరాబాద్
శుక్రవారం 16
ఫిబ్రవరి 2018



రోడ్డు పక్కన కాన్వాయ్ ఆపి గోడలపై రాజస్థాన్ మంత్రి మూత్ర విసర్జన

- వైరల్ అవుతున్న ఫోటో
- జైపూర్‌లో కారును ఆపించిన ఆరోగ్య మంత్రి కాళీచరణ్ సరాఫ్
- ఆపై పక్కనే ఉన్న గోడ వద్దకు వెళ్లి మూత్ర విసర్జన
- ఇదేమీ పెద్ద విషయం కాదంటున్న మంత్రి

జైపూర్ : ఇప్పటికే రాజస్థాన్‌లో వసుంధరా రాజే ప్రభుత్వంపై విమర్శలు పెరుగుతూ ఉంటే, ఇప్పుడు మరో మంత్రి చేసిన పని నెట్టింట వైరల్ అయి, ప్రభుత్వంపై విమర్శలను పెంచుతోంది. రాజస్థాన్‌కు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న కాళీచరణ్ సరాఫ్ తన కారును రోడ్డు పక్కన ఆపించి పక్కనే ఉన్న ఓ గోడకు మూత్ర విసర్జన చేస్తున్న చిత్రాలు ఇప్పుడు జైపూర్‌లో కలకలం రేపుతున్నాయి. స్వచ్ఛ భారత్ అభియాన్‌లో పోటీకి నిలిచిన జైపూర్‌ను మరింత పరిశుభ్రం చేయాలని మునిసిపల్ కార్పొరేషన్ ఎంతో శ్రమిస్తుంటే, స్వయంగా ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సరాఫ్ ఈ పని చేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాధారణ ప్రజలు ఎవరైనా ఇలా బహిరంగంగా గోడలను తడిపితే రూ. 200 జరిమానా వేస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులను మాత్రం ఏమీ చేయడం లేదని, ప్రజలు మారుతున్నా ఈ నేతలు మారడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. కాగా, తన ఫోటో వైరల్ అవుతుండడంపై స్పందించిన సరాఫ్ ఇదేమీ అంత పెద్ద విషయం కాదని వ్యాఖ్యానించడం గమనార్హం.

త్రిపురలో గెలిచేదెవరు?



అగర్తలా : త్రిపుర రాష్ట్ర అసెంబ్లీకి మరో మూడు రోజుల్లో, అంటే ఆదివారం (18)న జరుగనున్న ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. 1993 నుంచి ఇప్పటి వరకు, పాతిక సంవత్సరాలపాటు త్రిపుర రాష్ట్రాన్ని పాలిస్తున్న సీపీఎం నాయకత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ మళ్లీ విజయం సాధిస్తుందా? ప్రభుత్వ వ్యతిరేక వోటును అనుకూలంగా మలచుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న బీజేపీ విజయం సాధిస్తుందా? లెఫ్ట్ ఫ్రంట్‌లో సీపీఎంతో పాటు సీపీఐ, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఉన్నాయి. సైద్ధాంతికంగా వామపక్షాలు, భారతీయ జనతా పార్టీ పరస్పరం విరుద్ధమని, ఇరు పక్షాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందని తెలిసిందే. అలాంటప్పుడు ఇంత కాలం వామపక్షాలను గెలిపిస్తూ వచ్చిన త్రిపుర ప్రజలు భారతీయ జనతా పార్టీకి వోటు వేస్తారా అన్న ప్రశ్న రాజకీయ విశ్లేషకులను తొలుస్తోంది. కేంద్రంలో కూడా బీజేపీయే అధికారంలో ఉండడం వల్ల రాష్ట్రంలో కూడా అదే పార్టీకి వోటు వేయడం వల్ల రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందన్న నమ్మకం ప్రజల్లో కనిపిస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ అంత బలంగా కనిపించడం లేదు. మొత్తానికి రానున్న ఎన్నికల్లో పాలకపక్షం లెఫ్ట్‌కు, బీజేపీకి మధ్యే రసవత్తరమైన పోటీ జరగనుంది. వామపక్షాలు పాతిక సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగడానికి కారణం రాష్ట్రంలో రబ్బర్ ప్లాంటేషన్‌ను ఎక్కువగా ప్రోత్సహించడం, రైతులకు తగిన గిట్టుబాటు ధర రావడం కారణం. ఇప్పుడు వ్యతిరేకత పెరగడానికి అంతర్జాతీయంగా రబ్బర్ ధరలు దారుణంగా పడిపోవడం, పార్టీ కార్యకర్తలకే రబ్బర్ తోటల పెంపకానికి రాయితీలు ప్రకటించడం, వారికే సహకరించడం. అంతర్జాతీయంగా గత కొన్నేళ్లుగా చమురు ధరలు పడిపోవడంతో ఆ చమురు ఉపయోగించి కృత్రిమ రబ్బరును తయారు చేయడం ఎక్కువ కావడంతో పోటీ తట్టుకోవడం కోసం అసలు రబ్బరు రేట్లు భారీగా తగ్గాయి. రబ్బరు తోటల్లో ఎర్ర జెండాలు తప్ప మరో జెండా కనిపించడానికి వీలు లేదని వామపక్ష నాయకులు రైతులను బెదరించడం కూడా వారిలో వామపక్షం పట్ల వ్యతిరేకతకు దారి తీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. 1960 దశకంలో త్రిపుర ప్రజలు ఎక్కువగా పోడు వ్యవసాయంపై ఆధారపడి బతికేవారు. చెట్లను కొట్టేసి, వాటిని తగులబెట్టి, నెలను చదును చేసి రైతులు వ్యవసాయం చేసేవారు. అయినా వారికి నెలవారిగా చూస్తే రెండు, మూడు వేల రూపాయలకు మించి వచ్చేవి కావు. ఆ తరువాత చెట్లను రక్షించడం కోసం కేంద్ర ప్రభుత్వం అటవి భూములపై ఆంక్షలు తీసుకురావడంతో రాష్ట్రంలో తిరుగుబాటు ఉద్యమం మొదలైంది. చివరకు అది ప్రత్యేక రాష్ట్రం అవతరణకు దారి తీసింది. ఆ తరువాత కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులతో పోడు వ్యవసాయాన్ని మాన్పించేందుకు రబ్బర్ ప్లాంటేషన్‌ను ప్రోత్సహించింది. అందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో, కేంద్ర స్థాయిలో రబ్బర్ ప్లాంటేషన్ బోర్డులను ఏర్పాటు చేసింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వామపక్షాలు రబ్బర్ ప్లాంటేషన్‌ను తీవ్రంగా ప్రోత్సహించాయి. ఫ్రంట్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సబ్సిడీలను కల్పించి ఆదుకుంది. దాంతో ఒక్కసారి ఒక్కో రైతు ఆదాయం నెలకు 20 నుంచి 30 వేల రూపాయలకు పెరిగిపోయింది. రాష్ట్రంలో విద్యను కూడా బాగా ప్రోత్సహించింది. ఫలితంగా రాష్ట్రంలో అక్షరాస్యత శాతం దాదాపు 95 శాతం ఉంది. ఆదాయం పడిపోవడంతో రబ్బర్ రైతులు నిరాశతో ఉన్నారు. నిరుద్యోగం కూడా పెరిగిపోయింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వామపక్షాలను ప్రజలు ఆదరిస్తారా అన్నది అనుమానం.

భారత్ మెప్పు కోసమే ఇదంతా



- పాక్ సర్కార్‌పై హాఫీజ్ ధ్వజం
- ప్రభుత్వ చర్యతో తమ సహాయక చర్యలకు ఇబ్బంది అని ఆవేదన
- ప్రభుత్వ చర్యపై న్యాయ పోరాటం చేస్తానని ప్రకటన
- హింసకు పాల్పడవద్దని అనుచరులకు హితవు

ఇస్లామాబాద్ : భారత్, అమెరికా మెప్పు కోసమే పాకిస్తాన్ ప్రభుత్వం తమ సంస్థలపై ఉక్కుపాదం మోపిందని ముంబయి దాడుల వెనుక ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్ ధ్వజమెత్తాడు. ప్రభుత్వ అన్యాయాన్ని చట్టపరంగా ఎదుర్కొంటానని అతను స్పష్టం చేశాడు. నిషేధిత ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకోవాలని నలు వైపుల నుండి వచ్చిన ఒత్తిళ్ల నేపథ్యంలో పాకిస్తాన్ సర్కార్ సయీద్‌కు సంబంధించిన జమాత్ ఉద్ దవా (జుద్), ఫలాహ్- ఎ- ఇన్సానియత్ ఫౌండేషన్ (ఎఫ్‌ఐఎఫ్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఓ పాఠశాలతో పాటు నాలుగు ఆరోగ్య కేంద్రాలను తన నియంత్రణలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి కారణమూ లేకుండానే పాకిస్తాన్ ప్రభుత్వం పది నెలల పాటు తనను గృహ నిర్బంధంలో ఉంచడమే కాక తన ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలను స్వాధీనం చేసుకుందని అతను మండిపడ్డాడు. ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ఎలాంటి హింసకూ పాల్పడవద్దని, సంయమనంతో వ్యవహరించాలని తన అనుచరులకు అతను సూచించాడు. కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్య సమితి (యుఎన్) తీర్మానాలను భారత్ పట్టించుకోదని, కానీ పాకిస్తాన్ పాలకులు మాత్రం జుద్, ఎఫ్‌ఐఎఫ్ వంటి దేశభక్త సంస్థలపై చర్యలకు ఆగమేఘాల మీద ఆర్డినెన్స్‌ను జారీ చేశారని అతను దుయ్యబట్టాడు. ప్రభుత్వ చర్య వల్ల పంజాబ్, బలూచిస్తాన్, సింధ్, ఆజాద్ కశ్మీర్, ఉత్తర ప్రాంతాల్లో తమ సహాయక చర్యలపై ప్రభావం పడుతుందని అతను ఆవేదన చెందాడు. కాగా, ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని పేర్కొంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌కు సుమారు 2 బిలియన్ డాలర్ల రక్షణ సాయాన్ని నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దాంతో తమ దేశంలోని ఉగ్రవాద సంస్థలపై చర్యలకు పాకిస్తాన్ ఉపక్రమించడం గమనార్హం.

అమెరికాను వదిలి చైనా పంచన చేరుతున్న పాక్‌తో పెను ముప్పు



- ట్రంప్ ప్రభుత్వానికి నిఘా సంస్థల వార్నింగ్
- పాక్ చర్యతో దక్షిణాసియాలో అమెరికా ప్రయోజనాలకు ముప్పు
- పాక్ గడ్డపై నుండి భారత్‌పై దాడులకు ఉగ్ర సంస్థల వ్యూహరచన
- చైనా, పాక్‌లతో భారత్ సంబంధాలు ఉద్రిక్తమయ్యే అవకాశం

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ క్రమంగా అమెరికాకు దూరమవుతూ చైనా పంచన చేరుతోందని పలు నిఘా సంస్థలు వెల్లడించాయి. ఈ ధోరణి అమెరికా ప్రయోజనాలకు ముప్పు అని హెచ్చరించాయి. ఈ విషయాన్ని పాకిస్తాన్ దినపత్రిక 'డాన్' పేర్కొంటూ, ఓ కథనాన్ని ప్రచురించింది. 'అమెరికా ప్రభావం నుండి పాకిస్తాన్ క్రమంగా బయటపడుతూ 2019కి చైనాకు దగ్గరవుతోంది. తద్వారా ఆ దేశం దక్షిణాసియా ప్రాంతంలో అమెరికా ప్రయోజనాలకు ముప్పుగా పరిణమిస్తోంది అంటూ అమెరికాకు చెందిన 17 నిఘా సంస్థలు అక్కడి ప్రభుత్వాన్ని హెచ్చరించాయి' అని 'డాన్' పేర్కొంది. ఈ 17 నిఘా సంస్థలలో సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ), డిఫెన్స్ ఇంటలిజెన్స్ ఏజెన్సీ (డీఐఏ), ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ), నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఎన్ఎస్ఏ) వంటి సంస్థలు ఉన్నాయి. అధునాతన అణ్వాయుధ సామర్థ్యాలను పెంచుకోవడం, ఉగ్రవాదులతో సంబంధాలను కొనసాగించడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు సహకారాన్ని అడ్డుకోవడం, చైనాకి చేరువ కావడం ద్వారా అమెరికా ప్రయోజనాలకు ముప్పుగా పాకిస్తాన్ పరిణమించనుందని హెచ్చరించినట్టు డాన్ పత్రిక పేర్కొంది. మరో వైపు ఉగ్రవాద సంస్థలు పాకిస్తాన్ గడ్డపై ఆశ్రయమేర్పరుచుకుని భారత్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలపై దాడులకు వ్యూహరచన చేస్తాయని నిఘా సంస్థలు సదరు నివేదికలో పేర్కొన్నట్టు డాన్ తెలిపింది. అలాగే భారత్‌లో ఒకవేళ మరో భారీ ఉగ్ర దాడి గనుక జరిగితే భారత్- పాకిస్తాన్ దేశాల నియంత్రణ రేఖ వెంట హింస కొనసాగుతుందని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగానే ఉంటాయని ఆ రిపోర్ట్ వెల్లడించింది. చైనాతోనూ భారతదేశ సంబంధాలు ఉద్రిక్తంగానే ఉంటాయని, కొన్ని సందర్భాల్లో మరింత దెబ్బ తినే అవకాశం ఉందని నిఘా సంస్థలు హెచ్చరించినట్లు 'డాన్' తెలిపింది. మరో పక్క, పాకిస్తాన్‌పై ఎవరైనా ఏకపక్ష చర్యకు దిగడం సరికాదని, అలా చేస్తే దానికి తాము తగు విధంగా స్పందించాల్సి ఉంటుందని ఆ దేశ హోమ్ శాఖ మంత్రి అహ్‌సాన్ ఇక్బాల్ సీఎన్ఎన్‌తో అన్నారు. తమ దేశం ఇప్పటి వరకు దాదాపు 60 వేల మందిని కోల్పోయిందని, తమ ఆర్థిక వ్యవస్థకు సుమారు 25 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లిందని ఆయన గుర్తు చేశారు. కాగా, అమెరికా నుండి ఒత్తిళ్ల నేపథ్యంలో గత వారం ఉగ్రవాది హాఫీజ్ సయీద్‌కు చెందిన జుద్ సహా 27 ఉగ్ర సంస్థలపై నిషేధం విధిస్తూ పాకిస్తాన్ ఓ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

ట్రంప్ కోసం పోర్న్‌స్టార్‌కు రూ. 87 లక్షలు ఇచ్చిన మాట నిజమే



న్యూయార్క్ : అమెరికన్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తరఫున పోర్న్ స్టార్ స్టీఫెన్ క్లిఫర్డ్ అలియాస్ స్టార్మీ డేనియల్స్‌కు 1.30 లక్షల డాలర్లు (సుమారు రూ. 87 లక్షలు) ఇచ్చిన మాట వాస్తవమేనని ట్రంప్ పర్సనల్ లాయర్ మైఖేల్ కోహేన్ వెల్లడించినట్టు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఇది చట్టబద్ధమైన చెల్లింపేనని చెప్పిన మైఖేల్ ఎందు కోసం అంత డబ్బు ఇచ్చారన్నది మాత్రం చెప్పలేదు. తాను ఆమెకు డబ్బులు ఇచ్చిన విషయం ట్రంప్ కు తెలుసునని, తనకు మాత్రం ఆయన తిరిగి డబ్బు ఇవ్వలేదని మైఖేల్ సంచలన ఆరోపణలు కూడా చేశారు. కాగా, ట్రంప్ తనతో శారీరక సంబంధాన్ని పెట్టుకున్నాడని స్టీఫెన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఓ సాధారణ పౌరుడిగా ఉన్న వేళ ట్రంప్, స్టీఫెన్ మధ్య బంధం నడిచిందని, 2016లో ఎన్నికలకు ముందు ఆ సంబంధాన్ని బయట పెట్టకుండా ఉండేందుకే ఆమెకు ఇంత భారీ మొత్తంలో డబ్బు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. తొలిసారి 'వాల్‌స్ట్రీట్ జర్నల్'లో ఈ కథనాలు రాగా, అప్పట్లో సంచలనాన్నే కలిగించాయి.

స్టాఫ్‌తో మంత్రుల సెక్స్

ప్రధాని కీలక నిర్ణయం



కాన్‌బెర్రా : ఆస్ట్రేలియా ప్రధాని మాల్కం టర్న్‌బుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, వారి సిబ్బందికి మధ్య శృంగార సంబంధాలపై నిషేధం విధిస్తూ టర్న్‌బుల్ గురువారం కొన్ని హెచ్చరికలు జారీ చేశారు. ఉప ప్రధాని బర్నాబై జోయ్స్‌కు 24 ఏళ్ల కిందటే వివాహం కాగా, తన వద్ద గతంలో పని చేసిన ఓ సెక్రటరీతో లైంగిక సంబంధాలు కొనసాగించారు. ఈ ఏప్రిల్‌లో ఆమె ఓ బిడ్డకు జన్మ ఇవ్వనుంది. దీనిపై ప్రధాని మాల్కం టర్న్‌బుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ నేషనల్ పార్టీకి చెందిన మంత్రి బర్నాబై జోయ్స్‌పై వేటు వేస్తూ ఆయనను బహిష్కరిస్తే అది ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం చూపనుంది. పార్లమెంట్ నుంచి జోయ్స్‌ను బహిష్కరిస్తే కేవలం ఒక సీటు మెజారిటీకే పరిమితం కావాల్సిఉంటుందని, దాంతో ఇబ్బందులు తలెత్తుతాయని భావించి ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. లిబరల్ పార్టీ, నేషనల్ పార్టీలు కూటమిగా అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. దీంతో కొన్ని సమయాల్లో ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నందుకు ప్రధాని టర్న్‌బుల్ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. మంత్రులు ఎవరైనా సరే తమ కింద, తమ కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది విభాగంలో ఎవరితోనూ శృంగారంలో పాల్గొనరాదని, లైంగిక సంబంధాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బందికి పెళ్లయిందా, లేదా అన్న విషయాలతో సంబంధమే లేకుండా సెక్స్ బ్యాన్ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. పని చేసే చోట ఆహ్లాదకర వాతావరణం మాత్రమే ఉంటే మంచిదన్నారు.

తాత్కాలిక ప్రధానిగా జోయ్స్

వచ్చే వారం ప్రధాని టర్న్‌బుల్ అమెరికాలో పర్యటించనున్నారు. అక్రమ సంబంధం కొనసాగించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ప్రధాని బర్నాబై జోయ్స్ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాషింగ్టన్‌లో అమెరికా ప్రధాని డోనాల్డ్ ట్రంప్‌తో టర్న్‌బుల్ భేటీ కానున్న విషయం తెలిసిందే.

నాలుగేళ్లలో డిగ్రీతో పాటే బీఈడీ

- కొత్త కోర్సుకు ముసాయిదా తయారు
- బీఏ లేదా బీఎస్సీతో పాటే బీఈడీకి కసరత్తు
- నిబద్ధత ఉన్న అభ్యర్థులకే ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయం
- మరింత ప్రాక్టికల్‌గా కొత్త కోర్సు రూపకల్పన



న్యూఢిల్లీ : బీఏ లేదా బీఎస్సీ వంటి డిగ్రీ కోర్సులతో పాటే బీఈడీ పూర్తి చేసేలా ఓ సరికొత్త కోర్సును అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ (హెచ్‌ఆర్‌డీ) కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. డిగ్రీ తరువాత బీఈడీ కోర్సు చేయడానికి ప్రస్తుతం రెండేళ్లు పడుతోంది. అయితే, ఇంజనీరింగ్, వైద్య విద్యలో మాదిరిగా నిబద్ధత, పట్టుదల ఉన్న అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం కల్పించాలనే ఉద్దేశంతో ఇలాంటి ప్రయత్నం చేస్తున్నట్లు హెచ్‌ఆర్‌డీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఉన్న రెండేళ్ల బీఈడీ కోర్సును నాలుగేళ్ల ఇంటెగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌గా మార్చనున్నారు. ఈ ప్రతిపాదనపై కసరత్తు చేయాలనే సూచనతో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ)కి హెచ్‌ఆర్‌డీ ఇప్పటికే ఓ లేఖ రాసింది. ఇదే ప్రతిపాదనను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ కూడా తమ బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ కొత్త కోర్సు మరింత ప్రాక్టికల్‌గా ఉండేలా రూపొందనుందని ఎన్‌సీటీఈ వర్గాలు తెలిపాయి. కాగా, డిగ్రీ తరువాత రెండేళ్ల బీఈడీ కోర్సు, ఏడాది కోర్సును తీసివేయడం, ఇంటర్ తరువాత నాలుగేళ్ల సమీకృత కోర్సును ప్రవేశపెట్టడం సహా ఉపాధ్యాయ శిక్షణ కోర్సుల కోసం ఎన్‌సీటీఈ కొత్త మోడళ్లను ఆవిష్కరించింది. కాగా, ఈ కొత్త కోర్సుకు సంబంధించి ఎన్‌సీటీఈ తన ముసాయిదా ప్రతిపాదనను ఈ ఏడాది మార్చికల్లా నివేదించనుందని హెచ్‌ఆర్‌డీ వర్గాలు తెలిపాయి. 2016 మార్చి నాటికి దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు ఉపాధ్యాయ శిక్షణ కోర్సులో చేరినట్టు లెక్క తేలగా, వీరిలో కేవలం నాలుగు వేల మంది ఇంటిగ్రేటెడ్ కోర్సులో జాయిన్ అయ్యారు.

చోటా మోడీ వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్



న్యూఢిల్లీ : బిలియనీర్ జ్యుయెలర్ నీరవ్ మోడీ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య వాగ్వాదం కొనసాగుతోంది. పీఎన్‌బీని రూ పది వేల కోట్లకు పైగా ముంచిన నీరవ్ మోడీని కాంగ్రెస్ పార్టీ చోటా మోడీగా పేర్కొనడం పట్ల బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధానితో పాటు బీజేపీని టార్గెట్ చేసి కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు అగౌరవపరిచేలా ఉందని, తీవ్ర అభ్యంతరకరమని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు. చోటా మోడీ అనే పదం వాడడాన్ని మంత్రి ఆక్షేపించారు. కాంగ్రెస్ ఈ తరహా భాష వాడడం సబబు కాదని హితవు పలికారు. కాంగ్రెస్ చెబుతున్నట్లు ప్రధాని మోడీని దావోస్‌లో నీరవ్ మోడీ కలవలేదని స్పష్టం చేశారు. నీరవ్ మోడీ తనంతట తానే దావోస్ చేరుకుని, సీఐఐ గ్రూప్ ఫోటో ఈవెంట్‌లో పాల్గొన్నారని వివరణ ఇచ్చారు. ఫోటోలపై రాజకీయం చేయడాన్ని కాంగ్రెస్ మానుకోవాలని సూచించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసగించిన కేసును నిగ్గు తేల్చేందుకు దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే.

వేర్పాటువాదుల అడ్డాగా మారుతున్న తమిళనాడు



చెన్నై : తమిళనాడు రాష్ట్రం గురించి ఆ రాష్ట్రానికే చెందిన బీజేపీ నేత, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పొన్ రాధాకృష్ణన్ సంచలన వ్యాఖ్యలు చేశా రు. తమిళనాడు ఇక ఎంత మాత్రం ప్రశాంతతో కూడిన రాష్ట్రం కాదన్నారు. వేర్పాటువాదులకు శిక్షణ కేంద్రంగా మారుతోందన్నారు. 1998 ఫిబ్రవరి 14న కోయంబత్తూరులో జరిగిన వరుస బాంబు పేలుళ్లలో మరణించిన వారికి నివాళులు అర్పించేందుకు పలు హిందూ సంస్థలు ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి పొన్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ తమిళనాడు వేర్పాటువాద శక్తులకు అడ్డాగా, శిక్షణ కేంద్రంగా మారుతోందన్నారు. మావోయిస్టులు, తమిళ వేర్పాటువాదులు, ఇస్లామిక్ టెర్రరిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నారని పేర్కొన్నారు. గత ఏడాది జల్లికట్టు సందర్భంగా జరిగిన భారీ ఆందోళన సందర్భంగా ఇది బయటపడిందన్నారు. ఈ వేర్పాటువాద శక్తులు వచ్చే 10- 20 ఏళ్ల కాలానికి దీర్ఘకాల ప్రణాళికతో ఉన్నట్టు చెప్పారు.

గర్భవతిని కడుపులో తన్నిన సీపీఎం నేత

భర్తపై దాడిని అడ్డుకునే ప్రయత్నంలో ఘటన



కోజికోడ్ : కేరళలోని కోజికోడ్‌లో సీపీఎం నాయకుడు ఒకరు కడుపులో తన్నడంతో ఒక మహిళకు గర్భస్రావ మైంది. ఈ ఘటన గురించి పోలీసులు అందించిన వివరాల్లోకి వెళితే, 30 ఏళ్ల బాధిత మహిళ దాడికి గురైనప్పుడు ఆమె నాలుగు నెలల గర్భవతి. తన భర్తకు, పొరుగింటి వ్యక్తికి మధ్య మాటా మాటా పెరిగినవుడు బాధితు రాలు జోక్యం చేసుకుంది. ఇద్దరు వ్యక్తులు తన భర్తపై దాడికి దిగినప్పుడు ఆమె అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో దాడికి దిగిన వ్యక్తుల్లో ఒకరైన స్థానిక సీపీఎం నేత ఆమెను కడుపులో తన్నాడు. వెంటనే ఆమెకు తీవ్ర రక్తస్రావం జరగడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో డాక్టర్లు ఆమెకు అబార్షన్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు ఇద్దరు నిందితుల్లో ఒకరిని అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. తన భర్తపై దాడి చేసిన వారిలో ఒకరు స్థానిక సీపీఎం నేత అని, అయితే, అతని పేరు వెల్లడించవద్దని సీపీఎం కార్యకర్తల నుంచి తమపై ఒత్తిడి వస్తోందని, కేసును ఉపసంహరించుకోవాలని కూడా వారు బెదిరిస్తున్నారని బాధితురాలి కుటుంబం ఆరోపిస్తోంది. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాడి తీరుతామని స్పష్టం చేస్తోంది. ఇది ఇలా ఉంటే, ఈ ఘటనతో తమ నాయకుడికి ఎలాంటి సంబంధమూ లేదని సీపీఎం కార్యకర్తలు చెప్పడం గమనార్హం.

165 మందిని బలి తీసుకున్న కిరాతక ఉగ్రవాది అరెస్ట్



న్యూఢిల్లీ : కరడుగట్టిన ఇండియన్ ముజాహిదీన్ సంస్థ ఉగ్రవాది మొహమ్మద్ ఆరిజ్ ఖాన్ అలియాస్ అకా జునైద్ ఎట్టకేలకు పట్టుబడ్డాడు. 2008లో ఢిల్లీ, జైపూర్, అహ్మదాబాద్ నగరాలలో వరుస బాంబు పేలుళ్లకు పాల్పడిన ఇండియన్ ముజాహిదీన్ బృందంలో ఇతడు కీలకమైన వ్యక్తి. నాటి బాంబు పేలుళ్లకు 165 మంది ప్రాణాలు కోల్పోగా, 535 మంది గాయాలపాలయ్యారు. ఒక్క ఢిల్లీలోనే 30 మంది మృతి చెందారు. 2008లో ఢిల్లీలోని బాట్లా హౌస్ ఫ్లాట్‌లో దాగి ఉన్న ఇతడ్ని పట్టుకునేందుకు పోలీసులు ఆపరేషన్ నిర్వహించగా పోలీసులపైనే కాల్పులు జరిపి చాకచక్యంగా తప్పించుకుపోయాడు. ఆ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇన్‌స్పెక్టర్ మోహన్ చాంద్ శర్మ బలయ్యారు. ఇంతటి కరడుగట్టిన ఈ ఉగ్రవాది నేపాల్‌లో తన సహచరుడు అబ్దుల్ సుభాష్ ఖురేషితో కలసి ఉండగా ఇంటలిజెన్స్ వర్గాలు అదుపులోకి తీసుకున్నాయి. ఢిల్లీ పోలీసులకు అతడ్ని అప్పగించనున్నారు. ఇతడిపై రూ. 15 లక్షల రివార్డుతో పాటు, ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు కూడా జారీ అయి ఉంది.

రెండు గంటల సేపు కనిపించకుండా పోయిన గరీబ్ రథ్ రైలు

అమృతసర్ : పంజాబ్‌లోని అమృత్‌సర్ నుంచి బీహార్‌లోని సహర్సాకు బయలుదేరిన గరీబ్ రథ్ రైలు మార్గమధ్యంలో ఏకంగా రెండు గంటల సేపు కనిపించకుండా పోయింది. రెండు గంటల తరువాత కానీ ఆ రైలు ఎక్కడ ఉందో అధికారులకు తెలియరాలేదు. వాస్తవానికి తన ప్రయాణంలో భాగంగా ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్ జంక్షన్ నుంచి మొరాదాబాద్ రూట్లో రైలు వెళ్లాలి. కానీ, పొరపాటున అది అలీగఢ్ దారిలో వెళ్లింది. దాదాపు గంటన్నర సేపు ప్రయాణించిన తరువాత తాము వేరే మార్గంలో ప్రయాణిస్తున్నామనే విషయాన్ని గుర్తించిన డ్రైవర్ వెంటనే రైలును ఆపేశాడు. ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలిపాడు. తక్షణమే అక్కడకు బయటుదేరి వెళ్లిన అధికారులు రైలును మళ్లీ ఘజియాబాద్ జంక్షన్‌కు మళ్లించారు. అనంతరం అక్కడి నుంచి మొరాదాబాద్‌కు పంపించారు. ఇదే సమయంలో ఎంతకూ రైలు రాకపోవడంతో మొరాదాబాద్‌లో రైల్వే అధికారులు తీవ్ర ఉత్కంఠకు లోనయ్యారు. ఆ తరువాత విషయం తెలుసుకున్న అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

'రుచికరమైన చెప్పులు, నోరూరించే చెప్పులు'

న్యూజెర్సీ : నోరూరించే చెప్పులేమిటి? వాటిని తినడమేమిటి అని ఆశ్చర్యపోతున్నారా? నిజమే. వాటిని లొట్టలు వేసుకుంటూ తినేయవచ్చు. న్యూజెర్సీలో ఉన్న ఒక స్టోర్ ముందు ఇలా కస్టమర్లు చెప్పులను కొనుక్కుని, వాటికి రుచికరమైన క్రీములను రాసుకుని మరీ తినేందుకు బారులు కడుతుంటారు. ఒక క్యాండీ స్టోర్ హై హీల్స్ ఆకారంలో చాక్లెట్లను తయారు చేస్తూ విక్రయిస్తుండడంతో, వాటిని జిహ్వాచాపల్యం తీరేంత వరకూ తింటూ ఉంటారు. మామూలుగా చూస్తే, ఇవి చాక్లెట్లేనా అన్న అనుమానం వచ్చేలా వీటిని తయారు చేస్తుండడం గమనార్హం. అందుకే వీటికి అంత డిమాండ్.

ఈ సీరీస్ మాకు చాలా ముఖ్యం : ఉపుల్ తరంగా



ఢాకా : ఇటీవల పేలవమైన ఫామ్‌తో సతమవుతున్న శ్రీలంక క్రికెట్ జట్టు.. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 1-0తో గెలుచుకుంది. తొలి టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకున్న లంకేయులు.. రెండో టెస్టులో 215 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలోనే రెండు ట్వంటీ 20ల సిరీస్‌కు శ్రీలంక సిద్ధమవుతోంది. ఈరోజు (గురువారం) ఢాకాలో ఇరు జట్ల మధ్య తొలి టీ 20 జరుగనుంది. దానిలో భాగంగా లంక ఆటగాడు ఉపుల్ తరంగా మాట్లాడుతూ.. టెస్టు సిరీస్‌లో ప్రదర్శననే టీ 20 సిరీస్‌లో కూడా పునరావృతం చేస్తామంటున్నాడు. 'టెస్టు సిరీస్ గెలుపు ఇచ్చిన ఆత్మ విశ్వాసంతోనే టీ 20 సిరీస్‌కు సన్నద్ధమవుతున్నాం. ఈ సిరీస్ మాకు చాలా ముఖ్యం. దాదాపు ఏడాదిన్నర కాలంగా మా జట్టులో నిలకడ లోపించింది. మేము నిలకడను అందిపుచ్చుకోవాలంటే బంగ్లాతో టీ20 సిరీస్ సాధించడం ఎంతో అవసరం. సిరీస్‌ను గెలుస్తామని ఆశిస్తున్నా' అని తరంగా పేర్కొన్నాడు. ఢాకాలో వికెట్ ఎలా ఉండబోతుందనేది కచ్చితంగా చెప్పలేమని తెలిపిన తరంగా..మంచి వికెటే ఎదురవుతుందని భావిస్తున్నట్లు తెలిపాడు.

అదిరే ముగింపు కోసం





- సిద్ధమవుతున్న టీమిండియా
- ఇప్పటికే 4-1తో వన్డే సీరీస్ కైవసం
- మిగిలిన ఒక్క మ్యాచ్‌లో కూడా విక్టరీ కొట్టాలని వ్యూహరచన
- కొత్త కుర్రాళ్లకు ఛాన్స్ యోచనలో కెప్టెన్ కోహ్లీ
- నేడు సెంచూరియన్‌లో ఆఖరు వన్డే
- భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.30కి మ్యాచ్ ప్రారంభం

సెంచూరియన్ : గతంలో వన్డే సీరీస్ కోసం ఆరు సార్లు దక్షిణాఫ్రికాలో పర్యటించినా భారత జట్టు కనీసం ఒక్క వన్డే సీరీస్‌ను కూడా కూడా కైవసం చేసుకోలేకపోయింది. కానీ ఈసారి విరాట్ కోహ్లి నేతృత్వంలో యంగ్ ఇండియా సగర్వంగా ఆ ఘనతను ఒడిసిపట్టుకుంది. అది కూడా మొత్తం ఆరు మ్యాచ్‌ల సీరీస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 4-1 తేడాతో సీరీస్‌ను గెలిచుకున్న భారత్ సఫారీలకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. దాంతో దక్షిణాఫ్రికాపై వారి దేశంలో ఒక ద్వైపాక్షిక సీరీస్‌లో అత్యధికంగా మ్యాచ్‌లు గెలవడంతో పాటు ఆ జట్టు నుంచి నంబర్ వన్ ర్యాంకును కూడా సొంతం చేసుకుంది. అదే ఊపులో ఇప్పుడు మరో విజయంపై కన్నేసిన టీమిండియా వన్డే సీరీస్‌లో ఆఖరిదైన ఆరో వన్డేలోనూ అదిరిపోయే విజయం సాధించి అదరహో అనేట్టు ముగింపు ఇవ్వాలని భావిస్తోంది. అదే సమయంలో మూడు టీ20 మ్యాచ్‌లతో రూపొందించిన సీరీస్‌కు ఘనంగా సన్నద్ధం కావాలని కూడా యోచిస్తోంది. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య చివరిదైన ఆరో వన్డే నేడు సెంచూరియన్‌లో జరుగనుంది. భారత్‌కు సంబంధించినంత వరకు ఈ మ్యాచ్ సీరీస్ ఫలితంపై ఏమాత్రం ప్రభావం చూపకపోవడంతో పాటు మరింత ఆధిక్యాన్ని సాధించిపెట్టనుంది. కాని ఇప్పటికే సొంతగడ్డపై సీరీస్‌ను కోల్పోయిన ఆతిథ్య సౌతాఫ్రికా ఈ మ్యాచ్ గెలుపొంది కొంత ఉపశమనం పొందేందుకు ప్రయత్నిస్తుంది. మ్యాచ్ ఈ సాయంత్రం గం. 4.30ని.లకు (భారత కాలమాన ప్రకారం) మ్యాచ్ ఆరంభం కానుంది. టీమిండియా వరుసగా డర్బన్, సెంచూరియన్, కేప్‌టౌన్ వన్డేల్లో విజయం సాధించి ముందుగానే సీరీస్‌పై పట్టుసాధించింది. అయితే జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పాలైంది. వర్షం కారణంగా డక్ లూయిస్ పద్ధతి ప్రకారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. దాంతో పోర్ట్ ఎలిజబెత్‌లో వన్డేపై ఆసక్తి నెలకొంది. కాగా, టీమిండియా 73 పరుగుల తేడాతో గెలు పొంది సీరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంది. ఫలితంగా రెట్టించిన ఉత్సాహంతో భారత జట్టు నామమాత్రపు ఆఖరి వన్డేకు సిద్ధమవు తుండగా, దక్షిణాఫ్రికా మరో గెలుపును సొంతం చేసుకుని పరువు నిలువుకోవాలని భావిస్తోంది.

ప్రయోగాలపై దృష్టి

దక్షిణాఫ్రికా గడ్డపై తొలిసారి వన్డే సీరీస్ కైవసం చేసుకున్న టీమిండియా ప్రయోగాలపై దృష్టి సారించే అవకాశం ఉంది. దాంతో రేపటి మ్యాచ్‌లో భారత జట్టులో స్వల్ప మార్పులు చోటు చేసుకోవడం దాదాపు ఖాయంగానే కనబడుతోంది. ఆరో వన్డేలో రిజర్వ్ బెంచ్ బలం పరీక్షించాలని కెప్టెన్ విరాట్ కోహ్లి, ప్రధాన కోచ్ రవిశాస్త్రి భావిస్తున్నారు. దాంతో అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్‌లు తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ అదే జరిగితే శ్రేయస్ అయ్యర్, చాహల్‌లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.

మరో రికార్డు సాధిస్తారా?

భారత జట్టును మరో రికార్డు ఊరిస్తోంది. ఈ సీరీస్ ముందు వరకూ సఫారీ గడ్డపై ఒక సీరీస్‌లో అత్యధికంగా రెండు వన్డేలు(రెండు సందర్భాల్లో) మాత్రమే గెలిచిన టీమిండియా.. తాజా సీరీస్‌లో ఐదో వన్డే విజయంపై కన్నేసింది. ఆఖరి వన్డేను విజయంతో ముగిస్తే సఫారీలపై వారి గడ్డపై అత్యధిక వన్డే విజయాలు సాధించిన తొలి భారత జట్టుగా విరాట్ సేన నిలుస్తుంది. అదే క్రమంలో విదేశీ ద్వైపాక్షిక సీరీస్‌లో ఐదు వన్డేలను మూడోసారి మాత్రమే గెలిచిన అరుదైన ఘనతను సొంతం చేసుకుంటుంది. అంతకుముందు 2013లో జింబాబ్వేతో వారి గడ్డపై ఐదు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. 2017లో శ్రీలంకతో వారి దేశంలో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను కూడా వైట్‌వాష్ చేసింది. ఈసారి సఫారీలపై ఐదు వన్డేలు గెలిచే అవకాశం రావడంతో మరి దాన్ని టీమిండియా సాధిస్తుందో.. లేదో చూడాలి.

తుది జట్ల వివరాలు (అంచనా) - భారత్ : విరాట్ కోహ్లి (కెప్టెన్), శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, అజింక్యా రహానే, ఎంఎస్ ధోని, హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, భువనేశ్వర్ , బూమ్రా, శార్దూల్ ఠాకూర్.

దక్షిణాఫ్రికా : మర్‌క్రామ్(కెప్టెన్), హషీమ్ ఆమ్లా, డుమినీ, డేవిడ్ మిల్లర్, ఏబీ డివిలియర్స్, మోర్నీ మోర్కెల్, ఎన్‌గిడి, రబడా, ఫెహ్లుకోవాయో, షమ్సీ, క్లాసెన్.

కెనడాలో ఐపీఎల్ తరహా లీగ్

కెనడా ప్రీమియర్ లీగ్‌గా నామకరణం

టొరెంటో : ఇండియా, పాకిస్తాన్, కరేబియన్ సంతతి వ్యక్తులతో కెనడా జనాభా పెరగడంతో అక్కడ క్రికెట్‌పై ఆసక్తి పెరిగింది. ఐపీఎల్ తరహాలోనే అక్కడ కూడా (సీపీఎల్) కెనడా ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భారత సంతతి వ్యాపార వేత్త రాయ్‌సింగ్ ఈ క్రికెట్‌లీగ్‌ను ప్రారంభించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఈ మేరకు తన ఆలోచనలను మీడియాతో పంచుకున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ విజయవంత కావడం చూశాను. ఇట్లాంటిదే కెనడా, అమెరికాలో ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాను. దీనికి సరియైన మౌళిక సదుపాయాలు అవసరం. వాటిని సమకూర్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాను. నయాగారా జలపాతానికి కొద్ది దూరంలోనే 153 ఎకరాల భూమి కొంటున్నాము. అక్కడే ఇండోర్ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలెట్టాము. ఇది ఖర్చుతో కూడుకున్న విషయం. కెనడా ప్రీమియర్ లీగ్‌లో ప్రతీ ఏడాది 27 మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 10 టీంలను రెండు గ్రూపులుగా విభజిస్తాము. క్రికెట్‌ను అభిమానించే, ఇష్టపడే వ్యాపారవేత్తగా టీ20 క్రికెట్‌ను పెద్ద వ్యాపారంగా చూస్తున్నాను. ఐపీఎల్ తరహాలో మ్యాచ్ బ్రాడ్‌కాస్టింగ్, అభిమానులను స్టేడియానికి రప్పించడం వంటివి ఖర్చుతో కూడి విషయాలు. టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్‌లు, ప్రొమోషన్స్, బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ఆదాయం పొందవచ్చు. ఒక్క అమెరికాలోనే 27 మిలియన్ల మంది ప్రీమియర్ లీగ్ చూస్తారని అంచనా ఉంది. ఈ లీగ్‌ను ఇండియా, కరీబియన్‌తో పాటు క్రికెట్ చూసే అన్నిదేశాలలో బ్రాడ్‌కాస్టింగ్ చేస్తాం. నాకు వివ్ రిచర్డ్స్, రిచీ రిచర్డ్‌సన్, క్లైవ్ లాయిడ్, డినేష్ రాందిన్, డ్వేన్ బ్రావో తెలుసు. వాళ్లందరినీ తీసుకువచ్చి కెనడియన్ ప్రీమియర్ లీగ్‌ను ప్రొమోట్ చేస్తా. కెనడాలో మొదటి టీ20 మ్యాచ్ 2008 మేలో జరిగింది. నిజానికి క్రికెట్ చరిత్రలో మొదటి టెస్టు మ్యాచ్ 1844, సెప్టెంబర్ 25న జరిగింది. మూడు రోజుల పాటు కెనడా, అమెరికా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కెనడా 23 పరుగుల తేడాతో గెలిచింది. కానీ క్రికెట్ రికార్డులో ఈ విషయం నమోదు కాలేదు. అధికారికంగా 1877 సంవత్సరం మెల్‌బోర్న్‌లో ఇంగ్లాండ్, ఆసీస్ జట్ల మధ్య జరిగింది. 150 సంవత్సరాల క్రితం వరకూ కెనడా అధికార క్రీడ క్రికెట్.. స్పోర్ట్స్ గవర్నింగ్ బాడీ నుంచి క్రికెట్‌ను తొలగించే వరకూ. కెనడియన్ క్రికెట్ అసోసియేషన్ 1892లో ఏర్పాటు అయింది. 2008లో కెనడియన్ ప్రభుత్వం ఒక జాతీయ క్రీడగా క్రికెట్‌ను గుర్తించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని వివరించారు.

ఒత్తిడిలోనూ దూకుడు

- కోహ్లీకి ఒక్కడికే సాధ్యం అవుతుంది
- అది అతని ప్రత్యేకతగా చెప్పకోవాలి
- కానీ విరాట్... తన గొంతును కాస్త తగ్గించుకోవాలి
- పొగుడుతూనే చురకలంటించిన జాక్విస్ కల్లిస్



కరాచీ : మైదానంలో విరాట్ కోహ్లీ దూకుడు నియంత్రించడం ఎవరి వల్ల సాధ్యం కాని పని. అదే ఛేజింగ్ విషయానికొస్తే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంత ఒత్తిడిలోనైనా దూకుడు ప్రదర్శించడం విరాట్ నైజం. అది ఎంతలా అంటే ప్రత్యర్థి బౌలర్ సైతం విరాట్ దూకుడును చూసి చెత్త బంతులు విసిరేంతలా. ఇక కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన విరాట్ దూకుడులో ఎలాంటి మార్పు కనిపించడం లేదంటూ మాజీ ఆటగాళ్లు అన్న సందర్భాలు లేకపోలేదు. ఒక్కోసారి ఫీల్డర్లు అజాగ్రత్తగా ఉన్నా విరాట్ సహించడు. ఆ సమయంలో ఏకంగా తన నోటికే పని చెప్తుంటాడు. అయితే విరాట్ ప్రవర్తన అన్ని సందర్భాలలోనూ సరికాదంటున్నాడు దక్షిణాఫ్రికా మాజీ ఆల్ రౌండర్ జాక్వస్ కలిస్. కోహ్లీ దూకుడు కేవలం అతనికి మాత్రమే లాభం చేకూరుస్తుంది. అయితే జట్టు విషయంలో ఎలాంటి ప్రభావం చూపించదు. ఈవిషయంలో అతనే స్వయంగా ప్రశ్నించుకోవాలి. తన దూకుడుతో జట్టు ఏవిధంగా ప్రభావితం అవుతుందో అని. దూకుడు వలన కోహ్లీ అత్యుత్తమంగా రాణించగలడు. అది నిజమే, నేను ఒప్పుకుంటాను. కానీ అతను కొన్ని సందర్భాలలో తన గొంతును తగ్గించుకోవాలి. ముఖ్యంగా ఫీల్డింగ్ విషయంలో మాత్రం తనను తాను నియంత్రించుకోవడం మంచిదని నా అభిప్రాయం అని మాజీ ఆల్ రౌండర్ అంటున్నాడు.

ఒక కెప్టెన్‌గా అన్ని సందర్భాలలో కోహ్లీ దూకుడుగా ప్రవర్తించాల్సిన అవసరం లేదు. చిన్న వయస్సులోనే కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన అతను ఎప్పుడు దూకుడుగా ఉండాలో ఇప్పటి నుంచే తెలుసుకోవచ్చు. సీనియర్ అవుతున్నా కొద్దీ కచ్చితంగా అతను తనలోని దూకుడును తగ్గించుకుంటాడని కలిస్ ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నాడు. 1992 నుంచి దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్తున్న టీంఇండియా ఇప్పటి వరకూ ఏ సీరీస్‌లోనూ గెలిచిన దాఖలాలు లేవు. కానీ కోహ్లీ నేతృత్వంలో యువ టీంఇండియా మాత్రం ఏకంగా 4-1 తేడాతో మరో వన్డే మిగిలిఉండగానే గెలిచిన సీరీస్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. బ్యాట్స్‌మెన్‌గా, కెప్టెన్‌గా కోహ్లీ దక్షిణాఫ్రికాతో టెస్ట్, వన్డేలలోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు.

ఎవ్వరైనా నా ప్రేమికులు అవుతారా?

సోషల్ మీడియాలో లిండ్సే వాన్



ప్యాంగ్‌చాంగ్ : అసలే చలి.. ఆపై ప్రేమికుల రోజు.. ఉన్నదేమో ఊరుకాని ఊరు. బోరు కొడుతోంది. ఏం చేయాలని ఆలోచించింది అమెరికా స్కీయింట్ అథ్లెట్ లిండ్సే వాన్. తన ఫోన్ తీసుకుంది. ట్విటర్‌లో తనను అనుసరిస్తున్న దాదావు పది లక్షల మంది అభిమానులకు ఒక సందేశం పెట్టింది. అదేంటంటే. ఈరోజు ప్రేమికుల రోజు. వింటర్ ఒలింపిక్స్‌లో ఒంటరిగా ఉన్నా. ఈ రోజుకి ఎవరైనా అవుతారా నా ప్రేమికుడు అని సందేశం పెట్టింది. అంతే వేలల్లో అభిమానులు స్పందించారు. ఇందులో ఎవరిని డేటింగ్ పిలిచిందో తెలియదు గానీ... అభిమానులకు మాత్రం కృతజ్ఞతలు చెప్పింది. లిండ్సే వాన్ గతంలో గోల్ఫర్ టైగర్ వుడ్స్‌తో రెండేళ్లు పాటు డేటింగ్ చేసింది. 2015లో విడిపోయారు.

శత్రువుకు సైతం రాచమర్యాదలు

వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ఉత్తర కొరియా ఆటగాళ్లకు దక్షిణా కొరియా సపర్యలు



సియోల్ : దక్షిణ కొరియా ఆతిథ్యం చూసి ఉత్తర కొరియాకు మతిపోతోం ది. దొరుకునా.. ఇటువంటి ఆతిథ్యం అంటూ మురిసిపోతుంది. శత్రుదేశమని తెలిసి కూడా తమకు రాచ మర్యాదలు చేయడంపై ఉబ్బితబ్బిబ్బవుతోంది. వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఉత్తర కొరియా ఆటగాళ్లకు ఏ లోటూ లేకుండా... దక్షిణ కొరియా సకల ఏర్పాట్లు చేసింది. ఖరీదైన హోటళ్లలో వారిని ఉంచింది. 22 అథ్లెట్లతో వచ్చిన 229 ఉల్లాసినులకు కూడా సకల వసతులు కల్పించింది. వాళ్లతో పాటు వచ్చిన సిబ్బందికీ ఏ లోటూ లేకుండా చూసుకుంటోంది. తాజాగా ఉత్తరకొరియా బృందానికి అయిన రానూ.. పోనూ ఖర్చులను మొత్తం తామే భరించాలని దక్షిణ కొరియా నిర్ణయించింది. ఇందుకు 2.6 మిలియన్ డాలర్ల బడ్జెట్ కూడా కేటాయించింది. ఇప్పటికే.. ఆరంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తమ ప్రతినిధి బృందానికి లభించిన ఘన స్వాగతంపై ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ సంతోషం వ్యక్తం చేశాడు.

వాళ్లిద్దరు ఔటైనందుకే...

సంబరాలకు దూరంగా ఉన్నా

పోర్ట్ ఎలిజబెత్ : సెంచరీ చేసిన వెంటనే ఎగిరి గంతేయడం చాలా మంది బ్యాట్స్‌మెన్‌కు అలవాటు. అందుకు టీమ్ఇండియా స్టార్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ మినహాయింపేం కాదు. కానీ ఐదో వన్డేలో మాత్రం పూర్తిగా భిన్నమైన రోహిత్ కనిపించాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో వరుస వైఫల్యాల తర్వాత తీవ్ర ఒత్తిడిలో సెంచరీ చేసినా అతడిలో ఏమాత్రం ఆనందం కనిపించలేదు. సంబరాలకు దూరంగా ఉన్న అతడు మరోవైపు ఉన్న శ్రేయస్ అయ్యర్ అభినందనలు అందుకుని తిరిగి బ్యాటింగ్ చేశాడు. అసలు తాను ఎందుకలా చేయాల్సి వచ్చిందన్న సంగతిని రోహిత్ విలేకరుల సమావేశంలో చెప్పాడు. నా ముందే ఇద్దరు బ్యాట్స్‌మన్ రనౌటయ్యారు. అందుకే సెంచరీ చేసినా సంబరాల ఆలోచన నా మదిలో రాలేదు. మనం ఎలాంటి మానసిక స్థితిలో ఉన్నామన్నదానిపై అది ఆధారపడివుంటుంది అని రోహిత్ వివరించాడు.

రితికకు రోహిత్ కానుక

ప్రేమికుల రోజు సందర్భంగా తన భార్య రితిక సజ్దేకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపాడు రోహిత్ శర్మ. ఐదో వన్డేలో సెంచరీ సాధించిన అతడు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఆ ట్రోఫీని పట్టుకుని ఉన్న చిత్రాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన రోహిత్.. వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు రితిక అంటూ సందేశాన్ని కూడా ఉంచాడు.

ఆధిక్యం కోసం...



ఈస్ట్ లండన్(దక్షిణాఫ్రికా) : దక్షిణాఫ్రికా గడ్డపై వన్డే సిరీస్‌ను గెలవడంతో పాటు మొదటి టీ 20లో గెలిచిన భారత మహిళల జట్టు.. అదే ఊపును రెండో టీ 20ల్లో కూడా కొనసాగించాలని భావిస్తోంది. ఐదు టీ 20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో భారత జట్టు ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. దాంతో రేపటి మ్యాచ్‌లో విజయం సాధించి ఆధిక్యాన్ని పెంచుకోవడంపై భారత జట్టు దృష్టి సారించింది. శుక్రవారం ఈస్ట్ లండన్‌లో బఫెలో పార్క్ స్టేడియం వేదికగా ఇరు జట్ల మధ్య రెండో టీ 20 జరుగనుంది. రేపు సాయంత్రం 4.30 ని.లకు మ్యాచ్ ఆరంభం కానున్న మ్యాచ్‌లో సైతం గెలిచి సిరీస్‌లో పైచేయి సాధించడానికి హర్మన్ ప్రీత్ కౌర్ సేన కసరత్తులు చేస్తోంది. తొలి టీ 20లో దక్షిణాఫ్రికా విసిరిన 165 పరుగుల లక్ష్యాన్ని భారత మహిళలు 18.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించారు.మిథాలీ రాజ్ (54 నాటౌట్), వేదా కృష్ణమూర్తి (37 నాటౌట్), స్మృతీ మంధన(28), రోడ్రగ్ర్యూస్ (37)లు రాణించి జట్టుకు సునాయస విజయాన్ని అందించారు. ఇది భారత్ జట్టుకు అత్యధిక ఛేదన కావడం ఇక్కడ మరో విశేషం. దాంతో రెండో టీ20లో భారత జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·